సూర్య 18వ వసంతంలోకి ...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

సోమవారం | 18 ఆగస్టు 2025 | హైదరాబాద్
సంపుటి 18 | సంచిక 298
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం శ్రావణ మాసం దశమి సా.6.14 వరకు, మృగశిర తె.3.50 వరకు వర్జ్యం ఉ.10.32 నుంచి 12.01 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.31 నుంచి 1.22 వరకు తిరిగి మ.3.04 నుంచి 3.55 వరకు

# ఢిల్లీ ఓ నమూనా

## రాజ్యాంగాన్ని తలపై పెట్టుకున్నోళ్లే అంబేడ్కర్ భావాలకు ద్రోహం చేసారు


6 లో

● ద్వారకా ఎక్స్‌ప్రెస్ వేను ప్రారంభించిన మోడీ ● రూ. 11 వెల కోట్లతో అభివృద్ధి పనులు! ● ఈ రోడ్లతో మరింత తగ్గనున్న ప్రయాణ సమయం ● యమునా నదిలో 16 లక్షల మెట్రిక్ టన్నుల బురద తొలగింపు' ● రేఖ నాయకత్వంలో దేశ రాజధాని జరుగుతున్న అభివృద్ధిపై హర్షం వ్యక్తం

రాజ్యాంగాన్ని తలపై పెట్టుకుని నృత్యం చేసేవారు దానిని తుంగలో తొక్కారని, బీఆర్ అంబేడ్కర్ భావాలకు ద్రోహం చేశారని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆరోపించారు. ఆదివారం ఢిల్లీలో రెండు జాతీయ రహదారుల ప్రాజెక్టులను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్‌పై ఈ మేరకు విమర్శించారు. గత ప్రభుత్వాలు సఫాయి చట్టం తీసుకొచ్చి వారిని బానిసలుగా చూశాయని అన్నారు.

### రాహుల్ ఓట్ అధికార్

# యాత్ర ప్రారంభం

● బిహార్‌లో 16 రోజులు, 24 జిల్లాలు - సాగనున్న యాత్ర ● బిహార్ ప్రజలపై ప్రభావం చూపగలదా? అని సంశయం ● ససారంలో ప్రారంభమై సెప్టెంబరు 1న పట్నాలో ముగింపు ● ఇండియా కూటమి ఐక్యతను ప్రదర్శించడమే లక్ష్యం


6 లో

ఈ ఏడాది చివర్లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న క్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆ రాష్ట్రంలో భారీ యాత్ర ప్రారంభించారు. ఓటరు జాబితా సంక్షిప్త ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) ద్వారా పౌరుల ఓటు హక్కును దోచుకుంటున్నారని ఆరోపిస్తున్న ఆయన 'ఓట్ అధికార్ యాత్ర'కు శ్రీకారం చుట్టారు.

### న్యూయార్క్ సిటీలో

# కాల్పులు


6 లో

## ముగ్గురు మృతి, 11 మందికి గాయాలు!

అమెరికాలో మరోసారి కాల్పులు కలకలం సృష్టించాయి. ఆదివారం తెల్లవారుజామున న్యూయార్క్ నగరంలో రద్దీగా ఉండే ఓ క్లబ్‌లో జరిగిన కాల్పుల్లో ముగ్గురు వ్యక్తులు మరణించగా, మరికొందరు గాయపడ్డారు.

### ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా

# సీపీ రాధాకృష్ణన్

● ఎంపిక చేసిన బీజేపీ పార్లమెంటరీ బోర్డు ● అనేక అంశాలు పరిగణలోకి తీసుకున్న మోడీ, షా, నడ్డాల బృందం ● కలసి వచ్చిన ఆర్ఎస్ఎస్, భారతీయ జనసంఘ్ నేపథ్యం ● తెలంగాణ సహా పలు రాష్ట్రాలకు గవర్నర్‌గా పని చేసిన అనుభవం ● 21న ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి నామినేషన్ దాఖలుకు అవకాశం


6 లో

ఎన్డీయే తమ ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ప్రకటించింది. తమిళనాడు భాజపా సీనియర్ నేత సీపీ రాధాకృష్ణన్ పేరును ఖరారు చేసింది. ప్రస్తుతం ఆయన మహారాష్ట్ర గవర్నర్‌గా వ్యవహరిస్తున్నారు. గతంలో ఝార్ఖండ్, తెలంగాణకూ కొన్నాళ్ల పాటు గవర్నర్‌గా పనిచేశారు.

# రాహుల్‌జీ! ఆధారాలు చూపండి

● నిరాధార ఆరోపణలకు ఎలక్షన్ కమిషన్ భయపడదు ● కొన్ని పార్టీలు సర్‌పై తప్పుడు ప్రచారాలు ● రాజకీయ పార్టీల మధ్య ఈసీ ఎన్నడూ వివక్ష చూపదు ● సీఈసీ జ్ఞానేశ్ కుమార్


6 లో

### తెరుచుకున్న

# శబరిమల గుడి


6 లో

● అయ్యప్ప దర్శనానికి పోటెత్తిన భక్తులు- ● భారీ వర్షం పడుతున్నా అలానే!

కేరళలోని ప్రసిద్ధ శబరిమల అయ్యప్పస్వామి ఆలయం తలుపులు తెరుచుకున్నాయి. వార్షిక చింగం మాస పూజల కోసం శనివారం సాయంత్రం ఐదు గంటలకు ఆలయ పూజారులు తలుపులు తెరిచారు.

### తెలంగాణను తెచ్చుకుంది నీటి

# హక్కుల కోసమే

● కేటాయింపులు జరిగాకే..మిగులు జలాల అంశంపై చర్చ ● డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క


2 లో

భవిష్యత్‌లో ఏపీలో కూడా కాంగ్రెస్ బలపడుతుందని, రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విశాఖలో నిర్వహించిన 'స్టాప్ ఓట్ చోరీ' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల మధ్య నీటి వివాదంపై స్పందించారు. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నదే నీటి హక్కుల కోసమని, రాష్ట్రంలో ప్రాజెక్టులు పూర్తయ్యి కేటాయింపులు జరిగాకే మిగులు జలాల అంశంపై చర్చలుంటాయని భట్టి స్పష్టం చేశారు.

### తెలంగాణలో

# భారీ వర్షాలు

● అప్రమత్తంగా ఉండండి ● అధికారులకు ఆదేశాలు జారీ ● పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగంతో మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్


2 లో

పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దానసరి అనసూయ సీతక్క ఆదివారం మధ్యాహ్నం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్. అశోక్‌తో పాటు చీఫ్ ఇంజనీర్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్లు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

### ఎవరెంతో వారికంత

# న్యాయం జరగాలి

● దేశానికి స్వాతంత్య్రం వచ్చి ఇన్నేళ్లు అయినా ● నేటికినీ.. సామాజిక న్యాయంపై చర్చ ● ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగేలా రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడే పరిస్థితి ● న్యాయానికి ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు ఆయుధం ● నేడు ఆ ఓటు తొలగించే దుర్భర పరిస్థితులు ఏర్పడ్డాయి ● రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్


2 లో

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 7 దశాబ్దాలు గడిచిపోయినా..ఇంకా సామాజిక న్యాయంపై చర్చ జరుగుతుందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఎవరెంతో..వారికంత న్యాయం జరగాలన్నదే కాంగ్రెస్ పార్టీ విధానమని స్పష్టం చేశారు. ఆదివారం రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీల సమాఖ్య జాతీయ సమావేశం జరిగింది.

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

### రియల్ ఎస్టేట్ రంగానికి

# పునాది నమ్మకమే

● బ్రాండ్ హైదరాబాద్‌పై విశ్వాసం పెరిగింది ● మరింత బలపరిచింది క్రెడాయ్ ప్రాపర్టీ షోలో పాల్గొన్న కేంద్రమంత్రి ● రూ.400 కోట్లకు వ్యాపారం జరిగిందంటున్న రియల్ వర్గాలు ● కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి



2 లో

దేశవ్యాప్తంగా ప్రైవేట్ రియల్ ఎస్టేట్ అభివృద్ధిదారుల అగ్ర సంఘం (క్రెడాయ్) ఆధ్వర్యంలో నిర్వహించిన హైదరాబాద్ ప్రాపర్టీ షో 2025 విజయవంతంగా ముగిసింది.చాయిస్ యువర్స్ థీమ్‌తో జరిగిన ఈ మూడు రోజుల ప్రదర్శనలో 50 వేల మందికి పైగా సందర్శకులు పాల్గొన్నారు.

### కృష్ణానది జలాలు

# సముద్రం పాలు

● నీటి నిల్వ సామర్థ్యం సన్నగిల్లుతున్న జలాశయాలు ● నిల్వ తక్కువ, సముద్రం పాలయ్యేది ఎక్కువ ● శ్రీశైలం, నాగార్జునసాగర్ డ్యాంలలో పెరుగుతున్న పూడిక ● నదీ జలాలను నిల్వ చేద్దామనే ఆలోచన లేని ప్రభుత్వాలు ● ఏటా వేసవి వస్తే నీటి కోసం కటకట ● కృష్ణ వరద నీరంతా బంగాళాఖాతంలోకి దారి ● నీళ్లు వృథా అవుతున్నా పట్టించుకోని పాలకులు

కృష్ణానది ఎగువ. పరివాహక ప్రాంతాల నుంచి వచ్చే వరద నీరు బంగాళాఖాతంలో కలుస్తోంది. వందలాది టిఎంసిల నీరు సముద్ర గర్భంలో కలిసిపోవడమే తప్ప ఆ నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం మన రాష్ట్రంలో ఉన్న జలాశయాలకు లేదు. కృష్ణానది పరివాహక ప్రాంతంలో కర్ణాటకలో ఆల్మట్టి, ఆంధ్రాలో తుంగభద్ర, శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజీ జలాశయాలు ఉన్నాయి.


2 లో

### అల్పపీడనంతో

# భారీగా వర్షాలు



2 లో

● రాష్ట్రంలో పొంగి పొర్లుతున్న వాగులు ● 23వ తేదీన బంగాళాఖాతంలో ఇంకో అల్పపీడనం ● వీటి ప్రభావంతో రాబోయే 3 రోజుల్లో కొన్నిచోట్ల భారీ వర్షాలు ● కొన్ని మండలాల్లో వర్షాభావ పరిస్థితులు కనిపించని చినుకు జాడ



గొంతు పెంచడం కాదు నీ మాట విలువ పెంచుకో, వాన చినుకులకే తప్ప ఉరుములకు పంటలు పండవు.
- గురజాడ అప్పారావు



నీ అసూయ ఇతరులను కొంత ఇబ్బంది పెట్టవచ్చునేమో కానీ నిన్ను మాత్రం నిలువునా దహిస్తుంది.
- కందుకూరి వీరేశలింగం



నీ విజయాన్ని అడ్డుకునేది నీలోని ప్రతికూల ఆలోచనలే. కింద పడ్డామని ప్రయత్నం ఆపేస్తే, ఎన్నటికీ విజయం సాధించలేం.
- మహాత్మా గాంధీ

# ఎవరెంతో వారికంత న్యాయం జరగాలి

● దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లు అయినా ● నేటికినీ.. సామాజిక న్యాయం పై చర్చ ● ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగేలా రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడే పరిస్థితి ● న్యాయానికి ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు ఆయుధం ● నేడు ఆ ఓటు తొలగించే దుర్భర పరిస్థితులు ఏర్పడ్డాయి ● జరుగుతున్న పరిణామాలపై చర్చ జరగాలి ● రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 7 దశాబ్దాలు గడిచిపోయినా..ఇంకా సామాజిక న్యాయం పై చర్చ జరుగుతుందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఎవరెంతో..వారికంత న్యాయం జరగాలన్నదే కాంగ్రెస్ పార్టీ విధానమని స్పష్టం చేశారు. ఆదివారం రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీల సమాఖ్య జాతీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్,వివేక్ వెంకట స్వామి ,ఎఐసిసి ఎస్సీ సెల్ ఛైర్మన్ రాజేంద్ర పాల్ గౌతమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడారు. స్వాతంత్ర్య అనంతరం ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా సామాజిక న్యాయం పై చర్చ జరుగుతుంది. ఎవరెంతో వారికంతా న్యాయం జరగాలని మా నాయకుడు రాహుల్ గాంధీ జిత్నే ఆబాది ఉత్నే ఇస్సేదారి అని అని చేస్తున్నారు. రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడే పరిస్థితుల్లో ఇస్ బార్ చార్ సౌ బాధ్నకెలియా కాన్సిషన్స్ ఉత్పన్నమయ్యే పరిస్థితుల్లో. ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగేలా రాజ్యాంగాన్ని ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఉంది. న్యాయానికి ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు ఆయుధం..ఆ ఓటు తొలగించి దుర్భర పరిస్థితులు ఏర్పడ్డాయి. జరుగుతున్న పరిణామాలపై చర్చ జరగాలి. ఈ పోటీ ప్రపంచంలో మన వర్గాలు జయించాలి .. మన బాధ్యతగా మార్గదర్శకత్వాన్ని రాబోయే తరానికి అందించాలి. రాబోయే కాలంలో పోటీ ప్రపంచంలో మన వర్గాలు ముందుండాలి మా ప్రభుత్వం బలహీన వర్గాలు,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు న్యాయం జరిగేలా అనేక కార్యక్రమాలు చేస్తున్నాం. మన హక్కుల కోసం అడగడం లో తప్పు లేదు..మన హక్కులు సాధించుకోకపోతేనే తప్పు. సామాజికంగా ఒక బాధ్యత కలిగిన మీరంతా మన హక్కుల కోసం కలిసి ముందుకు పోదాం అని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

## తెలంగాణను తెచ్చుకుంది నీటి హక్కుల కోసమే

● కేటాయింపులు జరిగాకే..మిగులు జలాల అంశంపై చర్చ
● ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరోప్రతినిధి: భవిష్యత్తో ఏపీలో కూడా కాంగ్రెస్ బలపడుతుందని, రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విశాఖలో నిర్వహించిన 'స్టాప్ ఓట్ చోరీ' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల మధ్య నీటి వివాదంపై స్పందించారు. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నదే నీటి హక్కుల కోసమని, రాష్ట్రంలో ప్రాజెక్టులు పూర్తయ్యి కేటాయింపులు జరిగాకే మిగులు జలాల అంశంపై చర్చలుంటాయని భట్టి స్పష్టం చేశారు. "సముద్రంలోకి వెళ్లే జలాలు అని మాట్లాడటం సరికాదు. గోదావరిపై మేం చేపట్టిన ప్రాజెక్టులు ఇంకా పూర్తి కాలేదు. ఇరు రాష్ట్రాల వాటా తేలిన తర్వాతే ప్రాజెక్టులు కట్టుకుంటే న్యాయంగా ఉంటుంది. రాజకీయ ప్రయోజనాల కంటే మాకు రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం. మా ప్రాజెక్టుల నిర్మాణం పూర్తయిన తర్వాత మిగులు జలాలుంటే వాడుకోవచ్చు. మా అవసరాలు తీరకుండా దిగువన ప్రాజెక్టులు నిర్మిస్తే కేటాయింపుల్లో సమస్య వస్తుంది"అని భట్టి అన్నారు.

# తెలంగాణలో భారీ వర్షాలు

● అప్రమత్తంగా ఉండండి ● అధికారులకు ఆదేశాలు జారీ చేసిన సీతక్క
● పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగంతో మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దానసరి అనసూయ సీతక్క ఆదివారం మధ్యాహ్నం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్. అశోక్తో పాటు చీఫ్ ఇంజనీర్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్లు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.వర్షాలు, వరదల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పడిన పరిస్థితులపై సమీక్ష నిర్వహిస్తూ, ఇప్పటివరకు మొత్తం 86.55 కిలోమీటర్ల మేర గ్రామీణ రహదారులు దెబ్బతిన్నాయని మంత్రికి నివేదించారు. ఈ రహదారుల తాత్కాలిక పునరుద్ధరణకు ఆరున్నర కోట్లు, శాశ్వత పునరుద్ధరణకు రూ.143 కోట్ల వరకు వ్యయం అవుతుందని ప్రాథమిక అంచనా వేసినట్లు తెలిపారు. మొత్తంగా రహదారులు మరియు ఇతర మౌలిక వసతుల పునరుద్ధరణకు రూ.150 కోట్ల వరకు అవసరమవుతుందని అధికారుల నివేదిక వెల్లడించింది.అలాగే వర్షాలు, వరదల కారణంగా 66 రహదారులు, 83 క్రాస్ డ్రైన్ పనులు, 60 చోట్ల గండ్లు పడినట్లు వివరించారు. అంతేకాకుండా శిధిలావస్థలో ఉన్న 36 భవనాలు గుర్తించామని, వాటిలో నివసిస్తున్న ప్రజలను ఇతర సురక్షిత ప్రదేశాలకు తరలిస్తున్నామని మంత్రికి తెలియజేశారు.గత రెండు రోజులుగా కురిసిన వర్షాల కారణంగా రవాణా సంబంధాలు తెగిపోయిన కొన్ని గ్రామాలకు మళ్లీ కనెక్టివిటీ పునరుద్ధరించినట్లు అశోక్ తెలిపారు. మంచిర్యాల జిల్లా భీమిలి మండలంలోని కర్జిభీంపూర్ గ్రామానికి, అదే మండలంలోని రాజారం గ్రామానికి రవాణా సంబంధాలను పునరుద్ధరించినట్లు వెల్లడించారు. అసిఫాబాద్ జిల్లా, అసిఫాబాద్ మండలంలోని రాజూర్ గ్రామానికి కూడా కనెక్టివిటీ పునరుద్ధరించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, అధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విధి నిర్వహణలో ఉన్నవారు పనిప్రదేశాలను వదిలి వెళ్లరాదని సూచించారు. వర్షాలు తగ్గిన వెంటనే తాత్కాలిక మరమ్మతు పనులను తక్షణం పూర్తి చేయాలని ఆదేశిస్తూ, జిల్లా కలెక్టర్ల వద్ద ఇప్పటికే తగిన నిధులు అందుబాటులో ఉన్నందున వాటిని వినియోగించి తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.సమాజానికి నేరుగా సంబంధించిన రహదారులు, కల్వర్టులు, భవనాల పునరుద్ధరణలో ఎలాంటి ఆలస్యం చేయకుండా వేగంగా స్పందించాలని మంత్రి సీతక్క ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు.

## చేనేతను ప్రోత్సహించాలి

● చేనేత దినోత్సవాన్ని జరుపుకున్న ప్రభుత్వాలకు కృతజ్ఞతలు
● ప్రపంచ చేనేత దినోత్సవాన్ని సాధిద్దాం - చేనేత దినోత్సవ వ్యవస్థాపకులు వెంకన్న నేత



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రపంచ చేనేత దినోత్సవాన్ని సాధిద్దామని చేనేత దినోత్సవ వ్యవస్థాపకులు యర్రమాద వెంకన్న నేత పిలుపునిచ్చారు. చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని ' హలో హైదరాబాద్ స్పోర్ట్స్ అండ్ ఈవెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హ్యాండ్లూమ్ సారీ వాక్ 3కే నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకన్న నేత మాట్లాడుతూ తనకు 2006లో వచ్చిన ఆలోచన అనుగుణంగా ఆగస్టు 7ను చేనేత దినోత్సవంగా ప్రకటించాలని 9 సంవత్సరాల సుదీర్ఘ ప్రయత్నం తర్వాత భారత ప్రభుత్వం 2015లో అధికారికంగా చేనేత దినోత్సవాన్ని ప్రకటించిందని తెలియజేశారు. అదే స్ఫూర్తితో ప్రపంచ చేనేత దినోత్సవాన్ని సాధించడానికి 2023 ఫిబ్రవరి 18 వ తారీఖున ఇండోనేషియా బాలిలో వరల్డ్ వీవర్స్ కాన్ఫరెన్స్ నిర్వహించానని, సింగపూర్, మలేషియా దేశాలలో చేనేత సదస్సులు నిర్వహించినట్టు తెలియజేశారు. ఈ విషయంపై ఐక్యరాజ్యసమితికి ఉత్తరం రాయగా సానుకూల స్పందన వచ్చిందని, సభ్యదేశం యొక్క ప్రపోజల్స్ కోసం భారత ప్రధాని నరేంద్ర మోడీని కోరినట్టు తెలియజేశారు. చేనేత అనేది ఒక సంస్కృతి సాంప్రదాయ వారసత్వమేకాదు, అది పర్యావరణ సానుకుల ఉత్పత్తని తెలిపారు. వాతావరణ కాలుష్యంపై ఆందోళన చెందుతున్న ప్రపంచ దేశాలు చేనేత ఉత్పత్తులపై దృష్టి కేంద్రీకరించాలని కోరారు. 365 రోజులు 24 గంటలు మనిషి శరీరంపై ఉండేది వస్త్రం మాత్రమేనని అలాంటి వస్త్రం సహజ ముడిపదార్థాలలో తయారైన చేనేత వస్త్రం మాత్రమేనని వివరించారు. ప్రతి ఒక్కరూ చేనేత ఉత్పత్తులను ప్రోత్సహిస్తూ పర్యావరణానికి పాటుపడాలని అన్నారు. హలో హైదరాబాద్ స్పోర్ట్స్ అండ్ ఈవెంట్స్ అధ్యక్షురాలు లక్ష్మీ మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న అసమానతలు రూపుమాపడానికి తమ సంస్థ కృషి చేస్తుందన్నారు. రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి మాట్లాడుతూ చేనేత కార్మికుల ప్రోత్సహించడానికి అలో హైదరాబాద్ సంస్థ తీసుకున్న త్రీ కే వన్ కార్యక్రమం అభినందనీయం అనరు. కార్యక్రమానికి గాలి అనిత వ్యాఖ్యానం చేశారు. ఈ సందర్భంగా ముగ్గురు చేనేత కార్మికులకు ఆర్థిక సహకారం అందించారు.

# రియల్ ఎస్టేట్ రంగానికి నమ్మకమే పునాది

● 'బ్రాండ్ హైదరాబాద్'పై విశ్వాసం పెరిగింది ● మరింత బలపరిచిన క్రెడాయ్ ప్రాపర్టీ షోలో పాల్గొన్న కేంద్రమంత్రి ● రూ.400 కోట్లకు పైగా వ్యాపారం జరిగిందంటున్న రియల్ వర్గాలు ● కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి




హైదరాబాద్ : దేశవ్యాప్తంగా ప్రైవేట్ రియల్ ఎస్టేట్ అభివృద్ధిదారుల అగ్ర సంఘం (క్రెడాయ్) ఆధ్వర్యంలో నిర్వహించిన హైదరాబాద్ ప్రాపర్టీ షో 2025 విజయవంతంగా ముగిసింది.చాయిస్ యువర్స్ ' థీమ్ తో జరిగిన ఈ మూడు రోజుల ప్రదర్శనలో 50 వేల మందికి పైగా సందర్శకులు పాల్గొన్నారు. 70కి పైగా ప్రముఖ డెవలపర్లు, 300కిపైగా రెరా అనుమతితో ఉన్న అపార్ట్మెంట్లు, విల్లాలు, ప్లాట్లు, కమర్షియల్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. మొత్తం రూ.400 కోట్లకు పైగా వ్యాపార అవకాశాలు సృష్టించడం ఈ ప్రాపర్టీ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ప్రదర్శనను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, తెలంగాణను వృద్ధి పథంలో నిలబెట్టడానికి పారదర్శక పెట్టుబడులు, బలమైన మౌలిక వసతుల అభివృద్ధి పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మూడు రోజుల ప్రదర్శనలో 23,000కుపైగా క్వాలిఫైడ్ లీడ్స్, 185 సైట్ సందర్శనలు, 35 ఆన్-ది-స్పాట్ సేల్స్ నమోదు కావడం విశేషం. మొత్తం 140 మిలియన్ చదరపు అడుగుల నిర్మాణ స్థలాన్ని డెవలపర్లు ప్రదర్శించారు.ఈ ప్రదర్శన ముగింపు వేడుకలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ "పారదర్శకత, బాధ్యతాయుత పాలన రియల్ ఎస్టేట్ రంగానికి బలమైన పునాది" అని పేర్కొన్నారు. రెరా చట్టం వల్ల రియల్ ఎస్టేట్పై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని అన్నారు. హైదరాబాద్ను "వ్యాక్సిన్ రాజధాని"గా అభివర్ణిస్తూ, ఫార్మా, ఐటీ, హెల్త్కేర్, సీడ్ ఎగుమతుల్లో నగరం ప్రపంచానికి అగ్రగామిగా నిలిచిందని గుర్తుచేశారు.అలాగే, 25,000 కోట్ల రీజినల్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రైలు, మెట్రో విస్తరణ వంటి మెగా ప్రాజెక్టులు నగర కనెక్టివిటీని పెంచి, కొత్త అభివృద్ధి అవకాశాలను తెరుస్తాయని తెలిపారు. వరంగల్ విమానాశ్రయం పునరుద్ధరణ, ఆదిలాబాద్ విమానాశ్రయంను కమర్షియల్గా మార్చే ప్రయత్నాలు రాష్ట్రానికి లాభం చేకూరుస్తాయని అన్నారు.కేంద్రం నుండి తెలంగాణ మౌలిక వసతుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందుతుందని ఆయన స్పష్టం చేశారు. రియల్ ఎస్టేట్ రంగం మరింత బలోపేతం కావడమే కాకుండా, హైదరాబాద్ను గ్లోబల్ టెక్నాలజీ, ఇండస్ట్రియల్ హబ్గా తీర్చిదిద్దే దిశగా కృషి జరుగుతోందని చెప్పారు. ప్రజలు దేశీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ప్రధాని పిలుపునకు స్పందించాలని విజ్ఞప్తి చేశారు.క్రెడాయ్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎన్. జయదీప్ రెడ్డి మాట్లాడుతూ, "క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రత్యేకత ఏమిటంటే, సభ్యులచే నిర్మితమవుతున్న అన్ని ప్రాజెక్టులు రెరా రిజిస్ట్రేషన్ పొందినవే. ఇది కొనుగోలుదారుల్లో విశ్వాసాన్ని పెంచింది" అని అన్నారు. సిమెంట్ వంటి నిర్మాణ సామగ్రిపై ఉన్న అధిక జీఎస్టీని తగ్గించాలని, గృహరంగానికి అదనపు పన్ను రాయితీలు ఇవ్వాలని, పర్యావరణ అనుమతులను వేగవంతం చేయాలని కేంద్రాన్ని అభ్యర్థించారు.క్రెడాయ్ హైదరాబాద్ అధ్యక్ష పదవి-ఎలక్ట్ బి. జగన్నాథ్ రావు మాట్లాడుతూ , "హైదరాబాద్ ప్రాపర్టీ షో సిటీని గ్లోబల్ రియల్ ఎస్టేట్ గమ్యస్థానంగా మళ్లీ నిరూపించింది. ప్రతికూల వాతావరణం ఉన్నప్పటికీ ఈ ప్రదర్శనకు వచ్చిన స్పందన నగర రియల్ ఎస్టేట్ రంగం ప్రతిఘటన శక్తిని చాటింది" అన్నారు. అదే సమయంలో, నిర్మాణ సామగ్రిపై ఉన్న అధిక జీఎస్టీ, పర్యావరణ అనుమతుల ఆలస్యం, విమానయానానికి సంబంధించిన సమస్యలు రంగంపై ప్రభావం చూపుతున్నాయని గుర్తు చేశారు. వీటిని పరిష్కరించడంలో కేంద్రం సహకారం అవసరమని, ముఖ్యంగా జీఎస్టీ భారాన్ని తగ్గిస్తే గృహ నిర్మాణ వ్యయాలు తగ్గి, కొనుగోలుదారులకు లాభం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.క్రెడాయ్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ శ్రీ కాంతి కిరణ్ రెడ్డి మాట్లాడుతూ, జీఎస్టీ ఇన్పుట్ ట్యాక్స్ క్రెడిట్ రియల్ ఎస్టేట్కు అందకపోవడం డెవలపర్లపై భారమవుతోందని, దీన్ని గృహ కొనుగోలుదారులు భరించాల్సి వస్తోందని, ప్రభుత్వం పునరాలోచించాలని విజ్ఞప్తి చేశారు.ఈ ప్రాపర్టీ షోలో అఫోర్డబుల్ నుండి లగ్జరీ సెగ్మెంట్ల వరకు విస్తృతమైన ప్రాజెక్టులు ప్రదర్శించబడ్డాయి. రాబోయే రోజుల్లో నగర పరిసర ప్రాంతాలు కొత్త అభివృద్ధి కేంద్రాలుగా ఎదుగుతాయని, హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం సమతుల్యంగా, స్థిరంగా అభివృద్ధి చెందుతుందని క్రెడాయ్ నాయకులు పేర్కొన్నారు. తదుపరి హైదరాబాద్ ప్రాపర్టీ షో 2026, వచ్చే ఏడాది ఫిబ్రవరి 13 నుండి 15 వరకు హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో జరగనుంది.

## ఈసీ తీరు అత్యంత ప్రమాదకరం

: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఓట్ చోరీ విషయంలో వస్తున్న ఆరోపణలపై స్పందించకుండా కేంద్ర ఎన్నికల సంఘం బీజేపీకే అనుకూలంగా వ్యవహరించే ప్రయత్నం అత్యంత ప్రమాదకరం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. ఓట్లను తొలగించడం అంటే పౌర హక్కులను కాలరాయడమేనని ఓట్ల చోరీకి పాల్పడుతూ బీజేపీ లబ్ధి పొందుతున్నదని విమర్శించారు. ఇవాళ జనసేన పార్టీ ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కుమార్తె నిశ్చితార్థ వేడుకలకు హాజరయ్యేందుకు భట్టి విక్రమార్క ఏపీలోని విశాఖకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆయన ఓటు చోరీ జరిగిన తీరును కళ్లకు కట్టేవిధంగా రాహుల్ గాంధీ దేశ ప్రజలకు నిరూపించారన్నారు. బిహార్ లో రాహుల్ గాంధీ తలపెట్టిన ఓట్ అధికార్ యాత్రకు రాజకీయ పక్షాలు, ప్రజలు, ప్రజాస్వామికవాదుల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తోందన్నారు.

**జనసేన ఎమ్మెల్యే కూతురు నిశ్చితార్థానికి డిప్యూటీ సీఎం భట్టి**

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆంధ్రప్రదేశ్లో పర్యటిస్తున్నారు. విశాఖ వేదికగా జరిగే జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కుమార్తె నిశ్చితార్థ వేడుకలకు భట్టి హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో విశాఖ ఎయిర్ పోర్టుకు చేరుకున్న భట్టికి జనసేన పార్టీ నాయకులు స్వాగతం పలికారు. సాయంత్రం ఓట్ చోరీపై కాంగ్రెస్ నిర్వహించే ర్యాలీలో పాల్గొనే అవకాశం ఉంది. కాగా, ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన కొణతాల రామకృష్ణ మూడున్నర దశాబ్దాలుగా రాజకీయాల్లో కొనసాగుతున్నారు. రెండుసార్లు ఎంపీగా మరో రెండు సార్లు ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేశారు. జనసేన నుంచి ఆయన 2024 ఎన్నికల్లో అనకాపల్లి నియోజకవర్గం నుంచి గెలిచారు.

## అగ్ర రాజకీయాన్ని అణచివేస్తాం రాజ్యాధికారాన్ని సాధించుకుంటాం

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రంలో అగ్ర రాజకీయాన్ని అణచివేసి బీసీ రాజ్యాధికారాన్ని సాధిస్తామని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. ఆదివారం తెలంగాణ బీసీ పొలిటికల్ జె.ఎ సి అధ్వరంలో నిజామాబాద్ జిల్లా లోని కృష్ణ హొటల్ ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పాల్గొని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాను అగ్రకుల నాయకులు 100 ఏండ్లగా పైగా ఎలా రాజకీయ కబ్జా చేశారో మీడియా సమావేశంలో ఆధారాలు, లెక్కలతో సహా పూస గుచ్చి వివరించిన తీన్మార్ మల్లన్న వివరించారు. మొత్తం 25 లక్షల ఉమ్మడి నిజామాబాద్ ఓటరుల సంఖ్య ఉంటే అందులో బీసీ లే 14 లక్షల మంది ఉన్నారని, 14 లక్షల మందికి పైగా ఉన్న ఈ జిల్లాలో ఒక్క బీసీ ఎమ్మెల్యే లేకపోవడం ఆస్యపదం అని అన్నారు.ఉన్న తొమ్మిది నియోజకవర్గాలలో ఒక ఎస్సీ రిజర్వేషన్ మినహాయించి మిగిలిన 8 యోజకవర్గాలలో నిరంతరం అన్ని పార్టీల నుండి కేవలం అగ్రకుల నాయకులు మాత్రమే అధికారం చెలాయిస్తున్నారు, ఇక్కడ ఉన్న ప్రతీ జెనరల్ నియోజకవర్గంలో రానున్న రోజుల్లో బీసీ బిడ్డలను ఎమ్మెల్యే చేసి గెలిపించుకొని బీసీ జేఏసీ అసెంబ్లీకి పంపుతుందన్నారు. ఈ రాష్ట్రంలో నిజామాబాద్ తరువాత ఖమ్మం అగ్రస్థానంలో బీసీలను దోపిడీ చేస్తుంది, బీసీ జేఏసీ తరువాతీ కార్యాచరణ ఖమ్మంలో ఉంటుందన్నారు. ఉన్న ఒక్క బీసీ పెరుక సామాజిక వర్గానికి చెందిన బిడ్డ సీటు నీ కూడ వెలమ, రెడ్డి సామాజిక వర్గం దోచుకుపోయింది అన్నారు.మాలో మాకు చైతన్యం వచ్చింది బీసీ జేఏసీ ఆధ్వర్యంలో త్వరలోనే అన్ని ప్రధాన పార్టీలలోని బీసీ నాయకులు నూతన బీసీ పార్టీని తెచ్చుకుంటాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ పొలిటికల్ జె.ఎ సి కోఆర్డినేషన్ కమిటి చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్, బిసి పొలిటికల్ జె.ఎ సి సమన్వయకర్త లు వట్టె జానయ్య యాదవ్, బీసీ సమాజ్ అధ్యక్షుడు సంగెం సూర్యారావు, బందారపు నర్సయ్య గౌడ్, ఎలబోయన ఓదేలు యాదవ్, బుస్సాపూర్ శంకర్, జె.ఎ సి నాయకులు బాస రమేష్ యాదవ్, రమేష్ పటేల్, డి నరేందర్ గౌడ్, సతీష్ గౌడ్, తాల్ల పెల్లి చంద్రశేఖర్, ప్రవీణ్ ముదిరాజ్, జ్యోతి, రేఖ, ప్రసాద్ రజక, తిరుమని నాగరాజు గౌడ్, బయ్య వెంకటేశ్వర్లు యాదవ్, బొడ్డుపల్లి చంద్రశేఖర్, కొట్ల వాసుదేవ్, బిసి జె.ఎ సి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారులి.

## "42% రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రామించేది లేదు"

తెలంగాణ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గోదా కృష్ణ కళ్యాణ మండపం నిండా బీసీ యువతతో మార్మోగింది. 'బీసీ యువ గర్జన' పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమం జాతీయ బీసీ యువసేన అధ్యక్షుడు పెచ్చేటి మురళి రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. సమన్వయకర్తగా గాజుల రామారాం కార్పొరేటర్ రవుల శేషగిరిరావు వ్యవహరించారు. రాష్ట్ర వ్యాప్తంగా వందలాది బీసీ యువత తరలి వచ్చి, తమ హక్కుల కోసం గళమెత్తారు. సభలో బీసీ కుల వృత్తులను ప్రతిబింబించే పాటలు, బీసీ హక్కుల సాధన కోసం ప్రత్యేకంగా రచించిన గీతాలు ప్రజలను కట్టిపడేశాయి. బీసీ గాయకుల ప్రదర్శనలు సభలో ఉత్సాహం నింపాయి.ధర్నాలతో కాదు, చట్టబద్ధమైన ప్రక్రియలతోనే రిజర్వేషన్లు సాధ్యం.సభకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు మాట్లాడుతూ గత 19 నెలలుగా బీసీ రిజర్వేషన్ల పేరుతో ప్రభుత్వం తప్పుడు విధానాలను అవలంబిస్తూ మోసం చేస్తోంది. జనతర్ మంతర్ వద్ద ధర్నాలతో ప్రయోజనం లేదు. రాజ్యాంగబద్ధమైన, చట్టబద్ధమైన మార్గాల ద్వారానే రిజర్వేషన్లు సాధ్యమవుతాయి." అని స్పష్టం చేశారు ప్రభుత్వం జారీ చేసిన జి.ఓల ఆధారంగా ఏర్పడిన కమిషన్లు న్యాయస్థానాల్లో నిలబడవని ఆయన పేర్కొన్నారు. "చట్టబద్ధమైన, రాజ్యాంగబద్ధమైన కమిషన్లు కాకుండా తాత్కాలికంగా నియమించిన కమిషన్ల సిఫారసులు చెల్లవు. న్యూఢిల్లీ లో ధర్నాలు పెట్టడం, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్లు ఇవ్వడం కాలయాపన తప్ప అసలు పరిష్కారం కాదు" అని డా. వకుళాభరణం విమర్శించారు.

**"యువతే మార్పుకు బాట"**

"బీసీ యువత ఉద్యమిస్తే సాధించలేనిది ఏమీలేదు. హక్కుల సాధనకు ఐక్యంగా ముందుకు రావాలి. సమాజంలోని వెనుకబడిన వర్గాల సాధికారతకు యువతే మార్గదర్శి" అని డా. వకుళాభరణం పిలుపునిచ్చారు.

**రాష్ట్ర వ్యాప్త ఉద్యమాల హెచ్చరిక**

"బీసీ యువ గర్జనలు ఇక్కడితో ముగియవు. రాష్ట్రమంతటా ప్రతి జిల్లాలో భారీ ఉద్యమాలను చేపడతాం. 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రామించేది లేదు" అని ఆయన గర్జించారు.

**ఏకతాటిపైకి వచ్చిన బీసీ సమాజం**

ఈ సభలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ బీసీ కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. వందలాది బీసీ యువత ఏకస్వరంతో నినాదాలు చేస్తూ సభ ప్రాంగణాన్ని మార్మోగించారు. "మా హక్కులు - మా రిజర్వేషన్లు", "42% సాధించాలి - వెంటనే అమలు చేయాలి" వంటి నినాదాలు ప్రత్యేక ఉత్సాహాన్ని తెచ్చాయి. బీసీల హక్కుల సాధన కోసం నిర్వహించిన ఈ 'బీసీ యువ గర్జన' కేవలం ఒక సభగాక, భవిష్యత్తులో పెద్ద ఉద్యమాలకు నాంది పలికే చరిత్రాత్మక వేదికగా నిలిచింది.

## కాళేశ్వరం అవినీతిపై బిజెపి మొదటి నుంచి ప్రశ్నిస్తుంది

మాజీ ఎంపీ నేతకాని వెంకటేష్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కాళేశ్వరం అవినీతిని భారతీయ జనతా పార్టీ మొదటి నుంచి ప్రశ్నిస్తుందని మాజీ ఎంపీ బిజెపి నాయకులు నేతకాని వెంకటేష్ అన్నారు. ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మాజీ ఎంపీ వెంకటేశ్ నేత నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు.నిన్న మాజీ ఐపిఎస్, బిఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కాళేశ్వరం ప్రాజెక్ట్ మేడిగడ్డకు సంబంధించిన అంశంపై మాట్లాడారు.ఒక అజ్ఞానిగా, మూరు?డిగా, ఫ్రస్ట్రేషన్లో ఉన్న మాజీ ఐపిఎస్ అధికారి కూడా అసలు ఏం మాట్లాడుతున్నాడో అర్థం లేకుండా మాట్లాడారు.బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన ఓ పత్రికలో "మేడిగడ్డను బాంబులతో పేల్చారు, మేడిగడ్డను బాంబులతో పేల్చారు" అని రాశారు.నిజంగా ఒక మాజీ ఐపిఎస్ అధికారి ఇలా మాట్లాడటం చూస్తుంటే నాకు జాలేస్తుంది. మరి అనుకున్నది జరగకపోవడం వల్ల ఫ్రస్ట్రేషన్లోకి వెళ్ళిపోయినాడా? లేక దొరల గడిల్లో రాసిచ్చిన స్క్రిప్టు ఐదో తరగతి పిల్లాడిలా చదివాడా? అర్థం కావడం లేదు. మేడిగడ్డ, కాళేశ్వరం ప్రాజెక్ట్ లో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతి, నాణ్యత లోపాలను మొదటి నుండి భారతీయ జనతా పార్టీ విమర్శిస్తోంది.కాబట్టి ఆయన ప్రెస్ మీట్ పెట్టి, బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి, తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించడానికి, హాలీవుడ్ స్టైల్ కట్టుకథను ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అల్లడం జరిగింది."బాంబులతో పేల్చారంట!" అని చెప్పడయింకో దౌర్భాగ్యమైనది ఏమిటంటే, ఒక మాజీ ఐపిఎస్ అధికారిగా ఉండి, దేశం కోసం కష్టపడుతున్న బీజేపీ నాయకుల పేర్లను ఇందులో చేర్చడం..ప్రధాని నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో, తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గారు మరియు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి గారి పేర్లు చేర్చబడ్డాయి. ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాం.ఆర్.ఎస్. ప్రవీణ్ ..నువ్వు అజ్ఞానివా? నీకు జ్ఞానం ఉందా? నిజంగా నువ్వు మాజీ ఐపిఎస్ అధికారివా? లేక, మేడిగడ్డ ప్రాజెక్ట్ గురించి భయంతో కట్టుకథ అల్లుతున్నావా?బిఆర్ఎస్ నాయకులు, బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి, రేపు నువ్వు చేసిన అవినీతి బయటపడుతుందని ఊహించి, డిఫెన్స్ మెకానిజంగా అజ్ఞానిగా మాట్లాడుతున్నాడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.2023లో పిల్లర్ నంబర్ 7, బ్లాక్ నంబర్ 7, పిల్లర్ నంబర్ 20కి పగుళ్లు రావడం జరిగింది. అంటే కృంగిపోయింది.ఈ కృంగిపోయిన ప్రదేశం మేడిగడ్డ. ఇది పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం, మంథని అసెంబ్లీ నియోజకవర్గం, మహాదేవపూర్ మండలంలో ఉన్న మేడిగడ్డ బ్యారేజ్ వద్ద జరిగింది.అక్కడ కేసు రిజిస్టర్ అయింది: 174/2023. మేడిగడ్డ మహాదేవపూర్ వెళ్ళింది. మహాదేవపూర్ నుండి హైదరాబాద్ కి తీసుకెళ్ళారు పిసి ఘోష్ కమిషన్.ప్రవీణ్ కుమార్మీరు హాలీవుడ్ డైరెక్టర్గా ప్రయత్నిస్తే, ఒక గొప్ప డైరెక్టర్ అవుతారు. "బాంబు భాస్కర అవార్డు" కూడా పొందవచ్చు..ప్రజలు నవ్వుతారు, ఎందుకంటే ఆయన మాటల్లో లోపం కనిపిస్తుంది.మేడిగడ్డ పిల్లర్ బ్లాక్ నంబర్ 7, పిల్లర్ నంబర్ 20నాణ్యత లోపం, అవినీతి కారణంగా కృంగిపోయింది.కృంగిపోయిన సమయంలో ప్రభుత్వం బిఆర్ఎస్దే. నిజాయితీ, కమిట్మెంట్ ఉన్నవే అయితే, ఎందుకు సిబిఐ ఎంక్వైరీకి రిపోర్ట్ రాయలేదు? భారతీయ జనతా పార్టీకి పిల్లర్ 20 కృంగిపోవడానికి సంబంధం ఏంటి? మీస్టర్ ప్రవీణ్ కుమార్, ఒక ఇంట్లో ఎలుక రంధ్రాలు ఉంటే ఇల్లు కూలిపోతుందా అని మరింత మూర?ంగా మాట్లాడారు.బిఆర్ఎస్లో జరిగిన అవినీతి ఎలుగుబంటి, ఎలిఫెంట్, అనకొండువీటి కారణంగా పిల్లర్ నంబర్ 20 కృంగిపోయింది.ప్రపంచంలో భారత్ సేఫ్టీ, సెక్యూరిటీ లో ఒక విశ్వసనీయ దేశంగా నిలిచింది.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో డిజైన్ లోపం, నాణ్యత లోపం ఉంటే పిల్లర్స్కు పగుళ్లు వస్తాయని ఇంజినీరింగ్ విద్యార్థులకు కూడా ఈజీగా అర్థమైంది. ఆర్.ఎస్. ప్రవీణ్... మీరు ఐపిఎస్ చదివారు, అర్థం కావట్లేదా? స్క్రిప్ట్ ఎవరైనా రాసి ఇస్తే చదివారా? లేదా అజ్ఞానంలో చదివారా? కాళేశ్వరం ప్రాజెక్టో మేడిగడ్డకు సంబంధించి ఐరన్ను ఈఫిల్ టవర్, బుర్జ్ ఖలీఫా క్వాలిటీ కంటే ఏడు రెట్లు మెరుగ్గా వాడామని అంటున్నారు. బుర్జ్ ఖలీఫా లో ప్లాట్లలో కూడా అవినీతి ఉందా అని ప్రశ్న.భారతీయ జనతా పార్టీ, నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో ఉన్న ఏ నాయకుడిపై అయినా మాట్లాడేటప్పుడు ఒళ్ళుదగ్గర పెట్టుకోవాలి.రానున్న కాలంలో బిఆర్ఎస్ చేసిన అనకొండ కుంభకోణాలు, కాళేశ్వరం అవినీతి బయటకు వస్తే, పార్టీ పాతాళానికి పోతుంది. అందుకే ఈ భయంతోనే ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ లాంటివారు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు.పాకిస్తాన్ ఉగ్రవాదివలె మాట్లాడొద్దు. ఒళ్ళుదగ్గర పెట్టి మాట్లాడాలని ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ గారిని హెచ్చరిస్తున్నాం.





అసూయతో బతికే వారికి సరైన నిద్ర ఉండదు. అహంకారంతో బతికే వారికి సరైన మిత్రులుండరు. అనుమానంతో బతికే వారికి సరైన జీవితమే ఉండదు.
- బాలగంగాధర తిలక్



మనిషి తన చేతలతో గొప్పవాడు అవుతాడు. అంతేకానీ జన్మతః కాదు.
- అంగర సూర్యారావు



మనిషి వ్యక్తిత్వాన్ని అతని వృత్తితో కాకుండా, ప్రవృత్తిని బట్టి అంచనా వేయాలి.
అన్నాప్రగడ కామేశ్వరరావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బహుజన ధీరుడు గోల్కొండ ఖిలా ను పాలించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఘన

### బహుజన ధీరుడు సర్వాయి పాపన్న

# 375 వ జయంతి సందర్భంగా మంత్రి పొన్నం నివాళి

నివాళులు అర్పించారు.పీడితులు బహుజనులు దళిత, బడుగు , మైనార్టీ వర్గాలు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన గొప్ప సామాజిక బహుజన విప్లవకారుడు మహోన్నతుడు సర్వాయి పాపన్న గౌడ్ అని స్మరించుకున్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ను నేటి సమాజం స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. 17 వ శతాబ్దంలోనే స్వీయ సైన్యంతో దక్కన్ పై బహుజనుల సంక్షేమ బాధ్యత తీసుకొని తొలి బహుజన రాజ్యస్థాపన చేసి ఖిలాష్ పూర్ కేంద్రంగా చేసుకొని మొఘల్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ఘనుడయన. మహాత్మా జ్యోతిరావు పూలే కంటే ముందే సామాజిక న్యాయాన్ని అమలు చేసిన గొప్ప సామాజిక విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో సర్వాయి పేట లో పాపన్న గౌడ్ నిర్మించిన కోటను పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి 4.5 కోట్లతో అభివృద్ధి పనులు నడుస్తున్నాయి. హైదరాబాద్ నడిబొడ్డున ట్యాంక్ బండ్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ గారి ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నిలువెత్తు విగ్రహానికి భూమి పూజ చేయనున్నారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు పెంపు కోసం మా ప్రభుత్వం చిత్తశుద్ధి తో పని చేస్తుంది. గీతా కార్మికులకు భద్రతకు కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేసుకుంటున్నాం. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తూ సామాజిక న్యాయం దిశగా అడుగులు వేస్తుంది.ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా వారికి మా ఘన నివాళులు.

### యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి వివాహవేడుకకు హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: శంషాబాద్ జీఎంఆర్ ఎరీనాలో జరిగిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివచరణ్‌రెడ్డి వివాహ వేడుకకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. వధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. సీఎంతోపాటు పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు వేడుకకు హాజరయ్యారు.

# రైతులపై పగ తీర్చుకుంటున్న కాంగ్రెస్ సర్కార్

### వాళ్లకు రైతుల విలువ తెలియదు మాజీ మంత్రి హరీశ్ రావు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రేవంత్ రెడ్డి సర్కారుపై బీఆర్ఎస్ నేత, ఆ పార్టీ సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం పగ తీర్చుకుంటోందన్నారు. కాంగ్రెస్ నేతలకు వ్యవసాయం, రైతుల గురించి తెలియదన్న హరీశ్ రావు, సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్కు నీటి విలువ తెలియదని ఎద్దేవా చేశారు. 'బీఆర్ఎస్ నేతల మీద కోపం ఉంటే.. రైతులకు శిక్ష వేస్తారా? బురద రాజకీయాల కోసం వరద నీళ్లను సముద్రంలోకి వదలకండి. కాళేశ్వరం కూలిందని గోబల్స్ ప్రచారం చేస్తున్నారు. కావాలనే కాళేశ్వరం మోటార్లు ఆన్ చేయడం లేదు. ప్రజలకు కీడు చేస్తే.. అది ప్రభుత్వమే అనుభవిస్తుంది.' అంటూ హరీశ్ రావు ధ్వజమెత్తారు. కాళేశ్వరం పంపులను ఆన్ చేసి రిజర్వాయర్లను నింపాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఆదివారం సిద్ధిపేటలో మీడియాతో మాట్లాడిన హరీశ్ రావు.. కాంగ్రెస్ మంత్రుల తీరుని ఎండగట్టే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు చేసిన కామెంట్స్. ప్రభుత్వం ప్రజలకు మేలు చేయాలి, కీడు చేస్తే అది ప్రభుత్వం అనబడదు. కట్టిన ఇల్లు, పెట్టిన పొయ్యి లెక్కన కాళేశ్వరం ప్రాజెక్టు ఉంటే, ఈ ప్రభుత్వం నీళ్ళని సముద్రంలోకి వదులుతూ ప్రాజెక్టులను పడవు పెడుతున్నది. కడెం నుంచి ఎల్లంపల్లి కి 62 వేల క్యూసెక్కుల నీరు వస్తుంది.. ఈ మధ్యాహ్నానికి అది లక్ష 50 వేలకు పెరగనుంది. వరద నీళు ్ళ వస్తుంటే ప్రభుత్వం గేట్లు ఎత్తి సముద్రంలోకి వదులుతున్నది. నంది మేడారంలో కటక ఆన్ చేస్తే రోజుకు రెండు టీఎంసీ లు మిడ్ మానేర్ కు వస్తాయి. 60 శాతం డ్యామ్ లు ఖాళీగా ఉన్నవి. కాళేశ్వరం కూలిందని చెప్పి ప్రభుత్వం, నీళ్ల రాజకీయం చేస్తున్నారు. రేవంత్ కు ప్రభుత్వం నడపడం చేతకావడం లేదు. ఎస్ఆర్ఎస్పి వరద కాలువ ద్వారా నీళ్లు నింపాలి. ఇప్పటికే శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ కి భారీగా వరద నీరు వస్తున్నది. వరద కాలువ ద్వారా అన్నపూర్ణ, మిడ్ మానేరు, ప్రాజెక్టు ను నింపాలి. కరెంటు ఫుల్.. నీళ్లు ఫుల్.. ప్రాజెక్టు మోటార్ల స్విచ్ ఆన్ చేయాలి. మోటార్లను ప్రభుత్వం ఆన్ చేయక పోతే, వేలాది మంది రైతులతో వెళ్లి మేమే మోటార్లు ఆన్ చేస్తాము. కాంగ్రెస్ వచ్చింది..మళ్ళీ యూరియా కోసం చెప్పులు లైన్ పెట్టుతున్నారు. కాళేశ్వరం పై మరో కుట్ర చేస్తున్నారు.. మోటర్లను ఆన్ అండ్ ఆన్ చేయడం వలన మోటార్లు పనికి రాకుండా చేస్తున్నారు.రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ మధ్య విభేదాలు ఉంటే మీలో మీరు చూసుకోండి. బి.ఆర్.ఎస్ పార్టీ వందలాది మంది తో వెళ్లి కాళేశ్వరం మోటార్లు ఆన్ చేస్తాము.దేవాదుల మోటార్లు ఆన్ చేయక వరంగల్ కు నష్టం జరుగుతుంది. మంత్రులకు కమీషన్ పంచుకోవడానికి సమయం సరిపోవడం లేదు. అంటూ హరీశ్ రావు ఆరోపించారు.

# సీఎం రేవంత్ విజన్ లేని నాయకుడు

- ఫ్యూచర్ సిటీకి భవిష్యత్తు లేదు
- రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలన్నదే రేవంత్ ఆకాంక్ష
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి పదే పదే చెబుతున్న ఊహాజనిత ఫ్యూచర్ సిటీకి భవిష్యత్తు లేదని, తన కుటుంబ సభ్యుల ప్రయోజనాల కోసం హైదరాబాద్ ఫార్మాసిటీ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలన్న రేవంత్ రెడ్డి ఆకాంక్ష నెరవేరదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. తెలంగాణ ఫార్మా సిటీ భూముల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి విజన్ లేని నాయకుడని, ఆయన తీసుకుంటున్న నిర్ణయాలతో ప్రజాధనం వృథా అవుతోందన్నారు. ఫార్మా సిటీ కోసం భూములిచ్చిన రైతులు మోసపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫార్మా సిటీ ప్రాజెక్టును రద్దు చేసి, దాని స్థానంలో ఫ్యూచర్ సిటీ అనే అవాస్తవ, ఊహాజనిత ప్రాజెక్టును ప్రవేశపెట్టారని దుయ్యబట్టారు. ఇది నిర్లక్ష్య నాయకుడు రాష్ట్రాన్ని పాలిస్తే ఏమవుతుందో దానికి ఫ్యూచర్ సిటీ ప్రచారం ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం.. ఒక నిర్దిష్ట ప్రజా ప్రయోజనం కోసం సేకరించిన భూమిని ఇతరుల ప్రయోజనం కోసం రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులకు మళ్లించడం సాధ్యం కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ చట్టాన్ని ఉటంకిస్తూ తాను రెండేళ్ల క్రితమే అసెంబ్లీలో ఈ విషయంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించానని గుర్తుచేశారు. అయినా, రేవంత్ ప్రభుత్వం వందల కోట్ల రూపాయలు పీఆర్ కోసం ఖర్చు చేసి, ఇప్పుడు తీవ్రమైన న్యాయపరమైన అడ్డంకులను ఎదుర్కొంటోందని, చివరికి అధికారులు కూడా దీన్ని అంగీకరిస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో 56 గ్రామాల పరిధిలో హైదరాబాద్ ఫార్మాసిటీ కోసం 20వేల ఎకరాలతో ప్రతిపాదనలను తయారు చేసిందని.. స్థానిక రైతులు రాష్ట్ర ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి వచ్చి తమ భూములను హైదరాబాద్ ఫార్మాసిటీ కోసం



ఇచ్చారని కేటీఆర్ గుర్తు చేశారు. కొంతమంది తమ భూములు ఇవ్వడంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తే కాంగ్రెస్ మాత్రం అధికారంలోకి రాగానే హైదరాబాద్ ఫార్మాసిటీ కోసం సేకరించిన ప్రతి ఎకరాన్ని తిరిగి రైతన్నలకు ఇస్తామని హామీలు ఇచ్చి, ఇప్పుడు రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు స్నేహితుల కోసం అవే భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ వారిని నిండా మోసం చేసిందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతన్నలు ఫార్మా కంపెనీల కోసం కేటాయించిన భూముల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని కేటీఆర్ పేర్కొన్నారు. ఫార్మా సిటీ ప్రాజెక్టు కోసం గత ప్రభుత్వం కోట్లాది రూపాయల ప్రజాధనంతో మౌలిక వసతుల కల్పనను ప్రారంభించినా.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం దానిని పక్కనపెట్టి, ఇప్పుడు ఫ్యూచర్ సిటీ పేరుతో భూములను అక్రమంగా రియల్ ఎస్టేట్కు మళ్లించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ చర్యలు ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నాయని, దాంతో ప్రజలు, ముఖ్యంగా రైతులు నష్టపోతారని కేటీఆర్ హెచ్చరించారు. ఈ మొత్తం వ్యవహారంపై ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజలకు, రైతులకు స్పష్టత ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాడుతుందని హెచ్చరించారు.

# మూడురోజులు తెలంగాణలో అతిభారీ వర్షాలు

### రెడ్ అలెర్ట్ జారీ చేసిన వాతావరణశాఖ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో గతవారం రోజుల నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వర్షాలకు వరదలు పోటెత్తాయి. ఇప్పటికే వర్షాలకు పలు జిల్లాలు అతలాకుతలమయ్యాయి. ఈ క్రమంలో వాతావరణశాఖ కీలక హెచ్చరికలు చేసింది. రాగల మూడురోజులు భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. కొన్ని జిల్లాలకు రెడ్ అలెర్ట్, మరికొన్ని జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదివారం కొత్తగూడెం, హన్మకొండ, మహబూబాబాద్, ములుగు, వరంగల్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ నేపథ్యంలో ఆయా జిల్లాలకు రెడ్ అలెర్ట్ చేసింది వాతావరణశాఖ. ఆదిలాబాద్, జనగాం, భూపాలపల్లి, ఖమ్మం, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, సిద్దిపేట, సూర్యాపేట జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. జగిత్యాల, కామారెడ్డి, కరీంనగర్, మెదక్, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, వికారాబాద్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కొనసాగుతాయని చెప్పింది. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం, హన్మకొండ, జనగాం, ఖమ్మం, మహబూబాబాద్, ములుగు, సిద్దిపేట, వరంగల్ జిల్లాల్లో అతిభారీ వర్షాలుంటాయని తెలిపింది. ఆదిలాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, ఆసిఫాబాద్, మంచిర్యాల, మెదక్, నల్గొండ, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, సూర్యాపేట, భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే సూచనలున్నాయని పేర్కొంది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు.. కొత్తగూడెం, హన్మకొండ, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, కామారెడ్డి, మెదక్, ములుగు, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, వికారాబాద్, వరంగల్ జిల్లాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేసింది వాతావరణశాఖ.

THIS IS A PUBLIC ANNOUNCEMENT FOR INFORMATION PURPOSES ONLY AND DOES NOT CONSTITUTE AN INVITATION OR OFFER TO ACQUIRE, PURCHASE OR SUBSCRIBE TO SECURITIES NOR IT IS A PROSPECTUS ANNOUNCEMENT. **NOT FOR RELEASE, PUBLICATION OR DISTRIBUTION, DIRECTLY OR INDIRECTLY, OUTSIDE INDIA.**

INITIAL PUBLIC OFFERING OF EQUITY SHARES OF THE COMPANY ON THE MAIN BOARD OF BSE LIMITED ("**BSE**") AND NATIONAL STOCK EXCHANGE OF INDIA LIMITED ("**NSE**", AND TOGETHER WITH BSE, THE "**STOCK EXCHANGES**") IN COMPLIANCE WITH CHAPTER II OF THE SECURITIES AND EXCHANGE BOARD OF INDIA (ISSUE OF CAPITAL AND DISCLOSURE REQUIREMENTS) REGULATIONS, 2018, AS AMENDED ("**SEBI ICDR REGULATIONS**")

(Please scan this QR Code to view the DRHP)

**PUBLIC ANNOUNCEMENT**

## RSB RETAIL INDIA LIMITED

***(formerly known as R S Brothers Retail India Limited)***

Our Company was incorporated as 'R S Brothers Retail India Private Limited' at Hyderabad, Andhra Pradesh (currently Telangana) as a private limited company under the Companies Act, 1956, pursuant to the certificate of incorporation dated March 31, 2008, issued by the Registrar of Companies, Andhra Pradesh and acquired the business of R-9000 Textiles & Garments, pursuant to transfer deed dated May 1, 2008. Subsequently, pursuant to the conversion of our Company into a public limited company and pursuant to a special resolution passed by our Shareholders at the EGM held on September 11, 2024, the name of our Company was changed to "R S Brothers Retail India Limited", and the Registrar of Companies, Central Processing Centre issued a fresh certificate of incorporation on October 22, 2024. Further, pursuant to a board resolution dated January 18, 2025 and shareholders resolutions dated January 21, 2025, the name of our Company was changed to "RSB Retail India Limited" and the Registrar of Companies, Central Processing Centre issued a fresh certificate of incorporation on February 7, 2025. For details in relation to changes in the name and registered office of our Company, see *"History and Certain Corporate Matters – Brief history of our Company"* on page 211 of the draft red herring prospectus dated August 14, 2025 ("**DRHP**").

**Registered and Corporate Office:** Door No:7-2-1740, Opposite to Fire Station Office, Main Road, Sanath Nagar, Rangareddi district, Hyderabad - 500 018, Telangana, India
**Telephone:** 040 6742 9915; **Website:** www.rsbretail.com; **Contact person:** T S Maharani, Company Secretary and Compliance Officer; **E-mail:** cs@rsbretail.com
**Corporate Identity Number:** U47510TG2008PLC058454

**THE PROMOTERS OF OUR COMPANY ARE POTTI VENKATESWARLU, SEERNA RAJAMOULI, TIRUVEEDHULA PRASADA RAO, POTTI VENKATA SAI ABHINAY, SEERNA SURESH, TIRUVEEDHULA RAKESH AND TIRUVEEDHULA KESHAV GUPTA**

**INITIAL PUBLIC OFFER OF UP TO [●] EQUITY SHARES OF FACE VALUE OF ₹2 EACH ("EQUITY SHARES") OF RSB RETAIL INDIA LIMITED ("COMPANY") FOR CASH AT A PRICE OF ₹[●] PER EQUITY SHARE (INCLUDING A SHARE PREMIUM OF ₹[●] PER EQUITY SHARE) ("OFFER PRICE") AGGREGATING UP TO ₹[●] MILLION COMPRISING A FRESH ISSUE OF UP TO [●] EQUITY SHARES OF FACE VALUE OF ₹2 EACH AGGREGATING UP TO ₹5,000.00 MILLION BY OUR COMPANY ("FRESH ISSUE") AND AN OFFER FOR SALE OF UP TO 29,878,946 EQUITY SHARES OF FACE VALUE OF ₹2 EACH AGGREGATING UP TO ₹[●] MILLION ("OFFERED SHARES") BY THE PROMOTER SELLING SHAREHOLDERS, CONSISTING OF UP TO 2,689,105 EQUITY SHARES OF FACE VALUE OF ₹2 EACH AGGREGATING UP TO ₹[●] MILLION BY POTTI VENKATESWARLU, UP TO 2,689,105 EQUITY SHARES OF FACE VALUE OF ₹2 EACH AGGREGATING UP TO ₹[●] MILLION BY SEERNA RAJAMOULI, UP TO 2,390,316 EQUITY SHARES OF FACE VALUE OF ₹2 EACH AGGREGATING UP TO ₹[●] MILLION BY TIRUVEEDHULA PRASADA RAO, UP TO 2,689,105 EQUITY SHARES OF FACE VALUE OF ₹2 EACH AGGREGATING UP TO ₹[●] MILLION BY POTTI VENKATA SAI ABHINAY, UP TO 2,689,105 EQUITY SHARES OF FACE VALUE OF ₹2 EACH AGGREGATING UP TO ₹[●] MILLION BY SEERNA SURESH, UP TO 1,792,737 EQUITY SHARES OF FACE VALUE OF ₹2 EACH AGGREGATING UP TO ₹[●] MILLION BY TIRUVEEDHULA RAKESH, UP TO 1,792,737 EQUITY SHARES OF FACE VALUE OF ₹2 EACH AGGREGATING UP TO ₹[●] MILLION BY TIRUVEEDHULA KESHAV GUPTA, (COLLECTIVELY THE "PROMOTER SELLING SHAREHOLDERS") AND BY PROMOTER GROUP SELLING SHAREHOLDERS, CONSISTING OF UP TO 597,579 EQUITY SHARES OF FACE VALUE OF ₹2 EACH AGGREGATING UP TO ₹[●] MILLION BY POTTI VENKATA SUJATHA, UP TO 1,493,947 EQUITY SHARES OF FACE VALUE OF ₹2 EACH AGGREGATING UP TO ₹[●] MILLION BY MATURU VENKATA LAKSHMI SINDHU, UP TO 1,493,947 EQUITY SHARES OF FACE VALUE OF ₹2 EACH AGGREGATING UP TO ₹[●] MILLION BY POTTI VENKATA LAKSHMI SPANDANA, UP TO 811,000 EQUITY SHARES OF FACE VALUE OF ₹2 EACH AGGREGATING UP TO ₹[●] MILLION BY SEERNA SUVARNA, UP TO 2,774,473 EQUITY SHARES OF FACE VALUE OF ₹2 EACH AGGREGATING UP TO ₹[●] MILLION BY GOURISHETTY LALITHA AND UP TO 5,975,790 EQUITY SHARES OF FACE VALUE OF ₹2 EACH AGGREGATING UP TO ₹[●] MILLION BY POTTI MALATHI LAKSHMI KUMARI, (COLLECTIVELY, THE "PROMOTER GROUP SELLING SHAREHOLDERS", TOGETHER WITH THE PROMOTER SELLING SHAREHOLDERS THE "SELLING SHAREHOLDERS"), AND SUCH EQUITY SHARES OFFERED BY THE SELLING SHAREHOLDERS ("OFFER FOR SALE", AND TOGETHER WITH THE FRESH ISSUE, THE "OFFER").**

**THE OFFER MAY INCLUDE A RESERVATION OF UP TO [●] EQUITY SHARES OF FACE VALUE OF ₹2 EACH, AGGREGATING UP TO ₹[●] MILLION (CONSTITUTING UP TO [●]% OF THE POST-OFFER PAID-UP EQUITY SHARE CAPITAL OF OUR COMPANY), FOR SUBSCRIPTION BY ELIGIBLE EMPLOYEES ("EMPLOYEE RESERVATION PORTION"). OUR COMPANY, IN CONSULTATION WITH THE BRLMS MAY OFFER A DISCOUNT OF ₹[●] PER EQUITY SHARE OF FACE VALUE OF ₹2 EACH, TO ELIGIBLE EMPLOYEES BIDDING IN THE EMPLOYEE RESERVATION PORTION ("EMPLOYEE DISCOUNT"), SUBJECT TO NECESSARY APPROVALS AS MAY BE REQUIRED. THE OFFER LESS THE EMPLOYEE RESERVATION PORTION IS HEREINAFTER REFERRED TO AS THE "NET OFFER". THE OFFER AND THE NET OFFER SHALL CONSTITUTE [●] % AND [●] % OF THE POST-OFFER PAID-UP EQUITY SHARE CAPITAL OF OUR COMPANY, RESPECTIVELY.**

**THE FACE VALUE OF EQUITY SHARES IS ₹2 EACH. THE OFFER PRICE IS [●] TIMES THE FACE VALUE OF THE EQUITY SHARES. THE PRICE BAND (INCLUDING EMPLOYEE DISCOUNT) AND THE MINIMUM BID LOT WILL BE DECIDED BY OUR COMPANY, IN CONSULTATION WITH THE BOOK RUNNING LEAD MANAGERS AND WILL BE ADVERTISED IN [●] EDITIONS OF AN ENGLISH NATIONAL DAILY NEWSPAPER [●], [●] EDITIONS OF A HINDI NATIONAL DAILY NEWSPAPER [●] AND [●] EDITIONS OF [●], A TELUGU DAILY NEWSPAPER (TELUGU BEING THE REGIONAL LANGUAGE OF TELANGANA, WHERE OUR REGISTERED AND CORPORATE OFFICE IS LOCATED) EACH WITH WIDE CIRCULATION, AT LEAST TWO WORKING DAYS PRIOR TO THE BID/ OFFER OPENING DATE AND SHALL BE MADE AVAILABLE TO THE STOCK EXCHANGES FOR THE PURPOSE OF UPLOADING ON THEIR RESPECTIVE WEBSITES IN ACCORDANCE WITH THE SEBI ICDR REGULATIONS.**

In case of any revision in the Price Band, the Bid/ Offer Period will be extended by at least three additional Working Days after such revision in the Price Band, subject to the Bid/ Offer Period not exceeding 10 Working Days. In cases of force majeure, banking strike or similar unforeseen circumstances, our Company in consultation with the BRLMs, may for reasons to be recorded in writing, extend the Bid/ Offer Period for a minimum of one Working Day, subject to the Bid/ Offer Period not exceeding 10 Working Days. Any revision in the Price Band and the revised Bid/ Offer Period, if applicable, shall be widely disseminated by notification to the Stock Exchanges, by issuing a public notice, and also by indicating the change on the respective websites of the BRLMs and at the terminals of the Syndicate Members and by intimation to Self-Certified Syndicate Banks **("SCSBs")**, the Designated Intermediaries and the Sponsor Bank(s), as applicable.

This Offer is being made in terms of Rule 19(2)(b) of the Securities Contracts (Regulation) Rules, 1957 **("SCRR")** read with Regulation 31 of the SEBI ICDR Regulations. The Offer is being made through the Book Building Process and is in compliance with Regulation 6(1) of the SEBI ICDR Regulations wherein in terms of Regulation 32(1) of the SEBI ICDR Regulations, not more than 50% of the Net Offer shall be available for allocation on a proportionate basis to Qualified Institutional Buyers (**"QIBs"**, and such portion, the **"QIB Portion"**) provided that our Company, in consultation with the BRLMs, may allocate up to 60% of the QIB Portion to Anchor Investors on a discretionary basis in accordance with the SEBI ICDR Regulations (**"Anchor Investor Portion"**), of which at least one-third shall be available for allocation to domestic Mutual Funds, subject to valid Bids being received from domestic Mutual Funds at or above the Anchor Investor Allocation Price. In the event of under-subscription or non-allocation in the Anchor Investor Portion, the balance Equity Shares shall be added to the Net QIB Portion. Further, 5% of the Net QIB Portion shall be available for allocation on a proportionate basis only to Mutual Funds and the remainder of the Net QIB Portion shall be available for allocation on a proportionate basis to all QIB Bidders (other than Anchor Investors) including Mutual Funds, subject to valid Bids being received at or above the Offer Price. However, if the aggregate demand from Mutual Funds is less than 5% of the QIB Portion, the balance Equity Shares available for allocation in the Mutual Fund Portion will be added to the remaining QIB Portion for proportionate allocation to QIBs. Further, not less than 15% of the Net Offer shall be available for allocation to Non-Institutional Bidders out of which (a) one-third of such portion shall be reserved for applicants with application size of more than ₹0.20 million and up to ₹1.00 million; and (b) two-third of such portion shall be reserved for applicants with application size of more than ₹1.00 million, provided that the un-subscribed portion in either of such sub-categories may be allocated to applicants in the other sub-category of Non-Institutional Bidders and not less than 35% of the Net Offer shall be available for allocation to Retail Individual Bidders (**"RIBs"**) in accordance with the SEBI ICDR Regulations (**"Retail Portion"**), subject to valid Bids being received from them at or above the Offer Price. Further, Equity Shares will be allocated on a proportionate basis to Eligible Employees applying under the Employee Reservation Portion, subject to valid Bids received from them at or above the Offer Price. Further all potential Bidders (except Anchor Investors) are required to mandatorily utilise the Application Supported by Blocked Amount (**"ASBA"**) process by providing details of their respective bank accounts (including UPI ID for UPI Bidders using UPI Mechanism) in which the Bid amount will be blocked by the SCSBs or the Sponsor Bank(s), as applicable, to participate in the Offer. Anchor Investors are not permitted to participate in the Anchor Investor Portion of the Offer through the ASBA process. For details, see *"Offer Procedure"* on page 387 of the DRHP.

This public announcement is being made in compliance with the provisions of Regulation 26(2) of the SEBI ICDR Regulations to inform the public that our Company is proposing, subject to applicable statutory and regulatory requirements, receipt of requisite approvals, market conditions and other considerations, to undertake an initial public offering of its Equity Shares pursuant to the Offer and has filed the DRHP dated August 14, 2025 with the SEBI and with the Stock Exchanges on August 15, 2025. Pursuant to Regulation 26(1) of the SEBI ICDR Regulations, the DRHP filed with SEBI and Stock Exchanges shall be made available to the public for comments, if any, for period of at least 21 days, from the date of publication of this public announcement, by hosting it on the website of SEBI at www.sebi.gov.in, websites of the Stock Exchanges i.e., BSE at www.bseindia.com and NSE at www.nseindia.com, respectively, on the website of the Company at www.rsbretail.com and the websites of the BRLMs, i.e., Motilal Oswal Investment Advisors Limited, HDFC Bank Limited and IIFL Capital Services Limited *(formerly known as IIFL Securities Limited)* at www.motilaloswalgroup.com, www.hdfcbank.com and www.iiflcap.com, respectively. Our Company hereby invites the public to provide comments on the DRHP filed with SEBI and the Stock Exchanges with respect to disclosures made therein. The public are requested to send a copy of the comments to either, SEBI, to the Company Secretary and Compliance Officer of our Company and/or the BRLMs and/or the Registrar to the Offer at their respective addresses mentioned below. All comments must be received by our Company and/or the BRLMs and/or the Registrar to the Offer and/or the Company Secretary and Compliance Officer of our Company on or before 5:00 p.m. on the 21st day from the date of publication of this public announcement.

Investments in equity and equity-related securities involve a degree of risk and Bidders should not invest any funds in the Offer unless they can afford to take the risk of losing their entire investment. Bidders are advised to read the risk factors carefully before taking an investment decision in the Offer. For taking an investment decision, Bidders must rely on their own examination of our Company and the Offer, including the risks involved. The Equity Shares in the Offer have neither been recommended, nor approved by SEBI, nor does SEBI guarantee the accuracy or adequacy of the contents of the Draft Red Herring Prospectus. Specific attention of the Bidders is invited to *"Risk Factors"* on page 35 of the DRHP.

Any decision to invest in the Equity Shares described in the DRHP may only be made after the Red Herring Prospectus ("**RHP**") and must be made solely on the basis of such RHP that shall be filed with the RoC as there may be material changes in the RHP from the DRHP.

The Equity Shares, when offered, through the RHP, are proposed to be listed on BSE and NSE. For details of the main objects of the Company as contained in its Memorandum of Association, see ***"History and Certain Corporate Matters"*** on page 211 of the DRHP. The liability of the members of the Company is limited by shares. For details of the share capital and capital structure of the Company and the names of the signatories to the Memorandum of Association and the number of shares subscribed by them of the Company see ***"Capital Structure"*** on page 86 of the DRHP.

| BOOK RUNNING LEAD MANAGERS | | | REGISTRAR TO THE OFFER |
|---|---|---|---|
| **Motilal Oswal Investment Advisors Limited**<br>Motilal Oswal Tower, Rahimtullah Sayani Road<br>Opposite Parel ST Depot, Prabhadevi<br>Mumbai - 400 025, Maharashtra, India<br>**Tel:** +91 22 7193 4380<br>**E-mail:** rsbril.ipo@motilaloswal.com<br>**Website:** www.motilaloswalgroup.com<br>**Investor grievance ID:**<br>moiaplredressal@motilaloswal.com<br>**Contact person:** Sankita Ajinkya/ Kunal Thakkar<br>**SEBI Registration number:** INM000011005 | **HDFC Bank Limited**<br>Investment Banking Group, Unit no. 701, 702 and 702-A, 7th floor, Tower 2 and 3, One International Centre, Senapati Bapat Marg, Prabhadevi,<br>Mumbai - 400 013<br>**Tel:** +91 22 3395 8233<br>**Email:** rsbril.ipo@hdfcbank.com<br>**Website:** www.hdfcbank.com<br>**Investor grievance ID:**<br>investor.redressal@hdfcbank.com<br>**Contact person:** Bharti Ranga / Souradeep Ghosh<br>**SEBI Registration number:** INM000011252 | **IIFL Capital Services Limited**<br>***(formerly known as IIFL Securities Limited)***<br>24th Floor, One Lodha Place<br>Senapati Bapat Marg, Lower Parel (W)<br>Mumbai - 400 013, Maharashtra, India<br>**Telephone:** +91 22 4646 4728<br>**Email:** rsbrothers.ipo@iiflcap.com<br>**Investor grievance ID:** ig.ib@iiflcap.com<br>**Contact person:** Yogesh Malpani / Pawan Jain<br>**Website:** www.iiflcap.com<br>**SEBI Registration number:** INM000010940 | **KFin Technologies Limited**<br>Selenium Tower-B, Plot 31 & 32,<br>Gachibowli, Financial District, Nanakramguda,<br>Serilingampally, Hyderabad-500 032,<br>Telangana, India<br>**Tel:** +91 40 6716 2222<br>**E-mail:** rsb.ipo@kfintech.com<br>**Investor grievance e-mail:**<br>einward.ris@kfintech.com<br>**Website:** www.kfintech.com<br>**Contact person:** M Murali Krishna<br>**SEBI Registration number:** INR000000221 |

All capitalized terms used herein and not specifically defined shall have the same meaning as ascribed to them in the DRHP.

For **RSB RETAIL INDIA LIMITED**
On behalf of the Board of Directors
*Sd/-*
**T S Maharani**
Company Secretary and Compliance Officer

**Place:** Hyderabad, Telangana
**Date:** August 15, 2025

**RSB RETAIL INDIA LIMITED** is proposing, subject to applicable statutory and regulatory requirements, receipt of requisite approvals, market conditions and other considerations, to undertake an initial public offering of its Equity Shares and has filed the DRHP with SEBI and the Stock Exchanges on August 15, 2025. The DRHP shall be available on the website of SEBI at www.sebi.gov.in, and is available on the websites of the Stock Exchanges i.e. BSE and NSE at www.bseindia.com and www.nseindia.com, respectively, on the website of the Company at www.rsbretail.com and the websites of the BRLMs, i.e., Motilal Oswal Investment Advisors Limited, HDFC Bank Limited and IIFL Capital Services Limited *(formerly known as IIFL Securities Limited)* at www.motilaloswalgroup.com, www.hdfcbank.com and www.iiflcap.com, respectively. Any potential investors should note that investment in equity shares involves a high degree of risk and for details relating to such risk, see ***"Risk Factors"*** beginning on page 35 of the DRHP. Potential investors should not rely on the DRHP filed with SEBI and the Stock Exchanges, and should instead rely on their own examination of our Company and the Offer, including the risks involved, for making any investment decision.

The Equity Shares have not been and will not be registered under the United States Securities Act of 1933 (the "U.S. Securities Act") or any other applicable law of the United States and, unless so registered, may not be offered or sold within the United States except pursuant to an exemption from, or in a transaction not subject to, the registration requirements of the U.S. Securities Act and applicable state securities laws. Accordingly, the Equity Shares are being offered and sold (a) in the United States only to "qualified institutional buyers" (as defined in Rule 144A under the U.S. Securities Act and referred to in the Draft Red Herring Prospectus as "U.S. QIBs"), in transactions exempt from the registration requirements of the U.S. Securities Act, and (b) outside of the United States in offshore transactions as defined in and in compliance with Regulation S and the applicable laws of the jurisdiction where those offers and sales occur. There will be no public offering in the United States.

Adfactors 391/25

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4 సోమవారం 18 ఆగస్టు 2025

suryaeditpage@gmail.com

# యయాతి-దేవయాని, దుష్యంత-శకుంతల, భరతుల వృత్తాంతం



**వనం జ్వాలా నరసింహారావు**

**80081 37012**

**కం ॥ చదివెడిది భాగవతమిది,**
**చదివించును కృష్ణు, డమృతఝరి పోతనయున్**
**చదివినను ముక్తి కలుగును,**
**చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై**

నహుషుడి కొడుకు యయాతి తండ్రి అనంతరం రాజై శుక్రుడి కుమార్తెను, వృషపర్వుడి కుమార్తెను వివాహమాడి భూచక్రాన్నంతటినీ పరిపాలించాడు. వివరాల్లోకి పోతే....

రాక్షసరాజు వృషపర్వుడి కుమార్తె శర్మిష్ట ఒకనాడు తన చెలికత్తెలతో, గురువు (శుక్రాచార్యుడు) గారి కూతురు దేవయానితో, కలిసి ఉద్యానవనంలోని కొలనుకు వెళ్లింది. బట్టలు విప్పి కొలనులోకి దిగి ఉత్సాహంగా స్నానం ఆడసాగారు. అదే సమయంలో శివుడు, పార్వతీదేవి అక్కడికి రావడం జరిగింది. పరమేశ్వరుడిని చూసిన ఆ యువతులంతా సిగ్గుపడి తొందర-తొందరగా బట్టలు కట్టుకుంటుండగా, రాకుమారి శర్మిష్ట పొరపాటున గురువుగారి కూతురు దేవయాని బట్టలు ధరించింది. దానికి ఆక్షేపణ తెలియచేసిన దేవయాని, 'తెలిసి-తెలిసి దాసి అయిన శర్మిష్ట' తన బట్టలు కట్టుకున్నదని, బ్రాహ్మణ కులంలో పుట్టిన తన బట్టలు రాక్షస కులంలో జన్మించిన పనికత్తె లాంటి ఆమె ఎలా కట్టుకుంటుందని దూషించింది. తనను తూలనాడుతున్న దేవయాని మీద కోపంతో, ఆమె అలా మాట్లాడినందుకు ప్రతిగా, శర్మిష్ట తన చెలికత్తెలతో దేవయానిని పట్టించి, బట్టలు కూడా ఇవ్వకుండా నూతిలోకి తోయించి రాచనగరుకు వెళ్లిపోయింది. అదే సమయంలో యయాతి అడవిలో వేటాడుతూ, దైవవశాత్తూ దేవయాని పడివున్న నూతి దగ్గరికి వచ్చాడు. నూతిలో దుఃఖిస్తున్న దేవయానిని చూశాడు.

దేవయానిని ఆ పరిస్థితిలో చూసిన యయాతి ఆమెకు తన చేయి అందించి, నూతి నుండి పైకిలాగాడు. తనను అలా పైకి లాగిన యయాతిని, అతడు తన చేయి పట్టుకున్నందున, ఆయనే తన భర్త అన్నది. ఇది దైవ సంకల్పం అన్నది. తాను శుక్రాచార్యుడి కుమార్తెనని, తన పేరు దేవయాని అని చెప్పింది. తాను బ్రాహ్మణుడిని వివాహమాడనని శాపం వున్నందున, యయాతే తనను పెళ్లిచేసుకోవాలని, ఆయనే తన ప్రాణనాథుడని అన్నది. సరే అని యయాతి ఆమెను వరించాడు. దేవయాని తండ్రికి శర్మిష్ట చేసిన విషయమంతా చెప్పి, కన్నీరు-మున్నీరుగా ఏడ్చింది. వృషపర్వుడి కొలువులో వుండవద్దనుకుని, శుక్రాచార్యుడు తన కుమార్తెను వెంటబెట్టుకుని రాజధాని విడిచి వెళ్లిపోయాడు. వృషపర్వుడు క్షమించమని కోరడంతో కోపాన్ని విడిచి వెనక్కు వచ్చాడు. వేయి-



యిమంది చెలికత్తెలతో సహా ఆయన కూతురు శర్మిష్ట తన కూతురుకు చెలికత్తెగా వుండాలన్న నిబంధనను అంగీకరించి, కూతురును దేవయానికి చెలికత్తెగా చేశాడు వృషపర్వుడు. ఆ తరువాత శుక్రాచార్యుడు దేవయానిని యయాతికిచ్చి వివాహం చేశాడు. కుమార్తెను యయాతితో పంపేటప్పుడు, శర్మిష్టతో సంగమం కూడదని అల్లుడికి చెప్పి పంపాడు శుక్రాచార్యుడు.

దేవయాని, యయాతులకు యదువు, తుర్వసుడు అనే కొడుకులు పుట్టారు. ఒకనాడు దేవయాని లేని సమయాన, సమయం కొరకు వేచివున్న శర్మిష్ట ఒంటరిగా వున్న యయాతి దగ్గరికి పోయి తన అభీష్టాన్ని వెలిబుచ్చింది. రాకుమార్తె కోరికను అంగీకరించి ఆమెతో అప్పటి నుండి రహస్యంగా కాలం గడుపుతూ వచ్చాడు యయాతి. శర్మిష్ట యయాతి వల్ల గర్భం దాల్చి, ద్రుహ్యువు, అనువు, పూరువు అనే ముగ్గురు కుమారులకు జన్మనిచ్చింది. ఇదంతా దేవయానికి తెలిసింది. ఈ విషయం శుక్రాచార్యుడికి కూడా తెలిసింది. ముసలివాడివి కమ్మని యయాతిని శపించాడు. తనకు ఇంకా దేవయానిమీద మోజు తీరలేదని, అది తీరిన తరువాత ఆయన అన్నట్లే వృద్ధాప్యాన్ని పొందుతానని అన్నాడు యయాతి మామగారితో.

రాజధానికి తిరిగొచ్చిన యయాతి కొడుకులను పిలిచి తనకు వారి యవ్వనం ఇవ్వమని అడిగాడు. పూరుడు తప్ప అంతా కాదన్నారు. ఆయన తండ్రి ముదిమిని తీసుకుని తన యౌవనాన్ని తండ్రికిచ్చాడు. యయాతి యువకుడయ్యాడు. యయాతి, దేవయానులు ఇష్టభోగాలను ఆనందంగా అనుభవించారు. యయాతి ధ్యానిస్తూ అనేక శ్రీహరిని యాగాలు కూడా చేశాడు. కాలం అలా గడిచిపోతుంటే జరిగినదానికి యయాతి విచారించసాగాడు. పూరుడి యవ్వనాన్ని అతడికి ఇచ్చివేసి, తన ముసలితనాన్ని పొందాడు. పూరుడికి రాజ్యాన్ని అప్పచెప్పాడు. ఇంద్రియ సుఖాలను విడనాడాడు. శ్రీహరి దయవల్ల భగవత్ భక్తులు పొందే ఉత్తమ గతిని పొంది

## శ్రీ మహాభాగవత కథ-49

వాసుదేవ పరబ్రహ్మంలో లీనమయ్యాడు. ఆ తరువాత దేవయాని కూడా ముక్తిపథాన్ని చేరుకుంది.

పూరుడికి జనమేజయుడు జన్మించాడు. అతడి వంశాను క్రమంలో రైభ్యుడికి జన్మించాడు దుష్యంతుడు. అతడు మహారాజుగా సకల వైభవాలతో వర్ధిల్లాడు. ఒకనాడు అడవికి వేటాడడానికి పోయాడు. వేటాడుతూ, కణ్వమహాముని ఆశ్రమం చేరువలోకి వచ్చాడు. అక్కడ జాతివైరం కల జంతువులన్నీ కలిసిమెలిసి ఆడుకోవడం చూసి ఆశ్చర్యపోయాడు. తన సేవకులను ఆశ్రమం బయటే వుండమని చెప్పి, తాను లోపలి వెళ్లి కణ్వమహామునికి నమస్కారం చేసి వస్తానన్నాడు. లోపలికి వెళ్లి అక్కడ శకుంతలను చూశాడు దుష్యంతుడు. ఆమె మీద మనసుపోయింది అతడికి. ఆమె ముఖకవళికలను బట్టి ఆమె రాచకన్య కావచ్చునన్న నిర్ణయానికి వచ్చాడు దుష్యంతుడు. ఆమె ఎవరని ప్రశ్నించాడు. మేనకా, విశ్వామిత్రులు తనను కన్నవారని, కణ్వమహర్షి పెంచాడని, ఈ అడవిలో తన జన్మ ధన్యమైందా అన్నట్లు ఆయన్ను కలవగలిగానని అన్నది శకుంతల. ఇద్దరూ గాంధర్వ పద్ధతిలో వివాహమాడారు. శకుంతల గర్భం దాల్చిన తరువాత దుష్యంతుడు రాజధానికి చేరుకున్నాడు. కొంతకాలానికి శకుంతల మగబిడ్డకు జన్మనిచ్చింది. కొండకోనల్లో, అడవిలో బిడ్డతో అవస్థలు పడవద్దని, భర్తదగ్గరికి వెళ్లమని కణ్వమహాముని శకుంతలకు చెప్పాడు. సమస్త విద్యల్లో ఆరితేరిన కొడుకును వెంటబెట్టుకుని శకుంతల రాజధానికి వచ్చింది. వచ్చి, దుష్యంతుడు కొలువు తీర్చి వున్న సభామండపంలో ప్రవేశించింది. కుమారుడిని, తనను చూసికూడా రాజు మాట్లాడకపోవడంతో శకుంతల ఆందోళనకు గురైంది. శకుంతల దుష్యంతుడి భార్య అని, ఆమెను అతడు చేపట్టాలని, భరించాలని ఆకాశవాణి మాటలు వినిపించాయప్పుడు. అలా ఆకాశవాణి అన్నందున అతడి పేరు భరతుడు అయింది. దుష్యంతుడు వారిని చేరదీసి, కొంతకాలం రాజ్యం చేసి, పరలోకానికి చేరుకున్నాడు. తరువాత భరతుడు రాజ్యపాలన చేశాడు. మొత్తం 133 అశ్వమేధ యాగాలు చెసి బ్రాహ్మణులకు దక్షిణలు సమర్పించాడు. బలపరాక్రమాలతో, చక్కటి ప్రవర్తనతో, సంపదతో, నాటి రాజులందరికంటే అధికుడై 27 వేల సంవత్సరాలు ఈ భూమిని పాలించాడు. భరతుడు పుత్రుల కొరకు తపిస్తుంటే, బృహస్పతి, ఆయన అన్న భార్య మమత, విడిచి వెళ్లిన భరద్వాజుడు అనే బిడ్డను మరుత్తులు భరతుడికి ఇవ్వడంతో అతడు స్వీకరించి పెంచాడు. అతడి సంతతిలో వాడే రంతిదేవుడు.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)**

# కంద పద్యాల సుమధుర "సుకృతి" శతకం

నూరు పద్యాల రచన కలిగినది శతకం. ప్రస్తుతం 108 వరకు శతక పద్యాలను వివిధ కవులు రాస్తున్నారు. శతకంలో మకుట నియమం ఉంటుంది .పద్యాలు వేటికవే స్వతంత్రంగా ఉంటాయి. ముక్తాలుగా చెప్పవచ్చు. శతకాలు నీతి శతకాలు, భక్తి శతకాలు, వైరాగ్య శతకాలుగా ఉంటాయి . ఇవి విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందిప చేయడానికి, సత్ప్రవర్తనకు మార్గదర్శనం చేస్తాయి .

"కంద పద్యాలు రాసిన వాడే కవి" అంటారు. కందపద్యంలో అనేక ఛందో నియమాలు ఉంటాయి. వాటన్నింటినీ అవపోసన పట్టి ఆ నియమాలకు అనుగుణంగా కంద పద్యం రాయడం అనేది కవులకు "కత్తి మీద సాము" లాంటిది. వర్ధమాన కవి నల్ల అశోక్ తెలుగు బాషా పండితుడుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హవేళీ ఘనపూర్, మెదక్ జిల్లా యందు విధులు నిర్వహిస్తున్నారు. కంద పద్యాలను అవలీలగా రచిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకతను సంపాదించుకున్నారు అశోక్ గారు. తాను చెప్పదలుచుకున్న విషయాన్ని సూటిగా చక్కటి దుష్టాంతాలతో "సుకృతి" అనే మకుటంతో 108 పద్యాలను రాశారు. ప్రతి ఒక్క పద్యంలో చక్కటి విలువలతో కూడి, నైతిక విలువలను తెలియ జెప్పే ప్రయత్నం చేశారు కవి గారు.

తన తొలి రచనను ప్రచురిస్తున్న నల్ల అశోక్ గారు కందపద్యంలో గణనాథాన్ని ప్రార్థిస్తూ శతకాన్ని మొదలుపెట్టాడు . పద్య సంపదను తనకు నిరంతరంగా




ఇవ్వమని వేడుకున్నాడు.

**కం: గణనాథా నీకెప్పుడు**
**ప్రణమిల్లుడు విఘ్నరాజ పార్వతి తనయ**
**గణనీయ పద్య సంపద**
**గుణముగ నిరతమ్మొసగుము గొప్పగ సుకృతి**

తన వాదన తప్పని తెలిసిన కూడా నరుడు ఏ మాత్రం తగ్గకుండా వినని వెట్టి గాథ వినిపిస్తాడని 09వ పద్యంలో కవి వివరించాడు.

**కం: తన వాదన సరికాదని / తనకెప్పుడు తెలిసియున్న తగ్గక తానున్ / తన గెలుపే కోరి నరుడు / వినిపించును వినని గాథ వెట్టిగా సుకృతి**

కలియుగంలో విలువలు వెల వెల బోయాయని తన ఆవేశాన్ని 17వ పద్యంలో తెలియచెప్పాడు.

**కం: విలువలు వెలవెలబోయెను కలియుగమున మోసమంత కల్లలునంతన్ బలియగుటే ప్రతి భూమిని / నలినాక్షుడు బ్రోవకున్న నరకము సుకృతీ**

చెప్పుడు మాటలు చేటును కలిగిస్తాయని 30వ పద్యంలో కవి ఆక్రోశించాడు

**.కం: అప్పటికప్పుడు పుట్టిన / చెప్పుడు మాటలు వినినను చేటేమనకున్**
**గొప్పల కొరకే మనుజులు చెప్పుట / మానరు ధరణిని చిరముగా సుకృతీ**

తన కోపమే తన తనువును బలహీనము చేస్తుందంటాడు 87వ పద్యములో

**కం: తన కోపమే తనదగు తను. వును బలహీనముగ చేయు పూర్తిగ నెపుడున్ తన సహనమే ధన సంపద / తన యోర్పే కీర్తి పెంచు దండిగా సుకృతీ**

106 వ పద్యంలో పుస్తక ప్రాధాన్యతను చక్కటి కందంలో చిక్కగా కవి నల్ల అశోక్ గారు వివరించారు.

**కం: పుస్తకమిచ్చు జ్ఞానము / పుస్తకము మనుజుల పుణ్యపురుషుల జేయున్ పుస్తకము జీవితమిడును/ పుస్తకము పథమును జూపు పుడమికి సుకృతీ**

ఈ పుస్తకములోని ప్రతి పద్యం ఒక చక్కటి సందేశాన్ని, లోకం పోకడను తెలియజెప్పే ప్రయత్నం చేశారు నల్ల అశోక్ గారు. తొలి ప్రయత్నం లోనే కవిగా విజయం సాధించాడు అనడంలో ఎంత మాత్రం సందేహం లేదు. ఈ సుకృతి శతకంలోని ప్రతి పద్యం విద్యార్థులు కంఠస్థం చేసే విధంగా సరళమైనటువంటి పదాలతో వివరించాడుకవి గారు. తను రాసిన కంద పద్యాలకు సుకృతి అనే మకుటాన్ని పెట్టడం వెనక నిగూఢార్థం ఉంది. ఈ పుస్తక ముఖచిత్రం అందంగా ఉంది . మొత్తం పేజీల సంఖ్య 44. పుస్తకం ధర 50 రూపాయలు. ఇలాంటి చక్కటి శతక పద్యాలు మరెన్నో యువకవి కలం నుండి జాలు వారాలని కోరుకుంటూ ,వర్ధమాన కవి నల్ల అశోక్ గారిని అభినందిస్తూ, ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేద్దాం

**పుస్తక ప్రతులకు: నల్ల అశోక్ , వెల్కటూరు , సిద్ధిపేట జిల్లా , చరవాణి: 8008385335**

**పుస్తక సమీక్షకులు: యాడవరం చంద్రకాంత్ గౌడ్ చరవాణి: 9441762105**

# బక్రి చెప్యాల కథలన్నీ రసగుల్లలే..

అమ్మ అంటే కథలు అంటే ఇష్టపడని వారు ఎవరూ ఉండరు. ముఖ్యంగా పిల్లలు బాగా ఇష్టపడతారు. అమ్మమ్మ, నాయనమ్మ, తాతయ్యలు చెప్పే కథలంటే చెవి కోసుకుంటారు. కానీ ఇప్పుడు కాలం మారింది. మనుషులు మారారు. కథలు చెప్పే దిక్కే లేదు. ఎవరి బిజీ వారిదే. కథలు చెబుదామన్నా వినేవారు కరువు. కథలు వినకపోవడం కానీ, చదవకపోవడం గాని మనిషి జీవితానికి చాలా నష్టం కలుగుతుంది. కథలు సంపూర్ణ, సమగ్ర వికాసానికి దోహద పడతాయి. కథలు చెబుతుంటే తిండి తినాలానే సోయి కూడా ఉండదు. మరి అంత ప్రయోజనాలు ఉన్న కథలకు రోజురోజుకీ ప్రాధాన్యత తగ్గుతుందని చెప్పలేం కానీ, ఎక్కడో ఒకచోట ఆసక్తి ఉన్న ఉపాధ్యాయులు, రచయితలు పిల్లల దరిచేరు-స్తూనే ఉన్నారు. కథలకు కరువు లేదు. కుప్పలు తెప్పలుగా కళ్లెదుట కనబడుతూనే ఉన్నవి. తెలుగు నేలంతా బాలల అక్షర సేద్యం సాగుతోంది. తెలంగాణ పుడమంతా పిల్లల పుస్తకంగా మాగాణమై పండుతోంది. ఎందరో బాల సాహితీవేత్తలు సమయాన్ని, ధనాన్ని, అనుభవాన్ని వెచ్చించి బాల సాహిత్యం సేద్యం చేస్తున్నారు. ఇవాళ పిల్లల కోసం పెద్దలే కాదు, పిల్లల కోసం పిల్లల కథలు పిల్లలే రాయడం గొప్ప పరిణామం. ఇది అహల్లాద సమాజానికి సంకేతం అని చెప్పవచ్చు. సమాజం నడవడికను కథలు మారుస్తాయనడంలో ఏ మాత్రం సందేహం లేదు. కాకుంటే కథలు రాసే విధానము , దానివల్ల కలిగే ప్రయోజనాలను విడమర్చి చెప్పగలగాలి. కథల పట్ల విద్యార్థులు ఆసక్తి పెంచాలి. అప్పుడు కథలు చదవడం కాదు తామే స్వయంగా రాసే విధంగా పిల్లలు ఎదుగుతారు. ఇటువంటి సుహృద్భావ వాతావరణం నుంచి పుట్టుకొచ్చిందే " బక్రి చెప్యాల బాదుషాలు ".




ప్రముఖ బాలసాహితీవేత్త, తెలుగు భాషోపాధ్యాయులు సిద్దిపేటకు చెందిన ఊరుకోలు లక్ష్మయ్య బక్రీ చెప్యాల బాదుషాలు అనే పేరుతో తన సంపాదకత్వంలో పిల్లలు రాసిన కథలు బడి పిల్లల సంపుటి తీసుకొచ్చారు. ఈ పుస్తకం చూడగానే ముఖచిత్రం బహు ఆకర్షణగా ఉంది. పుస్తకం లోపల 40 కథలు జోడించారు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులు రాసిన చిన్న చిన్న కథలు ఈ పుస్తకంలో చోటు చేసుకున్నాయి. అలతి అలతి పదాలతో సులువుగా అర్థం అయ్యే రీతిలో బడి భాషలోనే కాకుండా ఇంటి భాషలో కథ రాయడం ఆనందించదగ్గ విషయం. మొదటి కథ పాశ్చాతాపం నుండి చివరి కథ తాతకు సాయం వరకు ప్రతి కథ ఆసక్తిగా చదువుచుంటే ఇంకా చదవాలి అనిపించే విధంగా ఉన్నాయి. ఇందులో కథలన్నీ పేజీలకు పేజీలే కాకుండా ప్రతి కథ కూడా ఒక పేజీకి పరిమితమయ్యే విధంగా నాలుగైదు నిమిషాలలో చదివే విధంగా ఉండడం మంచి పరిణామం. ఎందుకంటే కథలు పెద్దగా ఉంటే చదవడం ఆసక్తి ఉండదు. కానీ సంపాదకులు వర్కోలు లక్ష్మయ్య తగిన సూచనలతో పొట్టి పొట్టి కథలు విద్యార్థులతో రాయించడం జరిగింది. బహుశా నాకు తెలిసి వేమన పద్యాలు లెక్క నాలుకల మీద తెలియాడే కథలుగా ఉన్నవి ఇందులో. ప్రతి కథకు సంబంధించిన బొమ్మ, రాసిన విద్యార్థి ఫోటో అమర్చడం మంచి విషయం. ఎందుకంటే విద్యార్థుల దరికి చేరినప్పుడు తాను రాసిన కథను, తన బొమ్మను చూసి మురిసిపోతారు.

ఈ బడి పిల్లల కథల సంపుటిలో దాదాపు 31 మంది విద్యార్థులు రాయడం జరిగింది. ప్రతి కథలో నైతిక విలువలు ఆధ్యాత్మిక విలువలు పర్యావరణం సంబంధించిన విలువలు మొదలైన భావాలకు సంబంధించినవే కాకుండా, ఇందులోని చాలా కథలు విద్యార్థులు రాయగా వివిధ పత్రికలు ముద్రితమైనవే. వారు చూసిన, వారి చుట్టూ కనబడే పరిసరాలలో ఉన్న చెట్లు, గుట్టలు, పూలు, పండ్లు, జంతువులు, పక్షులు, ఊర్లను కథా వస్తువులుగా తీసుకొని కథలుగా ఊహాజనితంగా మలిచారు. అమ్మ మాట, నాలుగో బెంచి, అందరూ గొప్పే,ఆటల సారు, సూర్యరశ్మి, కొంగల బెడద, రైతే అన్నదాత మొదలైన కథలలో వున్న వస్తువులను పరిశీలిస్తే నిత్యం వాళ్ళ చుట్టూ ఉన్నవే. ఇందులోని కథలన్నీ మంచి సందేశం ఉన్న కథలే. చాలా వరకు కథలు కల్పితాలుగా ఉంటాయి. కానీ ఇందులో ఉన్న బాలల కథలు వాస్తవానికి దగ్గరగా ఉన్నాయి. ఇందులో ఉన్న కథలన్నింటినీ ఒక బాల సాహితీవేత్తగా దాదాపుగా చదివాను. ప్రతి కథలో %బ% విలువైన అంశాల్లే కాదు, తింటుంటే నోరూరించే బాదుషాల లెక్క తీయని కమ్మని కథలను పిల్లలే రాసి అందించడం సమాజం మార్పుకు సంకేతం. ఇటువంటి కథలు మరిన్ని పాఠశాలల నుండి మరిన్ని కథలు రాయాలి. రావాలి. పుస్తకాల రూపంలో ముద్రించబడాలి. పిల్లలకు చేరువ కావాలి. పిల్లలు ఎదగాలి. పిల్లలతో పాటు మనం కూడా వారి స్థాయికి ఎదిగి రాయాలి. నేటి బాల రచయితలందరూ భవిష్యత్తులో సాహితీవేత్తలుగా కావాలని, ఉన్నతంగా ఎదగాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నాను. భవిష్యత్తులో మరిన్ని కథలు రాసే విధంగా విద్యార్థులను ప్రోత్సహించాలని రచయితను కోరుతూ పుస్తక రూపంలో జీవం పోసి చిన్నారుల అక్షరాలకు రూపమిచ్చి ఎంతో కృషిచేసి బాలలు రాసిన కథలను వడబోసి సమాజానికి అందించిన సంపాదకులు వరుకోలు లక్ష్మయ్యకు హృదయపూర్వక అభినందనలు.

**- కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి**
**9441561655**

# పుస్తకాల తోటలో (52)

**డా: అమ్మిన @ 77298 83223**




తెలుగు బాలసాహిత్యం వికాస పథంలో పయనిస్తూ బాలల కోసం బాలల చేత వ్రాయబడుతున్న బంగారు కాలం ఇది,ఇందులో అధ్యాపక శ్రేణి కృషి అగ్ర భాగాన నిలుస్తుంది, అందులో భాగంగానే నల్లగొండ ముద్దుబిడ్డ, ఖమ్మం కోడలు, సహృదయ సృజన కారిణి, వురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు తెలుగు బోధకమణి శ్రీమతి వురిమళ్ల సునంద గారు అచ్చంగా బాలసాహిత్యం కోసం చేస్తున్న కృషి, ప్రయోగాలు, అందరికీ ఆదర్శనీయం. అందులో భాగంగానే పిల్లల్లో పఠనాసక్తి పెంచడమే లక్ష్యంగా జాతీయస్థాయిలో పుస్తక సమీక్షల పోటీ తమ సంస్థ ద్వారా నిర్వహించారు,200 సమీక్షలు పోటీ కోసం రాగా స్థాయి పరంగా బహుమతులు పంచి ఊరుకోకుండా తెలుగు బాల సాహిత్యపు భావితరానికి ఈ కృషిని భద్రపరిచే పనిలో భాగంగా మేలైన 34 సమీక్షలను ఎంపిక చేసి "సమీక్షల సమాహారం" పేరున చక్కని పుస్తకం ప్రచురించారు.

ఇకపోతే ఈ సమీక్షలు రాసిన వారంతా ఉన్నత పాఠశాలల విద్యార్థులే ..! కాని ఈ సమీక్షలు చదువుతుంటే విద్యార్థుల్లో నేటికీ ఉన్న పఠనాసక్తి అర్థం అవుతుంది, ప్రారంభంలో పుస్తక సంపాదకులు సునంద గారు సమీక్ష లక్షణాలు గురించిన చక్కని వివరణ అందించారు, వర్ధమాన సమీక్షా రచయితలందరికీ ఇది చాలా ఉపయోగంగా ఉంది. ఇందులో చిన్నారులు సమీక్ష కోసం బాలల కథల పుస్తకాలే కాక కవితా సంపుటాలు, గేయాలు, వ్యాసాలు, విడి రచనలు, వంటి ప్రౌఢ సాహితీ రచనలు కూడా ఎంపిక చేసుకున్నారు, ఎక్కువగా తమ తమ గురువులు వ్రాసిన రచనలను సమీక్షల కోసం ఎంపిక చేసుకోగా... సిద్ధాంతపు సాత్విక్, రాయల స్రవంతి, హర్షిత, మన్విత శ్రీ, మొదలైన వారు రచయితలు తెలవకుండా కేవలం రచనల పట్ల గల అభిమానంతో ఎంపికలు చేసుకుని తమ తమ ప్రతిభాయుత అభిప్రాయాలు సమీక్షల రూపంలో ఆవిష్కరించారు.

వాస్తవంగా ఈ పాఠశాల స్థాయి వయసు పిల్లల్లో రచనలు చదివి ఆస్వాదించి ఆనందించే తత్వం ఉంటుంది అనుకుంటాం, కానీ.... కొందరు పిల్లలు తమదైన ఆధునిక జ్ఞాపకశక్తి అనబడే "సూపర్ మెమొరీ పవర్" తో ఆయా రచనలు చదివిన తర్వాత తమకు అనిపించిన భావాలను అక్షర బద్ధం చేయడం నిజంగా ఒక సాహసమే, దీనికి ప్రేరణ అవకాశం కల్పించిన నిర్వాహకులు శతదా అభినందనీయులు.

ఈ సమీక్షల్లోని గుణదోషాల రంధ్రాన్వేషణలు కాస్త పక్కన పెట్టి విద్యార్థుల్లోని వ్రాయాలనే తపనను అభినందించాలి, "తెలంగాణ ఆణిముత్యాలు" వ్యాస సంపుటిలోని "క్రమంగా వెల్లి విరిసిన చైతన్యం" అనే ఒక్క వ్యాసం ఎంచు కున్న ఆర్. స్రవంతి చేసిన విశ్లేషణా సమీక్ష పెద్దలను సైతం ఆలోచింపజేస్తుంది.

ఈ సమీక్షలు చేసిన చిన్నారుల వాక్య నిర్మాణం భాషా నైపుణ్యం చక్కగా ఉండి వారి వారి భావి సాహితీ ఉన్నత శిఖరాలు ఇప్పుడే కళ్ళముందు సాక్షాత్కరిస్తున్నాయి, "మౌనసాక్షి" కథా సమీక్షలో వర్షిత అన్న.."ఒక్కొక్క కథ కొన్ని వేల ఆలోచనలు రేకెత్తిస్తూ ముందుకు సాగుతుంది.." లాంటి వాక్యాలు ఉదాహరణగా చెప్పవచ్చు,

ఈ చిన్నారి సమీక్షకులు కొందరు తాము చదివిన రచనలను విశ్లేషించాలి అనే ఆత్రుతతో పుస్తక రచయితల పేర్లు మర్చిపోయిన తమ అనుభూతులు ఆశాంతం ఆవిష్కరించే ప్రయత్నం చేశారు

"నిడివి నిబంధనలు" లేకపోవడం విద్యార్థుల భావవ్యక్తీకరణకు మరింత స్వేచ్ఛను కలిగించింది,

ఈ సమీక్షల సమాహారం ద్వారా పిల్లల్లోని ఆలోచన ధోరణి ఎలా ఆవిష్కరించాలో అర్థం కావడమే కాక, పిల్లలు సైతం తమ గురువుల సాయంతో ప్రౌఢ సాహిత్యం చదువుతున్నారు చదవగలరు అనే మంచి విషయం ఆవిష్కరణ అయింది, సాహితీ వికాసానికి అత్యవసరమైన సమీక్ష ప్రక్రియలు పరిణితి చెందాలి అనుకునే వారందరూ విధిగా చదవాల్సిన మంచి పుస్తకాల్లో ఇది ఒకటి అనడంలో అతిశయం లేదు.

**సమీక్షల సమాహారం (సమీక్షల సంకలనం) పేజీలు: 56, వెల:80/-రూ, ప్రతులకు: భోగోజు ఉపేందర్ రావు - ఖమ్మం, సెల్:94947 73969.**

## నారుమళ్లు సొగసులు..!!

నేలపై చూడ ముచ్చటైన దృశ్య రూపం
రైతన్న అలికిన అద్భుత సేద్యపు కావ్యం
నారుమళ్ళతో పరుచుకున్న పరువపు సొగసు
నింగి నుంచి చూస్తే కనిపించే భూలోకపు స్వర్గం...

పచ్చని పల్లెకు చుట్టిన బంగారపు వడ్డాణంలా
పసిడి నవ్వుల లేత పాదపు మువ్వల
వరుణుడికి పరవశించి నేలమ్మ మురిసి పోయి
ముత్యపు రాసులను మురిపెముగా అందించే..

ప్రకృతి సొగసుల్లో సప్తవర్ణాలు పూసినట్టు
ఇంద్రధనస్సు వచ్చి నేలపై వాలినట్లు
చిత్రకళ నైపుణ్యంతో మేఘము అలికి నట్లు
పచ్చల పతాకం నేలపై ఎగిరేసినట్లుగా ఉంది..

తాటి చెట్ల వనము ఆకాశానికి పోటు వేసినట్లు
మబ్బులను క్రిందకు దించేందుకు వేసిన నిచ్చెనలా
భూమి ఆకాశాన్ని ఏకము చేసే వర్షపు ధారలకు
నింగి నుంచి పంపిన కబురుగా నిలిచాను..

కోటి ఆశలను భూముల్లో నిక్షిప్తం చేసిన రైతన్న



పవిత్రమైన మట్టి తనువంతా పులుముకొని
నేలమ్మను నీటితో స్నానం చేయించి అలంకరించే
ఆరుగాలాల కష్టాన్ని శ్రమ బిందువులతో తూచే..

పురుడోసుకున్న నేలగర్భం పునీతమయ్యే
నమ్ముకున్న రైతన్నే కష్టాల నరకపు ద్వారాలు తెరిచే
పసిడిని పిండిన చేతులకు అప్పులు మాత్రం నిలిచే
ఆగర్భ దరిద్రుడిలా నిత్యం ఆశతో బ్రతుకుతున్నాడు..

**కొప్పుల ప్రసాద్**
**9885066235**

## నువ్వొస్తావు



నువ్వొస్తావు
వస్తూనే,
దిగులు కళ్ళను
కొంగుతో తుడిచి
కోలాహలాన్ని నింపుతావు
గది నిండా కాళ్లు చాపి,
కదలిక మరిచిన కాలాన్ని
ఊడ్చి ఖగోళం లోకి విసిరేస్తావు.
మూసి ఉన్న కిటికీలు తెరిచి
బోసిపోయిన గోడల నిండా
వెన్నెల వెల్ల ను పూయిస్తావు
వసంత రాగాల్ని పరిచి
నిశ్శబ్దపు మరకల్ని తుడిచేస్తావు
మైమరిచి చూస్తుండగానే,
విడిచి వెళ్తావు
నను నలుపుతెలుపుల
చిత్తరువును చేసి
ఏకాకి మేకు కి వేలాడదీసి.

**డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.**
**9440836931.**

## సాగర తీరం



నీటిపై తేలియాడుతున్నపుడు
కలల సౌమ్యాలు
అలల గాలికి ముసురుకుంటాయి
సాగరం
సత్యంలోని తపనను
అన్వేషణ లో శక్తినీ
తనువంతా ఆవహిస్తుంది
నీలి జలాల లోతుల్లోంచి
తన గుండె లయను వినిపిస్తూ
మృదువైన గర్జనను
ముత్యాలనూ ప్రకటిస్తుంది
సూర్యలంక బీచ్
వేకువను ముద్దాడే
తెల్లని పావురం .
ఒడ్డున నడిచే పాదాల్ని
పొగమంచు చీరతో
చుట్టుకున్న తీరం
మెత్తని తన దోసిలిలో
పట్టుకుంటుంది
సూర్యుని తొలి కిరణం

**మందాది గోపీనాథ్**
**బ9885045344**

## మధుర జ్ఞాపకాలు

తనతో గడిపిన క్షణాలని
జ్ఞాపకాలుగా%ఔ.
%హృదయపు అంతరంగాల్లో%ఔ.
%పదిలంగా దాచుకున్నాను
తవ్వేకొద్దీ కొద్దీ
బయటకొస్తూనే ఉన్నాయ్%ఔ
%ఒక్కో జ్ఞాపకం
ఒక్కో మధుర స్వప్నం
తను గుర్చుకొచ్చినప్పుడల్లా
తడి ఆరని కన్నీళ్ళతో
మనసుని మెళివేస్తూ %ఔ



%నా హృదయాన్ని తడి చేస్తూనే ఉన్నాయ్%ఔ.
**%- కోనేటి నరేష్, 8499847863.**

## చేయి కలపరా



చేయి చేయి కలపరా భారతీయుడా
కలిసి నడిచి సాగుతూ ప్రగతి పొందరా
//చేయి//
1. ఆదిమానవుడికి కులమంటె తెలుసునా?
ఆరంభపు మనిషికీ మతమన్నది యున్నదా?
మనిషి పుట్టించిన మంచి మార్గమేరా
మతమూ
మనిషి పుట్టించిన వృత్తి జీవనమేరా
కులమూ // చేయి//
2. కులమతాల కుమ్ములాటలెందుకు
హిందూ ముస్లీం బాయిబాయనవెందుకు
ఉన్న చిన్న జీవితాన పగా
ప్రతీకారమెందుకు
అందరిలో రక్తపు రంగొక్కటని
తెలియవెందుకు //చేయి//
3. కులంలేని కాకి జాతి కలిసి మెలిసి
జీవించు
మతమెరుగని మార్జాలం మనందరిల్లు తిరుగు
జంతు జాలానికి లేని కులమతాలు
మనకెందుకు
ఉదయించే సూర్యుడందరి కొక్కటని
తెలియవెందుకు //చేయి//
4. గాలి కులం చూసి విసురుతున్నాదా?
వర్షం మతం చూసి కురుస్తున్నదా?
ప్రకృతి చూపని భేదం మనకెందుకు
హిందూ ముస్లిం ఒక్కటై చరితను
సృష్టించవెందుకు //చేయి//

**ఆవుల చక్రపాణి యాదవ్**
**9963350973**

## "ముసుగు"



ఏకాంతంలో ఎలా ఉన్నా,
అది దాటొచ్చినప్పుడల్లా,
ముఖానికి ముసుగు తొడుక్కోవాలి.
నిజాలు మాట్లాడే నాలుకను
మౌనంగా మార్చుకోవాలి
నడిచే ప్రతి దారి మీద
నాటకమంటూ సాగిపోవాలి.
తరచూ మన లోపల పోరాటం సాగినా,
బయట ఒక్క చిరునవ్వే చాలు -
"బాగున్నా" అన్న తప్పుడు మాటలతో
బాధల్ని మోసుకెళ్లాల్సిందే.
ఎవ్వరూ అడగని ప్రశ్నలకు
ప్రతి రోజు మనమే సమాధానాలవుతాం.
మనస్సు లేని మాటలు మాట్లాడుతూ,
మనసున్న జీవితం కోల్పోతాం.

**- బాలాజీ పోతుల- 8179283830**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# గూగుల్ పిక్సెల్ ఫోల్డ్ స్మార్ట్‌ఫోన్‌పై అతి భారీ డిస్కౌంట్



గూగుల్ తన నెక్స్ట్ జనరేషన్ ఫోల్డెబుల్ ఫోన్ పిక్సెల్ 10 ప్రో ఫోల్డ్‌ని భారత మార్కెట్‌లో ఆగస్ట్ 21, 2025న విడుదల చేయనుంది. ఈ లాంచ్‌కు కొద్ది రోజుల ముందు, గూగుల్ గత ఏడాది విడుదల చేసిన పిక్సెల్ 9 ప్రో ఫోల్డ్ 5జీ మొబైల్‌పై ఫ్లిప్‌కార్ట్ భారీ డిస్కౌంట్‌ని ప్రకటించింది. దీనితో ఇప్పుడు ఈ ఫోల్డెబుల్ ఫోన్‌ను చాలా తక్కువ ధరకు కొనుగోలు చేయవచ్చు. ప్రస్తుతం ఫ్లిప్‌కార్ట్‌లో జరుగుతున్న 'ఫ్రీడమ్ సేల్'లో భాగంగా ఈ డిస్కౌంట్, ఆకర్షణీయమైన బ్యాంక్ ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి. ఈ ఆఫర్‌తో ఈ ఫోల్డెబుల్ స్మార్ట్‌ఫోన్‌ను రూ.1,30,000 లోపే కొనుగోలు చేయవచ్చు. ఫ్లిప్‌కార్ట్‌లో గూగుల్ పిక్సెల్ 9 ప్రో ఫోల్డ్ 5జీ మొబైల్ ధర తగ్గింపు.16జీబీ ర్యామ్, 256జీబీ ఇంటర్నల్ స్టోరేజ్ వేరియంట్ అయిన గూగుల్ పిక్సెల్ 9 ప్రో ఫోల్డ్ 5జీ అసలు ధర రూ. 1,72,999. అయితే, ఫ్లిప్‌కార్ట్ ఫ్రీడమ్ సేల్‌లో భాగంగా ఈ ఫోన్ కేవలం రూ. 1,29,999కి లభిస్తోంది. దీనితో కొనుగోలుదారులకు ఏకంగా రూ. 43,000 తగ్గింపు లభిస్తోంది. రాబోయే పిక్సెల్ 10 ప్రో ఫోల్డ్ లాంచ్‌కు కొద్ది రోజుల ముందు ఈ భారీ డిస్కౌంట్ అందుబాటులోకి రావడం విశేషం.డిస్కౌంట్‌తో పాటు ఈ స్మార్ట్‌ఫోన్ ధరను మరింత తగ్గించడానికి ఫ్లిప్‌కార్ట్ అదనపు బ్యాంక్ ఆఫర్లను కూడా అందిస్తోంది! ఫ్లిప్‌కార్ట్ యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్‌తో కొనుగోలు చేస్తే 5శాతం క్యాష్‌బ్యాక్ పొందవచ్చు (ప్రతి మూడు నెలలకోసారి గరిష్ఠంగా రూ. 4,000). హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ ఈఎంఐ లావాదేవీలపై రూ. 10,000 తగ్గింపు కూడా లభిస్తుంది. ఇక, ఎక్స్ఛేంజ్ ఆఫర్‌లో ఎంచుకున్న మోడళ్లకు రూ. 87,150 వరకు తగ్గింపుతో పాటు రూ. 5,000 అదనపు ఎక్స్ఛేంజ్ బోనస్ కూడా పొందవచ్చు.పిక్సెల్ 10 ప్రో ఫోల్డ్, పిక్సెల్ 9 ప్రో ఫోల్డ్ దాదాపు ఒకే డిజైన్‌ను కలిగి ఉండే అవకాశం ఉంది. అయితే కొత్త తరం మోడల్ ఫోల్డ్ చేసినప్పుడు 10.8ఎంఎం మందంతో కాస్త లావుగా ఉండే అవకాశం ఉంది.అయితే కొత్త తరం మోడల్ ఫోల్డ్ చేసినప్పుడు 10.8ఎంఎం మందంతో కాస్త లావుగా ఉండే అవకాశం ఉంది. పిక్సెల్ 9 ప్రో ఫోల్డ్ ఐపీఎక్స్8 రేటింగ్‌ను అందిస్తుండగా, పిక్సెల్ 10 ప్రో ఫోల్డ్ వాటర్ ప్రొటెక్షన్ కోసం ఐపీ68 రేటింగ్‌తో రావచ్చు.

## హిమ్స్ఆర్‌కు ఆత్మనిర్ణయ హక్కు తిరిగి చెల్లింపు



అర్బిట్రేషన్ ధర్మాసనం ఇటీవల జారీ చేసిన ఉత్తర్వుతో హిమ్స్ఆర్‌కు పూర్తి స్వతంత్రత మరియు పరిపాలనా హక్కులు తిరిగి చెల్లించబడ్డాయి. జామియా హమ్దర్ద్ అక్రమంగా సంబంధాన్ని రద్దు చేసిన అంశంలో ఈ ఉత్తర్వు తుదిపరిష్కారంగా నిలిచింది. దీని ద్వారా 2025%-%26 విద్యా సంవత్సరానికి ఎంబీబీఎస్ మరియు పీజీ సీట్ల పునరుద్ధరణకు మార్గం సుగమమైంది. విద్యార్థుల హక్కులను కాపాడుతూ, ఎలాంటి ఆర్థిక లేదా నిబంధనల ఉల్లంఘన లేదని ధర్మాసనం స్పష్టంచేసింది.

ఈ వివాదం 2025 జూన్‌లో మొదలై, జామియా హమ్దర్ద్ పరిపాలన ఉత్తర్వులతో పాటు, కొందరు ఆరోపణలు కూడా చేసారు. కానీ అవి నిరాధారమైనవని, 2019%-%21 మధ్య జరిగిన కుటుంబ వ్యవస్థాపన మార్పుల నేపథ్యంలోనే జరిగినవి అని తేలింది. హిమ్స్ఆర్ ఎప్పటినుంచి ప్రైస్‌వాటర్‌హౌస్‌కూపర్స్ పర్యవేక్షణలో నిర్వహణలో ఉంది, అన్ని నిబంధనలను పాటిస్తూ మానదండంగా నడుస్తోంది.

ధర్మాసనం తుది ఉత్తర్వులో, జూలై 3, 2021 నాటి బోర్డు తీర్మానాన్ని చెల్లుబట్టింది, దీని ప్రకారం హిమ్స్ఆర్‌ను పూర్తిగా హమ్దర్ద్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధీనంలోకి ఇచ్చారు. విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సీట్ల పునరుద్ధరణకు ఆదేశించారు. దీనివల్ల నీట్ కౌన్సిలింగ్ ప్రక్రియ నిరాటంకంగా కొనసాగనుంది.

## బెస్ట్ స్మార్ట్ టీవీలపై బంపర్ ఆఫర్

### తక్కువ ధరలోనే సోనీ, శాంసంగ్ టీవీలు మీ సొంతం !



మీరు బడ్జెట్ ధరలో టీవీ కొనేందుకు చూస్తున్నారా? మీ కోసం బ్రాండెడ్ కంపెనీల టీవీలు వెయిట్ చేస్తున్నాయి. తక్కువ ధరలో సోనీ, శాంసంగ్ టీవీలను కొనుగోలు చేయవచ్చు.

బ్యాంక్ ఆఫర్లతో మరింత తక్కువ ధరకే టీవీను సొంతం చేసుకోవచ్చు. శాంసంగ్, సోనీకి చెందిన ఈ టీవీలు అద్భుతమైన డిస్ ప్లేలతో వస్తున్నాయి. ఈ టీవీల్లో మంచి సౌండ్ కూడా లభిస్తుంది. అమెజాన్ ఇండియాలో అనేక ఆఫర్లతో ఈ టీవీలను కొనుగోలు చేయవచ్చు. టీవీలో ఎక్స్ఛేంజ్ బోనస్ కూడా ఇస్తున్నారు. ఎక్స్ఛేంజ్ ఆఫర్లో లభించే డిస్కౌంట్ మీ పాత టీవీ, బ్రాండ్, కంపెనీ ఎక్స్ఛేంజ్ పాలసీ పరిస్థితిపై ఆధారపడి ఉంటుందని గుర్తుంచుకోండి.

**శాంసంగ్(32 అంగుళాలు)**

శాంసంగ్ 80 సెంమీ (32 అంగుళాలు) హెచ్‌డీ స్మార్ట్ ఎల్‌ఈడీ టీవీ UA32H4550FUXXL. ఈ శాంసంగ్ టీవీ ధర అమెజాన్ ఇండియాలో రూ.11,990. రూ.750 ఫ్లాట్ డిస్కౌంట్ కూడా ఇస్తున్నారు. ఈ డిస్కౌంట్‌తో కేవలం రూ.11,240కే ఈ టీవీ మీ సొంతం. రూ.599 వరకు క్యాష్ బ్యాక్ పొందొచ్చు. 32 అంగుళాల టీవీపై రూ.2670 వరకు ఎక్స్ఛేంజ్ బోనస్ అందిస్తోంది. ఫీచర్ల విషయానికొస్తే ఈ టీవీలో మీరు 50 హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్‌తో హెచ్‌డీ డిస్‌ప్లే పొందుతారు. టీవీ సౌండ్ అవుట్ పుట్ 20 వాట్స్. కంపెనీ క్యూ-సింఫనీ సౌండ్ సపోర్ట్ కూడా అందిస్తోంది.

**శాంసంగ్(43 అంగుళాలు)**

శాంసంగ్ 108 సెంమీ(43 అంగుళాలు) ఎఫ్‌హెచ్‌డీ స్మార్ట్ ఎల్‌ఈడీ టీవీ UA43F5550FUXXL. ఈ శాంసంగ్ టీవీ ధర రూ.23,990. టీవీపై రూ.750 ఫ్లాట్ డిస్కౌంట్ ఇస్తున్నారు.

రూ.1199 వరకు క్యాష్ బ్యాక్‌ను కంపెనీ అందిస్తోంది. రూ.2670 వరకు ఎక్స్ఛేంజ్ ఆఫర్ పొందొచ్చు. 50 హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్‌తో ఫుల్ హెచ్‌డీ డిస్‌ప్లేను కంపెనీ అందిస్తోంది. బలమైన సౌండ్ కోసం క్యూ-సింఫనీతో 20 వాట్ల సౌండ్ అవుట్ పుట్ ను టీవీ ఇస్తోంది.

**సోనీ బ్రావియా**

సోనీ బ్రావియా 80 సెంమీ (32 అంగుళాలు) హెచ్‌డీ రెడీ స్మార్ట్ ఎల్‌ఈడీ గూగుల్ టీవీ కెడి -32 డబ్ల్యూ 825 (బ్లాక్). ఈ సోనీ టీవీ అమెజాన్ ఇండియాలో రూ.2499 ధర ట్యాగ్‌తో జాబితా అయింది. ఈ టీవీపై రూ.750 ఫ్లాట్ డిస్కౌంట్ లభిస్తుంది.

రూ.1249 వరకు క్యాష్ బ్యాక్, రూ.2670 వరకు ఎక్స్ఛేంజ్ బోనస్ లభిస్తాయి. ఫీచర్ల విషయానికొస్తే, టీవీలో 60 హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్‌తో హెచ్‌డీ రెడీ డిస్‌ప్లే లభిస్తుంది. టీవీలో డాల్బీ ఆడియోతో 20 వాట్ల సౌండ్ అవుట్‌పుట్ కూడా లభిస్తుంది.

## దీపావళికి డబుల్ ధమాకా..

### కార్లు, బైకులపై భారీగా తగ్గనున్న జి ఎస్ టి పన్ను రేట్లు-వాహనదారులకు ప్రధాని మోడీ తీపికబురు-కొత్త జిఎస్ టి విధానాన్ని తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం ఏర్పాట్లు



న్యూఢిల్లీ : కార్లు, ద్విచక్ర వాహనాల కొనుగోలుదారులకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. త్వరలోనే ఈ వాహనాలకు సంబంధించిన పన్నుల విధానంలో ఉపశమనం కల్పించాలని యోచిస్తోంది. పన్ను రేట్లలో వ్యత్యాసాలను సృష్టించే కొత్త జిఎస్ టి విధానాన్ని తీసుకురావాలని భావిస్తోంది. ప్రస్తుతం చిన్న కార్లకు 28 శాతం జిఎస్ టి తో పాటు 1 నుంచి 3 శాతం చిన్న సెస్సు రేట్లను వసూలు చేస్తుంది. అదే విధంగా ఎస్‌యువి వాహనాలకు జిఎస్ టి , సెస్సు రేట్లతో సహా 50 శాతం వరకు పన్ను చెల్లించవల్సి వస్తుంది.అయితే కార్లు, ద్విచక్ర వాహనాలపై జిఎస్ టి రేట్లను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఈ మేరకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రసంగంలో ఈ విషయాన్ని ప్రస్తావించారు.

కార్లు, ఎస్‌యువి లు, ద్విచక్ర వాహనాలతో పాటు ఎయిర్ కండిషనర్లు, నిర్మాణ సామగ్రిపై కూడా పన్ను రేట్లను తగ్గించాలని ప్రభుత్వం యోచిస్తోంది. సంబంధిత వర్గాల సమాచారం మేరకు జిఎస్ టి వర్గీకరణ కోసం ఎస్‌యువి లకు సంబంధించిన ప్రస్తుత నిర్వచనాన్ని తొలగించే అవకాశం ఉంది. అంటే కొత్త జిఎస్ టి విధానంలో రెండు పన్ను శ్లాబులు ఉంటాయి. మెరిట్, స్టాండర్డ్ అనే 2 రకాలు ఉంటాయి. మెరిట్ వర్గంలో 5 శాతం వరకు జిఎస్ టి రేట్లు ఉన్న వస్తువులు, ఉత్పత్తులు ఉంటాయి. ఇక ప్రామాణిక జిఎస్ టి వర్గంలో 18 శాతం జిఎస్ టి కలిగిన వస్తువులు ఉంటాయి. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు. అయితే వచ్చే దీపావళి నాటికి కొత్త జిఎస్ టి విధానాన్ని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం యోచిస్తోంది.

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం భారత ఆటోమోటివ్ పరిశ్రమలోని అన్ని రంగాలకు ప్రయోజనం చేకూరుస్తుందని భావిస్తున్నారు. తగ్గిన జిఎస్ టి రేట్లతో తయారీ, విడి భాగాల ధరలు కూడా పెరిగే అవకాశం ఉంది. రూ. 10 లక్షల లోపు చిన్న కార్లు, ఎంట్రీ-లెవల్ మోటార్ సైకిళ్ళు అధిక తయారీ రేట్లకు దారితీసే అవకాశం ఉంది. ఎలక్ట్రిక్ కార్లు 5 శాతం జిఎస్ టి రేట్లతో కొనసాగే అవకాశం ఉంది. లగ్జరీ కార్లపై కూడా దాదాపు జిఎస్ టి రేట్లు ఇలాగే ఉండే అవకాశం ఉంది.

## మంకీ షోల్డర్ బార్ ఛాంపియన్‌షిప్ హైదరాబాదులో ఘనంగా ప్రారంభం



హైదరాబాద్, ఆగస్ట్ 12, 2025: ప్రముఖ స్కాచ్ విస్కీ బ్రాండ్ మంకీ షోల్డర్ ఆధ్వర్యంలో జరిగే అల్టిమేట్ బార్టెండర్ ఛాంపియన్‌షిప్ (%ఖదీజ%) ఎనిమిదవ ఎడిషన్‌కు హైదరాబాదు నగరం వేదికగా మారింది. "వన్ గోల్ఫ్" వద్ద ముగిసిన ఈ రౌండ్‌లో 65 మందికి పైగా ప్రతిభావంతులైన బార్టెండర్లు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

ఈ రౌండ్‌లో "బార్టెండర్ రంబుల్" ఫార్మాట్‌లో పోటీలు జరిగాయి. పోటీల్లో భాగంగా బార్టెండర్లు పౌరింగ్, నోసింగ్, మిక్సింగ్, ఉత్పత్తి అవగాహన, మరియు పరిపూర్ణ సర్వింగ్ వంటి ముఖ్యమైన అంశాల్లో పరీక్షించబడ్డారు. ఈ రౌండ్‌లో నుంచి అనికేత్ (కిన్-రూ) మరియు రాజ్ (టాంబో) అగ్రగాములుగా నిలిచి జాతీయ ఫైనల్‌కి ఎంపికయ్యారు.

ఈ ఏడాది పోటీకి పంకజ్ బాలచంద్రన్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. భారత బార్ సముదాయంలో ప్రముఖంగా నిలిచిన ఆయన, మంకీ షోల్డర్ పట్ల గల సానుభూతిని పంచుకుంటూ, ఈ ఉత్సవాన్ని ప్రోత్సహించారు. బ్రాండ్ మార్కెటింగ్ హెడ్ కపిలా సేథి మాట్లాడుతూ: "హైదరాబాద్ రౌండ్‌తో ఈ సీజన్ అద్భుతంగా ప్రారంభమైంది. జాతీయ విజేత టోక్యోలో జరిగే గ్లోబల్ పోటీలో భారత్‌ను ప్రాతినిధ్యం వహించనున్నాడు" అని అన్నారు.

పోటీ తదుపరి బెంగళూరు, పుణె, ముంబై, గోవా, గురుగ్రామ్ వంటి నగరాల్లో కొనసాగనుంది. జాతీయ ఫైనల్ సెప్టెంబర్‌లో జరుగుతుంది, అనంతరం విజేత జపాన్‌లో జరిగే డిఎంసి వరల్డ్ డీజే ఛాంపియన్‌షిప్లో పాల్గొంటారు.

## రామాయణ జ్ఞానాన్ని ఆవిష్కరించే సమకాలీన దృష్టికోణం గ్రంథం




తలారి ఆనంద్ మహేష్ రచించిన 'రామాయణం యొక్క జ్ఞానాన్ని అన్‌లాక్ చేయడం' గ్రంథం, రామాయణం అంటే మానవాళి కోసం సమర్పించిన నైతిక విలువల గాథ మాత్రమే కాక, కొంతవరకు మరచిపోయిన పాత్రలు, సంఘటనలు, సూక్ష్మ విశ్లేషణల ద్వారా ఆధునిక పాఠకులకు ఒక కొత్త దృష్టిని అందిస్తుంది. కుషనాభుడు, శూర్పణఖ, రావణుడి రథసారధి వంటి పాత్రల దృష్టికోణాలనుంచి కథను అన్వయించి, ఆధ్యాత్మికతతో పాటు స్వయంకృషి దిశగా పాఠకులను ప్రేరేపించేలా రాయబడింది.

వాల్మీకి రామాయణాన్ని బిబేక్ దేబ్రాయ్ గారి అనువాదం ఆధారంగా తీసుకొని, రచయిత సృజనాత్మక కథన శైలితో ప్రస్తుత సందర్భాలకు అనుగుణంగా అనువదించారు. విద్యార్థులు, నాయకులు, కుటుంబ సభ్యులు, ఉద్యోగజీవులందరికీ ఉపయోగపడే జీవితపాఠాలు ఇందులో పొందుపరిచారు. ముఖ్యంగా జెనరేషన్ జడ్, ఆల్ఫా, బీటా తరాల యువత రామాయణాన్ని పూర్తిగా చదవలేని పరిస్థితుల్లో, ఈ పుస్తకం సులభమైన భాషలో వారి కోసం ప్రాచీన జ్ఞానాన్ని అందించడమే లక్ష్యంగా ఉంది.

రచయిత తలారి ఆనంద్ మహేష్ గారు ఆంధ్రప్రదేశ్‌లోని వినుకొండలో జన్మించి, ఢిల్లీలో విద్యనభ్యసించారు.

చురుకైన పాఠకుడిగా పెరిగిన ఆయన, ప్రొఫెషనల్ జీవితంలో మీడియా, కమ్యూనికేషన్ రంగాల్లో పని చేశారు. కోవిడ్ కాలంలో ఆధ్యాత్మికత పట్ల మక్కువ పెరిగి, రామాయణాన్ని లోతుగా అధ్యయనం చేసి ఈ పుస్తకాన్ని రచించారు. రామాయణంలోని మన ఊహల్లో లేని పాత్రల నుంచి నూతన పాఠాలు తీసుకుని, వాటిని ఆధునిక ప్రపంచానికి అన్వయించే ప్రయత్నమే ఈ

### ఈ వారం రానున్న ఐపీఓలు

## అయిదు ప్రధాన, రెండు ఎస్ఎమ్ఈ ఇష్యూలు




ఈ వారం ఏడు పబ్లిక్ ఇష్యూ(ఐపీఓ)లు మార్కెట్లోకి రానున్నాయి. ప్రధాన భాగం(మె-యిన్‌బోర్డ్)లో విక్రమ్ సోలార్, శ్రీజి షిప్పింగ్, జెమ్ ఏరోమాటిక్స్, పటేల్ రిటైల్, మంగళ్ ఎలక్ట్రికల్ ఇండస్ట్రీస్ ఇష్యూలు సబ్‌స్క్రిప్షన్‌కు సిద్ధం అవుతున్నాయి. వీటిల్లో మంగళ్ ఎలక్ట్రికల్ 28న స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదు కానుండగా, మిగతా నాలుగూ 26న నమోదు కానున్నాయి. ఎస్ఎమ్ఈ విభాగంలో రెండు కొత్త పబ్లిక్ ఇష్యూలు(స్టూడియో ఎల్ఎస్‌డీ, ఎల్‌జీటీ బిజినెస్ కనెక్షన్స్) రానున్నాయి.

లిస్టింగ్‌లూ ఉన్నాయ్: ప్రధాన ఇష్యూల్లో ఈ వారం బ్లూస్టోన్ జువెలరీ ఆగస్టు 19న, రెగాల్ రీసోర్సెస్ 20న నమోదు కానున్నాయి. ఎస్-ఎమ్ఈ విభాగంలో 18న ఏఎన్‌బీ మెటల్‌క్యాస్ట్, స్టార్ ఇమేజింగ్, మెడిస్టెప్ హెల్త్‌కేర్‌బీ 19న ఇకోడెక్స్ పబ్లిషింగ్, 20న మహేంద్ర రియల్టర్స్ ఎన్ఎస్ఈ ఎస్ఎమ్ఈ ప్లాట్‌ఫాంపై నమోదు కానున్నాయి.

ఆగస్టు 18 నుంచి ప్రారంభమయ్యే వారంలో రానున్న కొత్త ఐపీఓలు

**స్టూడియో ఎల్ఎస్‌డి ఐపీఓ:**

ఇష్యూ: రూ.74.25 కోట్లు

తేదీలు: ఆగస్టు 18-20

ధర బ్యాండ్: రూ.51-54/షేరు

లాట్ సైజు: 2000 షేర్లు

లిస్టింగ్: ఆగస్టు 25 (ఎన్ఎస్ఇ ఎస్ఎంఈ)

**పటేల్ రిటైల్ ఐపీఓ:**

ఇష్యూ: రూ.242.76 కోట్లు

తేదీలు: ఆగస్టు 19-21

ధర బ్యాండ్: రూ.237-255/షేరు

లాట్ సైజు: 58 షేర్లు

లిస్టింగ్: ఆగస్టు 26 (బిఎస్ఇ, ఎన్ఎస్ఇ)

**విక్రమ్ సోలార్ ఐపీఓ:**

ఇష్యూ: రూ. 2079.37 కోట్లు

తేదీలు: ఆగస్టు 19-21

ధర బ్యాండ్: రూ. 315-332/షేరు

లాట్ సైజు: 45 షేర్లు

లిస్టింగ్: ఆగస్టు 26 (బిఎస్ఇ, ఎన్ఎస్ఇ)

**జెమ్ అరోమాటిక్స్ ఐపీఓ:**

ఇష్యూ: రూ. 451.25 కోట్లు

తేదీలు: ఆగస్టు 19-21

ధర బ్యాండ్: రూ. 309-325/షేరు

లాట్ సైజు: 46 షేర్లు

లిస్టింగ్: ఆగస్టు 26 (బిఎస్ఇ, ఎన్ఎస్ఇ)

**శ్రీజీ షిప్పింగ్ గ్లోబల్ ఐపీఓ:**

ఇష్యూ: రూ. 410.71 కోట్లు

తేదీలు: ఆగస్టు 19-21

ధర బ్యాండ్: రూ.240-252/షేరు

లాట్ సైజు: 58 షేర్లు

లిస్టింగ్: ఆగస్టు 26 (బిఎస్ఇ, ఎన్ఎస్ఇ)

**ఎల్‌జిటి బిజినెస్ కనెక్షన్స్ ఐపీఓ:**

ఇష్యూ: రూ. 28.09 కోట్లు

తేదీలు: ఆగస్టు 19-21

ధర: రూ.107/షేరు

లాట్ సైజు: 1200 షేర్లు

లిస్టింగ్: ఆగస్టు 26 (బిఎస్ఇ ఎస్ఎంఈ)

మంగల్ ఎలక్ట్రికల్ ఐపీఓ:

ఇష్యూ: రూ.400 కోట్లు

తేదీలు: ఆగస్టు 20-22

ధర బ్యాండ్: రూ.533-561/షేరు

లాట్ సైజు: 26 షేర్లు

లిస్టింగ్: ఆగస్టు 28 (బిఎస్ఇ, ఎన్ఎస్ఇ)

**క్లాసిక్ ఎలక్ట్రోడ్స్ ఐపీఓ:**

ఇష్యూ: రూ. 41.51 కోట్లు

తేదీలు: ఆగస్టు 22-26

ధర బ్యాండ్: రూ. 82-87/షేరు

లాట్ సైజు: 1600 షేర్లు

లిస్టింగ్: ఆగస్టు 29 (ఎన్ఎస్ఇ ఎస్ఎంఈ)

**లిస్టింగ్ కాబోయే కంపెనీలు:**

మెడిస్టెప్ హెల్త్‌కేర్: ఆగస్టు 18 (ఎన్ఎస్ఇ ఎస్ఎంఈ)

ఏఎన్‌బి మెటల్ కాస్ట్: ఆగస్టు 18 (ఎన్ఎస్ఇ ఎస్ఎంఈ)

బ్లూస్టోన్ జ్యువెలరీ: ఆగస్టు 19 (బిఎస్ఇ, ఎన్ఎస్ఇ, మెయిన్‌బోర్డ్)

ఐకోడెక్స్ పబ్లిషింగ్ సొల్యూషన్స్: ఆగస్టు 19 (బిఎస్ఇ ఎస్ఎంఇ)

రీగాల్ రిసోర్సెస్: ఆగస్టు 20 (బిఎస్ఇ, ఎన్ఎస్ఇ, మెయిన్‌బోర్డ్)

మహేంద్ర రియల్టర్స్: ఆగస్టు 20 (ఎన్ఎస్ఇ ఎస్ఎంఈ)

# రైలు ప్రయాణికులకు గుడ్ న్యూస్

### కేవలం 45 పైసలకే రూ.10 లక్షల ఇన్సూరెన్స్!-ధృవీకరించిన లేదా ఆర్ఏసి టిక్కెట్లు కలిగి ఉన్నవారు మాత్రమే అర్హులు-జనరల్ కోచ్‌లలో ప్రయాణించేవారు కూడా అర్హులు కారు.



భారతీయ రైల్వేలు ప్రయాణీకులకు చాలా తక్కువ ఛార్జీలకు ప్రయాణాన్ని అందిస్తాయి. చౌక టిక్కెట్లు, సౌకర్యవంతమైన ప్రయాణం కారణంగా భారతదేశంలో రైళ్లు ఒక ప్రసిద్ధ రవాణా సాధనం. కానీ భారతీయ రైల్వేలు చౌక ప్రయాణాన్ని అందించడమే కాకుండా చౌకైన బీమాను కూడా అందిస్తాయని మీకు తెలుసా? మీరు కేవలం 45 పైసల ప్రీమియంతో రైల్వే ప్రయాణ బీమాను పొందవచ్చు. రైలు ప్రమాదంలో ప్రయాణికుడు ఎదుర్కొన్న నష్టాన్ని రైల్వే ప్రయాణ బీమా భర్తీ చేస్తుంది. రైలు ప్రమాదంలో ప్రయాణికుడు మరణించినట్లయితే రూ. 10 లక్షల బీమా మొత్తం అందిస్తుంది. దీనితో పాటు గాయం విషయంలో కూడా క్లెయిమ్ అందుబాటులో ఉంటుంది.

భారతీయ రైల్వేలు అందించే ప్రయాణ బీమా పథకం ఒక ఐచ్ఛిక బీమా పథకం. ఇది ఐఆర్‌సిటిసి యాప్ లేదా పోర్టల్ ద్వారా ఇ-టిక్కెట్లు బుక్ చేసుకునే ప్రయాణికులకు అందుబాటులో ఉంటుంది. టికెట్ కౌంటర్ నుండి టిక్కెట్లు బుక్ చేసుకున్నప్పుడు రైల్వే ప్రయాణ బీమా అందుబాటులో ఉండదు. అలాగే జనరల్ కోచ్‌లలో ప్రయాణించే ప్రయాణికులకు ఈ సౌకర్యం లభించదు.

ఆన్‌లైన్ రైల్వే టికెట్ బుకింగ్ పూర్తయినప్పుడు వెబ్‌సైట్, యాప్‌లో రైల్వే ప్రయాణ బీమా ఎంపిక కనిపిస్తుంది. టికెట్ బుక్ చేసుకునేటప్పుడు బీమా ఎంపికను ఎంచుకోండి. మీకు బీమా కోసం 45 పైసలు మాత్రమే వసూలు చేస్తుంది రైల్వే.

బీమా ఎంపికను ఎంచుకున్నప్పుడు మీ ఇమె-యిల్ ఐడి, మొబైల్ నంబర్‌కు లింక్ వస్తుంది. ఈ లింక్ బీమా కంపెనీకి చెందినది. ఈ లింక్‌కి వెళ్లడం ద్వారా అక్కడ నామినీ వివరాలను పూరించండి. బీమా పాలసీలో నామినీ ఉంటే బీమా క్లెయిమ్ పొందడం సులభం.

**రైల్వే ప్రయాణ బీమా దేనిని కవర్ చేస్తుంది?**

రైల్వే ప్రమాదంలో ప్రయాణికుడు మరణిస్తే బీమా మొత్తం రూ. 10 లక్షలు. ప్రమాదంలో ప్రయాణికుడు పూర్తిగా అంగవైకల్యానికి గురైతే కంపెనీ అతనికి రూ. 10 లక్షలు ఇస్తుంది. శాశ్వత వైకల్యం సంభవిస్తే బీమా మొత్తం రూ. 7.5 లక్షలు. గాయపడితే వైద్య ఖర్చుల కోసం రూ. 2 లక్షలు ఇస్తారు. మరణించిన వ్యక్తి మృతదేహాన్ని ఇంటికి తీసుకెళ్లడానికి రూ. 10,000 వరకు ఇస్తారు. ప్రయాణం ప్రారంభం నుండి గమ్యస్థాన స్టేషన్ చేరుకునే వరకు కవరేజ్ చెల్లుతుంది. ఇందులో రైలు ఎక్కే, దిగే సమయం కూడా ఉంటుంది.

**రైల్వే ప్రయాణ బీమాను ఎవరు తీసుకోవచ్చు?**

ఈ పథకాన్ని భారత పౌరులు మాత్రమే ఉపయోగించుకోవచ్చు. ధృవీకరించిన లేదా %=ూజ% టిక్కెట్లు కలిగి ఉన్నవారు మాత్రమే రైల్వే ప్రయాణ బీమాను పొందగలరు.

జనరల్ కోచ్‌లలో ప్రయాణించేవారు కూడా అర్హులు కారు. 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు, విదేశీయులు రైల్వే బీమాను పొందలేరు.

**రైల్వే ప్రయాణ బీమా ఎప్పుడు లభిస్తుంది?**

రైలు ప్రమాదాలు (పట్టాలు తప్పడం, ఢీకొనడం వంటివి), రైల్వే చట్టం, 1989లోని సెక్షన్ 123, 124, 124ఏలో అవాంఛనీయ సంఘటనలు అంటే దోపిడీ, ఉగ్రవాద దాడి, అల్లర్లు లేదా రైలు నుండి పడిపోవడం మొదలైన సందర్భాల్లో రైల్వే ప్రయాణ బీమాను క్లెయిమ్ చేయవచ్చు.

ఇది వ్యక్తిగత ప్రమాదాలు (ఆత్మహత్య వంటివి) లేదా సామాను కోల్పోవడం వంటివి కవర్ చేయదు.

## మొదటి త్రైమాసికంలో పతంజలి ఆకర్షణీయ ఫలితాలు

### గ్రామీణ ప్రాంతాల్లో పెరుగుతున్న డిమాండ్




ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో పతంజలి మంచి ఫలితాలు చూపుతోంది పతంజలి ఫలితాలు: మొదటి త్రైమాసికంలో పతంజలి ఆకర్షణీయ ఫలితాలు - గ్రామీణ ప్రాంతాల్లో పెరుగుతున్న డిమాండ్ మొదటి త్రైమాసికంలో పతంజలి ఆకర్షణీయ ఫలితాలు - గ్రామీణ ప్రాంతాల్లో పెరుగుతున్న డిమాండ్‌మూలం: పతంజలి

**పతంజలి మొదటి త్రైమాసికంలో మంచి ఫలితాలు చూపింది:**

పతంజలి ఫుడ్స్ క్యూ1 ఆర్థిక సంవత్సరం 26లో రూ.8,899.70 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది. ఆదాయంలో 24% పెరుగుదల నమోదు అయింది. పట్టణ వినియోగం తగ్గుదల , పెరుగుతున్న మార్కెట్ పోటీ బలమైన గ్రామీణ డిమాండ్, ప్రపంచ ఎగుమతుల కారణంగా ఇది జరిగింది.

పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి (క్యూ1ఆర్థిక సంవత్సరం 26) తన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. కంపెనీ గత సంవత్సరం ఇదే త్రైమాసికంతో 24% ఎక్కువగా రూ.8,899.70 కోట్ల స్వతంత్ర ఆదాయాన్ని నివేదించింది. పట్టణ డిమాండ్ బలహీనంగా ఉండి, మార్కెట్ పోటీ తీవ్రమైన సమయంలో, ముఖ్యంగా ప్రాంతీయ ,డిజిటల్ బ్రాండ్ల నుండి ఈ వృద్ధి జరిగింది.

**పతంజలి సంస్థ పనితీరు:**

ఆహారం , ఇతర ఎఫ్ఎంసిజి ఉత్పత్తుల ఆదాయం రూ.1,660.67 కోట్లుగా ఉంది.

హెూమ్ అండ్ పర్సనల్ కేర్రూ .639.02 కోట్లు ఆర్జించింది.మొత్తం ఇబిఐటిడిఎ రూ. 334.17 కోట్లుగా ఉంది, హెచ్‌పిసి 36% కంటే ఎక్కువ వాటాను అందించింది.కంపెనీ నికర లాభం రూ. 180.39 కోట్లు.

**గ్రామీణ భారతదేశం ఒక బలం**

ద్రవ్యోల్బణం , ప్రభుత్వ ఉచిత ఆహార పథకాల కారణంగా వినియోగదారుల ప్రీమియం వస్తువులకు దూరంగా ఉండటం, గ్రామీణ డిమాండ్ స్థిరంగా ఉంది. గ్రామీణ ప్రాంతాలను బలోపేతం చేయడానికి, కంపెనీ 'గ్రామీణ పంపిణీదారు కార్యక్రమం' , 'గ్రామీణ ఆరోగ్య కేంద్రం' వంటి కార్యక్రమాలను ప్రారంభించింది.

ద్రవ్యోల్బణం తగ్గడం, చిన్న ప్యాక్‌ల ప్రసిద్ధ పట్టణ వినియోగాన్ని మరింత సరసమైన ఎంపికల వైపు నడిపించాయి. పతంజలి చిన్న %ూఖఖ%లు , వాల్యూ ప్యాక్‌లను ప్రారంభించడం ద్వారా ఈ ధోరణిని ఉపయోగించుకుంది. 'సమృద్ధి అర్బన్ లాయల్టీ ప్రోగ్రామ్' వంటి ప్రయత్నాలు పట్టణాల్లో బ్రాండ్ ఉనికిని పెంచడానికి, పునరావృత ఆర్డర్‌లను పెంచడానికి సహాయపడ్డాయి.

**ఎగుమతులు, విస్తరణ**

ఈ త్రైమాసికంలో, కంపెనీ తన ఉత్పత్తులను 27 దేశాలకు ఎగుమతి చేసింది, దీని ద్వారా రూ. 39.34 కోట్ల ఆదాయం వచ్చింది. నెయ్యి, బిస్కెట్లు, జ్యూస్‌లు, న్యూట్రాస్యూటికల్స్ వంటి ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లలో బలమైన డిమాండ్ ఉంది.'దంత్ కాంతి', 'కేష్ కాంతి', 'సౌందర్య' వంటి బ్రాండ్‌లు మంచి పనితీరు కనబరిచాయి. 'అలో వెరా', 'రెడ్', 'మెడికేటెడ్ జెల్' వంటి దంత్ కాంతి ప్రీమియం వేరియంట్లకు మంచి ఆదరణ లభిస్తుంది.

**తినదగిన నూనెలో మార్పులు**

ఈ త్రైమాసికంలో రూ.6,685.86 కోట్ల విలువైన అమ్మకాలు జరిగాయి, బ్రాండెడ్ నూనెలు మొత్తం అమ్మకాలలో 72% వాటా ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో పామాయిల్ ధరలు తగ్గడం, భారతదేశ కస్టమ్స్ సుంకం తగ్గడం డిమాండ్‌ను పెంచడానికి దోహదపడింది.

ద్రవ్యోల్బణం తగ్గడం, ఆర్‌బిఐ విధానాలు , మంచి రుతుపవనాల కారణంగా రాబోయే నెలల్లో ఉత్పత్తి డిమాండ్ మెరుగుపడుతుందని కంపెనీ ఆశిస్తోంది. పతంజలి ఫుడ్స్ తన బ్రాండ్ ఫోలియోను బలోపేతం చేయడానికి, పంపిణీ నెట్‌వర్క్‌ను విస్తరించడానికి అనేక వ్యూహాత్మక చర్యలు చేపట్టింది.ఈ త్రైమాసిక ఫలితాలు పతంజలి ఫుడ్స్ సవాళ్లను ఎదుర్కొని స్థిరత్వాన్ని కొనసాగించడం , వృద్ధిని సాధించడం, గ్రామీణ భారతదేశం బలం మరియు కేంద్రీకృత విధానం దాని విజయానికి కీలకంగా మారుతోంది.

## ప్రైవేట్ ఉద్యోగంలో చేరిన వారికి కేంద్రం ప్రోత్సాహం

### మొదటి సారిగా ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న యువతకు రూ.15 వేలు సహాయం-ఉద్యోగాలు కల్పించే కంపెనీలకు ప్రోత్సాహకాలు-బడ్జెట్ లో రూ.99,446 కోట్లు కేటాయింపు



ఆగస్టు 15, 2025న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజనను ప్రారంభించారు. రాబోయే రెండేళ్లలో 3.5 కోట్ల ఉద్యోగాలను సృష్టించడం ఈ పథకం లక్ష్యం. ఇందులో 1.92 కోట్ల మంది యువత తొలిసారిగా ఉద్యోగాలు ప్రారంభిస్తారు. ఈ పథకం కింద మొదటిసారిగా ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న యువతకు రూ.15,000 ఆర్థిక సహాయం లభిస్తుంది. ఉద్యోగాలు కల్పించే కంపెనీలకు ప్రోత్సాహకాలు కూడా అందుతాయి. ఈ పథకం మొత్తం బడ్జెట్ రూ.99,446 కోట్లు. అలాగే ఇది ప్రత్యేకంగా ప్రైవేట్ రంగంలో ఉపాధిని ప్రోత్సహించడంపై దృష్టి పెడుతుంది. మొదటిసారి ఉద్యోగం ప్రారంభించి ఈపిఎఫ్ఓలో నమోదు చేసుకున్న ఉద్యోగులకు మాత్రమే ఈ పథకం ప్రయోజనం లభిస్తుంది.

పార్ట్- ఏ:తొలిసారి ఉద్యోగార్థులకు ప్రయోజనాలు: ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ లో మొదటిసారి నమోదు చేసుకుని, నెలకు రూ. లక్ష వరకు జీతం పొందే ఉద్యోగులకు రూ. 15,000 ఆర్థిక సహాయం లభిస్తుంది. ఈ మొత్తాన్ని రెండు విడతలుగా అందిస్తారు.మొదటి వాయిదా - 6 నెలల సర్వీస్ పూర్తయిన తర్వాత.రెండవ విడత - 12 నెలల ఉద్యోగ, ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం పూర్తయిన తర్వాత.పొదుపు ప్రోత్సాహం - మొత్తంలో కొంత భాగాన్ని పొదుపు ఖాతా లేదా డిపాజిట్ ఖాతాలో ఉంచుతారు. దీనిని ఉద్యోగులు తరువాత ఉపసంహరించుకోవచ్చు. ఈ దశ యువతలో ఆర్థిక క్రమశిక్షణ, పొదుపు అలవాటును ప్రోత్సహిస్తుంది.చెల్లింపు విధానం -ఆధార్ బ్రిడ్జి పేమెంట్ సిస్టమ్ ద్వారా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా సహాయం మొత్తాన్ని ఉద్యోగి బ్యాంకు ఖాతాలో నేరుగా చెల్లిస్తారు.

పార్ట్ -బి:యజమానులకు ప్రోత్సాహక ప్రయోజనాలు: నెలకు రూ. లక్ష వరకు జీతం ఉన్న ప్రతి కొత్త ఉద్యోగికి యజమానులకు నెలకు రూ. 3,000 ప్రోత్సాహకం అందిస్తారు. ఈ మొత్తాన్ని రెండేళ్ల పాటు ఇస్తారు. తయారీ రంగానికి ప్రత్యేక ప్రయోజనాలు: తయారీ రంగంలోని యజమానులు కూడా మూడవ, నాల్గవ సంవత్సరానికి ఈ ప్రోత్సాహకాన్ని పొందవచ్చు.

**కనీస నియామక అర్హత:**

50 కంటే తక్కువ ఉద్యోగులు ఉన్న కంపెనీలు కనీసం 2 అదనపు ఉద్యోగులను నియమించుకోవాలి.50 లేదా అంతకంటే ఎక్కువ మంది ఉద్యోగులున్న కంపెనీలు కనీసం 5 మంది అదనపు ఉద్యోగులను నియమించుకోవాలి.చెల్లింపు విధానం: ఈ మొత్తం నేరుగా యజమానుల పాన్-లింక్డ్ బ్యాంక్ ఖాతాలకు బదిలీ అవుతాయి.కొనసాగింపు పరిస్థితి: ఉద్యోగి కనీసం 6 నెలల పాటు నిరంతర ఉద్యోగంలో ఉండాలి.

**ప్రణాళిక ప్రాముఖ్యత:**

యువతకు అవకాశం: ఈ పథకం మొదటిసారి ఉద్యోగం ప్రారంభించే యువతకు ఒక వరం. రూ. 15,000 సహాయంతో వారి ఆర్థిక ప్రారంభం బలంగా ఉంటుంది. యజమానులకు ప్రోత్సాహకాలు: కొత్త ఉద్యోగులను నియమించుకోవడానికి కంపెనీలను ప్రోత్సహించడం జరుగుతుంది. తద్వారా ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.ఆర్థిక వృద్ధి: 35 మిలియన్ల ఉద్యోగాల సృష్టి ఆర్థిక వ్యవస్థను పెంచుతుంది. అలాగే నిరుద్యోగాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.ఆర్థిక చేరిక: డిబిటి , ఆర్థిక అక్షరాస్యత వంటి చర్యలు ఉద్యోగులలో ఆర్థిక అవగాహన, పొదుపు అలవాట్లను పెంచుతాయి.



పొరపాటు చేయని ఒక వ్యక్తి
ఎప్పుడూ కొత్తగా
ఆలోచించలేడు.
అయ్యలరాజు రామభద్రుడు



శక్తి మొత్తం మీలోనే ఉంది.
మీరు ఏమైనా చేయగలరు.
అన్నింటినీ సాధించగలరు.
ఆలపాటి ధర్మారావు



మనది కాని వస్తువుపై
వామోహం పెంచుకోవడం
మూర్ఖత్వం.
ఆవుల గోపాలకృష్ణమూర్తి

# అభివృద్ధి చెందుతోన్న భారత్‌కు ఢిల్లీ ఓ నమూనా

● రాజ్యాంగాన్ని తలపై పెట్టుకున్నోళ్లే అంబేడ్కర్ భావాలకు ద్రోహం చేసారు ● ద్వారకా ఎక్స్‌ప్రెస్ వేను ప్రారంభించిన మోడీ
● రూ. 11 వేల కోట్లతో అభివృద్ధి పనులు! ● ఈ రోడ్లతో మరింత తగ్గనున్న ప్రయాణ సమయం
● యమునా నదిలో 16 లక్షల మెట్రిక్ టన్నుల బురద తొలగింపు' ● రేఖ నాయకత్వంలో దేశ రాజధాని జరుగుతున్న అభివృద్ధిపై హర్షం వ్యక్తం





న్యూఢిల్లీ : రాజ్యాంగాన్ని తలపై పెట్టుకుని నృత్యం చేసేవారు దానిని తుంగలో తొక్కారని, బీఆర్ అంబేడ్కర్ భావాలకు ద్రోహం చేశారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు. ఆదివారం దిల్లీలో రెండు జాతీయ రహదారుల ప్రాజెక్టులను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్పై ఈ మేరకు విమర్శించారు. గత ప్రభుత్వాలు సఫాయి చట్టం తీసుకొచ్చి వారిని బానిసలుగా చూశాయని అన్నారు. ముందస్తు సమాచారం లేకుండా పనికి హాజరు కాకపోతే పారిశుధ్య కార్మికులను ఒక నెల పాటు జైలుకు పంపే నిబంధన దిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం 1957లో ఉందని ఆరోపించారు. అటువంటి అన్యాయపరమైన చట్టాలను తమ ప్రభుత్వమే రద్దు చేసిందని అని పేర్కొన్నారు. హరియాణాలో ప్రతి ఉద్యోగ నియామకం అవినీతి ప్రభావానికి లోనైందని ప్రధాని మోదీ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వాల కాలంలో హరియాణాలో డబ్బు ఖర్చు చేయకుండా నియామకం పొందడం కష్టంగా ఉండేది. కానీ హరియాణానలో నయాబ్ సింగ్ సైనీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం పూర్తి పారదర్శకతతో లక్షలాది మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిందని పేర్కొన్నారు.

**'ఈ రోడ్లతో ప్రయాణ సమయం మరింత తగ్గనుంది'**

రూ. 11వేల కోట్ల వ్యయంతో చేపట్టిన ద్వారకా ఎక్స్‌ప్రెస్వే, అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్తో, దేశ రాజధాని దిల్లీని అనుసంధానం చేయటం వల్ల ప్రయాణ సమయం మరింత తగ్గుతుందన్నారు. గత 11ఏళ్లలో దేశవ్యాప్తంగా రికార్డుస్థాయిలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు చేపట్టినట్లు ప్రధాని తెలిపారు. ఎన్డీఏ పాలనలో సంస్కరణలు నిరంతరం కొనసాగుతాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. జీఎస్టీ చట్టాన్ని సరళతరం చేయటంతోపాటు పన్నుల శ్లాబ్లను సవరించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. అంతేకాకుండా ఎన్ సిఆర్ లో అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్-2 ప్రాజెక్ట్ను జాతికి అంకితం చేశారు. అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్ ద్వారకా ఎక్స్‌ప్రెస్వేలోని ఢిల్లీ విభాగం. ఈ కొత్త రోడ్ల ప్రారంభంతో, ఇప్పుడు గురుగ్రామ్ నుండి ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వరకు ప్రయాణాన్ని కేవలం 20 నిమిషాల్లో పూర్తి చేయవచ్చు. ఇది లక్షలాది మంది ప్రయాణీకులకు గొప్ప ఉపశమనం కలిగిస్తుంది. ఢిల్లీ-ఎన్సిఆర్ ట్రాఫిక్ సమస్యను కూడా చాలా వరకు తగ్గిస్తుంది. ఢిల్లీ శివారు ప్రాంతాలను కలుపుతూ 76 కిలోమీటర్ల అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్ కారిడార్ ప్రాజెక్ట్తో అనుసంధానం చేశారు. ఎయిర్పోర్టు సమీపంలోని అలీపూర్ నుంచి మహిపాల్పూర్ వరకు రోడ్ కారిడార్ నిర్మించారు."స్వాతంత్ర్య మహోత్సవాల మధ్య దేశ రాజధాని దిల్లీ, దేశంలో జరుగుతున్న అభివృద్ధికి సాక్ష్యంగా నిలుస్తోంది. దిల్లీకి ద్వారకా ఎక్స్‌ప్రెస్వే-అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్తో కనెక్టివిటీ లభించింది. దీనివల్ల దిల్లీ, గురుగ్రామ్ మొత్తం ఎన్సీఆర్ ప్రజలకు ప్రయోజనం కలుగనుంది. దీంతో సమయం ఆదా అవుతుంది. పంద్రాగస్టున ఎర్రకోట నుంచి నేను దేశ ఆర్థిక వ్యవస్థ, ఆత్మనిర్భరత, దేశం ఆత్మవిశ్వాసంపై నమ్మకంతో మాట్లాడాను. నేటి భారత్ ఏం ఆలోచిస్తుంది, దాని కలలు ఏమిటి, సంకల్పం ఏమిటి అనే విషయాలను నేడు ప్రపంచమంతా చూస్తోంది. ప్రపంచం భారత్ను చూసినప్పుడు మొదటి దృష్టి దేశ రాజధానిపై పడుతుంది. అందుకే దిల్లీని అభివృద్ధికి మోడల్గా చేయాలి. అభివృద్ధి చెందుతున్న భారత రాజధాని అని అనిపించాలి" అని నరేంద్ర మోదీ అన్నారు.



**'యమునా నదిలో 16 లక్షల మెట్రిక్ టన్నుల బురద తొలగింపు'**

రేఖా గుప్తా నాయకత్వంలో దిల్లీలో జరుగుతున్న అభివృద్ధి గురించి మోదీ హర్ష వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం యమునా నది శుభ్రపరిచే పనిలో నిరంతరం నిమగ్నమై ఉండటం తనకు సంతోషంగా ఉందన్నారు. ఈ కాలంలో యమునా నది నుంచి 16 లక్షల మెట్రిక్ టన్నుల బురదను తొలగించినట్లు తనకకు సమాచారం అందిందని తెలిపారు. అంతేకాకుండా, దిల్లీలో చాలా తక్కువ సమయంలోనే 650 దేవి ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభించారని పేర్కొన్నారు. భవిష్యత్తులో, ఈ ఎలక్ట్రిక్ బస్సులు దాదాపు 2,000 సంఖ్యను అధిగమిస్తాయని వివరించారు. ఇది గ్రీన్ దిల్లీ - క్లీన్ దిల్లీ మంత్రాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.'చాలా సంవత్సరాల తర్వాత, దేశ రాజధానిలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడింది. గత ప్రభుత్వాలు దిల్లీని ఎలా నాశనం చేసి, ఇంత లోతైన గొయ్యిలోకి నెట్టాయో మనం చూడవచ్చు. మొదట ఆ గొయ్యిని నింపడానికి చాలా కృషి చేస్తాం. ఆ తర్వాతే పురోగతి కనిపిస్తుంది. దిల్లీలో మీరు ఎంచుకున్న ప్రభుత్వం కష్టపడి పనిచేస్తుందని, నగరం సమస్యల నుంచి త్వరలో బయటపడుతుందని నాకు నమ్మకం ఉంది' అని మోదీ అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధాని మోదీతో పాటు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా, హర్యానా ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ, పలువురు సీనియర్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, ఈ రోడ్లు ప్రయాణాన్ని సులభతరం చేయడమే కాకుండా, ఢిల్లీ-ఎన్సిఆర్ అభివృద్ధికి కొత్త ఊపునిస్తాయని అన్నారు.



**తగ్గనున్న దూరాభారం :** ముండ్కా, బక్కర్ వాలా, నజాఫ్ గడ్, ద్వారకను కలుపుతూ 6 లేన్ల హైవేను నిర్మించారు. ఢిల్లీ-చండీగఢ్, ఢిల్లీ-రోహతక్ వంటి ప్రధాన మార్గాలను అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్ కారిడార్ కలుపుతోంది. ఈ రహదారి ద్వారా ఢిల్లీ-ఎన్సిఆర్ పశ్చిమ ప్రాంతాల నుండి వచ్చి వెళ్ళే ప్రజల ప్రయాణం గతంలో కంటే సులభం అవుతుంది. ఇప్పటివరకు, ఈ ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు ఢిల్లీలోని రద్దీగా ఉండే రింగ్ రోడ్డు గుండా వెళ్ళాల్సి వచ్చింది. అక్కడ ట్రాఫిక్ జామ్ల కారణంగా గంటల తరబడి ప్రయాణించాల్సి వచ్చింది. కానీ ఇప్పుడు యుఆర్ఈ, ద్వారకా ఎక్స్‌ప్రెస్వే తెరవడంతో, రింగ్ రోడ్డుపై వాహనాల భారం తగ్గుతుంది. దీని ప్రయోజనం రింగ్ రోడ్డుపైనే కాకుండా, ఎన్ హెచ్-48, ఎన్ హెచ్-44, బారాపుల్లా వంటి ప్రధాన రహదారులపై కూడా కలుస్తుంది. ఇక్కడ ఇప్పుడు ట్రాఫిక్ జామ్లలో చిక్కుకునే సమస్య తగ్గనుంది.

## ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్

● ఎంపిక చేసిన బిజేపి పార్లమెంటరీ బోర్డు ● అనేక అంశాలు పరిగణలోకి తీసుకున్న మోడీ, షా , నడ్డాల బృందం
● కలసి వచ్చిన ఆర్ఎస్ఎస్ , భారతీయ జనసంఘ్ నేప థ్యం
● తెలంగాణ సహా పలు రాష్ట్రాలకు గవర్నర్‌గా పని చేసిన అనుభవం
● 21న ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి నామినేషన్ దాఖలుకు అవకాశం



డిల్లీ: ఎన్డీయే తమ ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ప్రకటించింది. తమిళనాడు భాజపా సీనియర్ నేత సీపీ రాధాకృష్ణన్ పేరును ఖరారు చేసింది. ప్రస్తుతం ఆయన మహారాష్ట్ర గవర్నర్గా వ్యవహరిస్తున్నారు. గతంలో ఝూర?ండ్, తెలంగాణకూ కొన్నాళ్ల పాటు గవర్నర్గా పనిచేశారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపికపై బిజెపి పార్లమెంటరీ బోర్డు సమావేశం జరిగింది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి అమిత్ షా సహా పార్టీ అగ్ర నాయకులు హాజరైన ఈ సమావేశంలో అనేక అంశాలపై చర్చించిన నేతలు సీపీ రాధాకృష్ణన్ ను ఫైనల్ చేశారు. అక్టోబర్ 20, 1957న తమిళనాడులోని తిరుప్పూర్లో జన్మించిన మహారాష్ట్ర గవర్నర్ వ్యాపార పరిపాలనలో బ్యాచిలర్ డిగ్రీని పొందారు. ఆయన ఆర్ఎస్ఎస్లో సభ్యుడిగా ఉన్నారు మరియు 1974లో భారతీయ జనసంఘ్ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యుడిగా పనిచేశారు. సీపీ రాధాకృష్ణన్ భారతీయ జనతా పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి పార్టీలో వివిధ హోదాల్లో పని చేసి 1998లో కోయంబత్తూరు నుంచి తొలిసారి లోక్సభ సభ్యునిగా ఎన్నికయ్యాడు. ఆయన ఆ తరువాత 1999లో రెండోసారి ఎంపికై 2004, 2014, 2019 లోక్సభ ఎన్నికల్లో ఓటమి పాలయ్యాడు. కాగా చంద్రపురం పొన్నుసామి రాధాకృష్ణన్ జూలై 31, 2024న మహారాష్ట్ర గవర్నర్గా ప్రమాణ స్వీకారం చేశారు. మహారాష్ట్ర గవర్నర్గా పనిచేయడానికి ముందు, దాదాపు ఒకటిన్నర సంవత్సరాలు జార?ండ్ గవర్నర్గా పనిచేశారు. ఇక 21న ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి నామినేషన్ దాఖలు చేసే అవకాశం ఉంది.. సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది.

## తెరుచుకున్న శబరిమల గుడి

**అయ్యప్ప దర్శనానికి పోటెత్తిన భక్తులు**

**భారీ వర్షం పడుతున్నా అలానే!**

శబరిమల : కేరళలోని ప్రసిద్ధ శబరిమల అయ్యప్పస్వామి ఆలయం తలుపులు తెరుచుకున్నాయి. వార్షిక చింగం మాస పూజల కోసం శనివారం సాయంత్రం ఐదు గంటలకు ఆలయ పూజారులు తలుపులు తెరిచారు. ప్రధాన పూజారి అరుణ్ కుమార్ నంబూద్రి తంత్రి కందరరు మహేష్ మోహనరు సమక్షంలో ఆలయ దీపాలను, ఆళి (పవిత్ర అగ్నిగుండం)ను వెలిగించారు. వేలాది మంది అయ్యప్ప భక్తులు భారీ వర్షాన్ని లెక్కచేయకుండా వేడుకను తిలకించారు.



**సెప్టెంబర్ 20న గ్లోబల్ సమావేశం**

చింగం మాస పూజలను పూర్తి అయ్యే వరకు పడిపూజ కార్యక్రమం ప్రతిరోజూ సాయంత్రం 6:30 గంటలకు జరుగుతుంది. అదే సమయంలో సెప్టెంబర్ 20న పంబా నది ఒడ్డున గ్లోబల్ అయ్యప్ప సమావేశం జరుగుతుందని దేవాదాయ శాఖ మంత్రి వీఎన్ వాసవన్ ప్రకటించారు. ఇంత పెద్ద ఎత్తున సమావేశం నిర్వహించడం ఇదే మొదటిసారి కాబట్టి, ఒక చారిత్రాత్మక కార్యక్రమంగా నిలవనుందని తెలిపారు. వివిధ దేశాల నుంచి 3,000 మంది ప్రతినిధులు హాజరవుతారని భావిస్తున్నట్లు తెలిపారు.

**రూ.1,300 కోట్ల విలువైన మాస్టర్ ప్లాన్‌రెడీ**

శబరిమల ప్రపంచ ఖ్యాతిని పెంచే లక్ష్యంతో జరిగే ఆ సమావేశంలో కేంద్ర మంత్రులు, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొంటారు. శబరిమల సంప్రదాయాలను కాపాడుతూ, భక్తుల ప్రయోజనాలను గౌరవిస్తూ, శబరిమలని ప్రపంచ తీర్థయాత్ర కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని మంత్రి వాసవన్ పేర్కొన్నారు. ప్రభుత్వం రూ.1,300 కోట్ల విలువైన మాస్టర్ ప్లాన్ను రూపొందించిందని తెలిపారు. అందులో శబరిమల విమానాశ్రయం, కొత్త రైల్వే లైన్ సహా వివిధ ప్రణాళికలు ఉన్నాయి. విమానాశ్రయం 2028 నాటికి ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

**రవాణా, వసతి ఏర్పాట్లు**

అదే సమయంలో జిల్లా పరిపాలన ఆధ్వర్యంలో పథనంతిట్టలో ప్రధాన నిర్వాహక కమిటీ కార్యాలయం ఏర్పాటు చేయనున్నారు. పంబా, పెరునాడ్, సీతాథోడ్లలో అదనపు కార్యాలయాలు ఉంటాయి. ప్రతినిధులకు %ఖూ=ుజ% బస్సుల ద్వారా రవాణా, వసతి ఏర్పాట్లు చేయనున్నారు. పంబాతో సహా ఆ ప్రాంతంలోని ఆసుపత్రులలో ఆధునిక వైద్య సౌకర్యాలు కల్పించనున్నారు. వాహనాల పార్కింగ్ కొండపై ఉండనుంది. స్వచ్ఛంద సంస్థలు పారిశుధ్యం, శుభ్రపరిచే విషయంలో సహాయం చేస్తాయి.

# రాహుల్ 'ఓట్ అధికార్ యాత్ర' ప్రారంభం

● బిహార్‌లో 16 రోజులు, 24 జిల్లాలు- సాగనున్న యాత్ర ● బిహార్ ప్రజలపై ప్రభావం చూపగలదా? అని సంశయం
● ససారంలో ప్రారంభమై సెప్టెంబరు 1న పట్నాలో ముగింపు ● ఇండియా కూటమి ఐక్యతను ప్రదర్శించడమే లక్ష్యం





పట్నా : ఈ ఏడాది చివర్లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న క్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆ రాష్ట్రంలో భారీ యాత్ర ప్రారంభించారు. ఓటరు జాబితా సంక్షిప్త ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) ద్వారా పౌరుల ఓటు హక్కును దోచుకుంటున్నారని ఆరోపిస్తున్న ఆయన 'ఓట్ అధికార్ యాత్ర'కు శ్రీకారం చుట్టారు. ఎస్ఐఆర్ను ఎన్నికల ప్రధానాశంగా మార్చాలని ఇండియా కూటమి భావిస్తున్న నేపథ్యంలో రాహుల్ ఈ యాత్ర చేపడుతున్నారు. ఈ క్రమంలో బిహార్ ప్రజలపై రాహుల్ 'ఓట్ అధికార్ యాత్ర' ప్రభావం చూపుతుందా? ఈ యాత్ర క్రెడిట్ను ఆర్జేడీ తీసుకునేందుకు కాంగ్రెస్ అనుమతిస్తుందా? ఈ యాత్ర గురించి బీజేపీ ఏమంటోంది? తదితర విషయాలు తెలుసుకుందాం.

**16 రోజులపాటు కొనసాగనున్న యాత్ర**

ఆగస్టు 17న ససారంలో ప్రారంభమైన ఓట్ అధికార్ యాత్ర సెప్టెంబరు 1న పట్నాలో ముగుస్తుంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి బిహార్లో ఇదే అతి పెద్ద యాత్ర. ఈ 'ఓట్ అధికార్ యాత్ర' 24 జిల్లాలు, 60 అసెంబ్లీ స్థానాలను కవర్ చేస్తుంది. ఓటర్ల హక్కులను పరిరక్షించడం, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత గురించి అవగాహన కల్పించడం ఈ యాత్ర ప్రధాన లక్ష్యంగా ఉంది. అందుకే ఈ యాత్రలో రాహుల్తో పాటు ఇండియా కూటమిలో భాగస్వాములైన ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్, ఇతర పార్టీల నాయకులు పాల్గొంటారు.

**కూటమి ఐక్యతను ప్రదర్శించడం**

'ఓట్ అధికార్ యాత్ర' బిహార్లో ఇండియా కూటమి ఐక్యతకు చిహ్నంగా నిలుస్తుంది. ఎందుకంటే ఈ యాత్రలో రాహుల్ గాంధీ సహా ఇండియా కూటమి నాయకులు పాల్గొంటారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇండియా బ్లాక్లోని రెండు పెద్ద పార్టీలు బిహార్లో దూకుడుగా ముందుకెళ్తున్నాయి. ఈ యాత్ర ఇండియా కూటమిలోని అన్ని భాగస్వామ్య పార్టీల కార్యకర్తలు, నాయకులకు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిహార్లోని ఎన్డీఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అన్ని పార్టీలు కలిసి పోరాడాలని సందేశం పంపే ప్రయత్నం.రాహుల్ గాంధీ, తేజస్వీ యాదవ్ కలిసి చేపడుతున్న ఈ యాత్ర ఎస్ఐఆర్ ప్రధానాంశంగా జరుగుతోంది. బీజేపీ, దాని మిత్రపక్షాలు గత ఎన్నికల్లో ఓటర్ల జాబితాలో నకిలీ పేర్లను జోడించడం, ఈవీఎంల హ్యాకింగ్ ద్వారా ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేశాయని రాహుల్ గాంధీ పదేపదే ఆరోపిస్తున్నారు. ఈ యాత్ర ద్వారా కాంగ్రెస్, ఆర్జేడీ ఎన్నికల్లో న్యాయబద్ధత కోసం పోరాడుతున్నాయని ప్రజలకు సందేశం పంపేందుకు సిద్ధమయ్యాయి. అయితే ఈ యాత్రకు ఆర్జేడీ పూర్తి క్రెడిట్ తీసుకునేందుకు కాంగ్రెస్ అనుమతిస్తుందా అనేది ఒక పెద్ద ప్రశ్న? ఎందుకంటే బిహార్లో ఆర్జేడీ ఒక బలమైన పార్టీ. ఆ పార్టీ నేత తేజస్వీ యాదవ్కు యువత, వెనుకబడిన వర్గాలలో ప్రజాదరణ ఉంది. అయితే కాంగ్రెస్ మరోలా భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ యాత్రను ఆర్జేడీ నేతృత్వంలో జరిగినట్లు కాకుండా ఇండియా కూటమి ఉమ్మడి అజెండా చేపట్టాలని హస్తం పార్టీ కోరుకుంటోంది. ఈ యాత్రకు సంబంధించి కాంగ్రెస్, రాష్ట్రీయ జనతాదళ్ వేర్వేరు వీడియోలను రిలీజ్ చేశాయి. కాంగ్రెస్ వీడియోలో రాహుల్ గాంధీ ప్రముఖంగా కనిపిస్తుండగా, ఆర్జేడీ వీడియోలో తేజస్వీ యాదవ్ నాయకత్వం వహిస్తున్నట్లు కనిపిస్తుంది.

**యాత్ర షెడ్యూల్**

ఓట్ అధికార్ యాత్ర బిహార్ లోని పలు ప్రాంతాలను కవర్ చేస్తుంది. ఆగస్టు 17న ససారంలో ప్రారంభమైంది. ఆగస్టు 18న ఔరంగాబాద్, ఆగస్టు 19న గయా, నలందలో జరగనుంది. ఆగస్టు 20న విరామం. ఆగస్టు 21న షేక్ పురా, లఖిసరాయ్, ఆగస్టు 22న ముంగేర్, భాగల్పుర్, ఆగస్టు 23న కతిహార్, ఆగస్టు 24న పూర్నియా, అరారియాలో యాత్ర ఉంటుంది. ఆగస్టు 25న మళ్లీ యాత్రకు ఒక రోజు విరామం ఉంటుంది. ఆగస్టు 26న సుపాల్, మధుబని, ఆగస్టు 27న దర్భంగా, ముజఫర్ పుర్, ఆగస్టు 28న సీతామర్హి, మోతిహారి, ఆగస్టు 29న బెట్టియా, గోపాల్ గంజ్, శివాన్, ఆగస్టు 30న ఛప్రా, అరాలో యాత్ర జరుగుతుంది. సెప్టెంబర్ 1న పట్నాలో యాత్ర ముగుస్తుంది.

'బిహార్ ప్రజల ఓటు హక్కు కోసం రాహుల్ పోరాటం'

కేంద్ర ప్రభుత్వం, ఈసీ కుమ్మక్కై బిహార్ ఓటర్ల ఓట్లు దోచుకుంటున్నాయనేది నిరూపితమైన సత్యమని కాంగ్రెస్ ప్రతినిధి అసిత్ నాథ్ తివారీ ఆరోపించారు. బిహార్ కు చెందిన వ్యక్తుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తున్నారని, బయటి వ్యక్తుల పేర్లను ఓటర్ల జాబితాలో చేర్చుతున్నారని విమర్శించారు. "బిహార్ ప్రజల ఓటు హక్కు కోసం రాహుల్ గాంధీ పోరాడేందుకు ఈ యాత్ర చాలా ముఖ్యం. బిహార్ ప్రజలను కలవడం ద్వారా వారి ఓటు శక్తిని గ్రహించేలా చేయడానికి రాహుల్ ప్రయత్నిస్తున్నారు." అని అసిత్ నాథ్ తివారీ అన్నారు.

**కాంగ్రెస్-ఆర్జేడీమధ్య సమన్వయం :** ఇంకా అసెంబ్లీ ఎన్నికల సీట్ల పంపిణీ గురించి ఆర్జేడీ, కాంగ్రెస్ మధ్య ఇంకా ఏకాభిప్రాయం కుదరలేదు. అయినప్పటికీ రాహుల్ గాంధీ, తేజస్వీ యాదవ్ కలిసి ఓట్ అధికార్ యాత్రను చేపట్టడం బిహార్ రాజకీయాల్లో విప్లవాత్మక అడుగుగా ఆర్జేడీ భావిస్తోంది. రాహుల్, తేజస్వీ నాయకత్వంలో జరుగుతున్న ఈ యాత్ర బిహార్ రాజకీయాలను సమూలంగా మార్చేస్తుందని ఆర్జేడీ అధికార ప్రతినిధి ఎజాజ్ అహ్మద్ అభిప్రాయపడ్డారు. ఇండియా కూటమి బిహార్ ప్రజల ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడుతోందన్నారు. గతంలో మహాఘట్ బంధన్ ప్రభుత్వం చేసిన మంచి పనులను ఈ యాత్ర ద్వారా తెలియజేస్తామని పేర్కొన్నారు.

**బీజేపీ ఏమందంటే?**

రాహుల్ గాంధీ, తేజస్వీ యాదవ్ చేపడుతున్న ఓట్ అధికార్ యాత్రపై బీజేపీ విమర్శలు గుప్పించింది. ఈ యాత్రను రాజకీయ నాటకంగా అభివర్ణించింది. " రాహుల్, తేజస్వీ చేస్తున్న ఈ యాత్ర ఇద్దరు విఫలమైన రాజవంశ జోకర్ల సర్కస్ తప్ప మరొకటి కాదు. వారిద్దరూ బిహార్ ప్రజలకు మళ్లీ ఆటవిక రాజ్యం, అవినీతిని గుర్తు చేయడానికి వస్తున్నారు. ఎన్డీఏ నాయకత్వంలో బిహార్ అభివృద్ధిలో కొత్త శిఖరాలకు చేరుకుంటోంది. అందుకే విపక్షాలు ఓటమి నిరాశలతో నాటకాలు ఆడుతున్నాయి. ప్రజలు వారిని మళ్లీ వారిని తిరస్కరిస్తారు." అని బీజేపీ అధికార ప్రతినిధి నీరజ్ కుమార్ తెలిపారు.

**'క్రెడిట్ కోసం ఇరుపార్టీలు పోటీ' :** ఎస్ఐఆర్ విషయంలో అంతకుముందు బిహార్లో జరిగిన నిరసనల్లో రాహుల్ గాంధీ, తేజస్వీ యాదవ్ కొన్ని గంటలు మాత్రమే ఒకే వేదికపై కనిపించారని జర్నలిస్ట్ సునీల్ పాండే తెలిపారు. కానీ మొదటిసారిగా రాహుల్ గాంధీ పక్షం రోజుల పాటు బిహార్లో పర్యటిస్తున్నారని చెప్పారు. "ఎస్ఐఆర్ విషయంలో ఓటర్ల హక్కుల కోసం పోరాడటం గురించి రెండు పార్టీలు మాట్లాడుకుంటాయి. కానీ క్రెడిట్ తీసుకునే విషయానికొస్తే రెండు రోజుల క్రితం సుప్రీంకోర్టు ఎస్ఐఆర్ విషయంలో ఈసీని ఆదేశించింది. అదే రోజు తేజస్వీ యాదవ్ విలేకరుల సమావేశం నిర్వహించి ఈ పోరాటానికి క్రెడిట్ స్వయంగా తీసుకున్నారు. ఆర్జేడీ పోరాటానికి మద్దతు ఇచ్చినందుకు రాహుల్ గాంధీ, సోనియా గాంధీతో సహా ప్రతిపక్ష నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎస్ఐఆర్ విషయంలో కాంగ్రెస్ జాతీయ స్థాయిలో పోరాట క్రెడిట్ ను రాహుల్ గాంధీకి ఇవ్వాలని ప్రయత్నిస్తోంది. క్రెడిట్ ను పొందే విషయంలో ఆర్జేడీ, కాంగ్రెస్ బహిరంగంగా మాట్లాడకపోయినా అందుకు ప్రయత్నిస్తున్నాయి. " అని సునీల్ పాండే పేర్కొన్నారు.

**'ఐక్యత సందేశాన్ని ఇచ్చే ప్రయత్నం' :** బిహార్లో తన ఉనికిని బలోపేతం చేసుకోవాలని కాంగ్రెస్ కోరుకుంటుందని, కానీ ఆర్జేడీ లేకుండా దాని స్థానం బలహీనంగా ఉందని సీనియర్ జర్నలిస్ట్ కౌశలేంద్ర ప్రియదర్శి తెలిపారు. "ఈ ఏడాది బీహార్లో అసెంబ్లీ ఎన్నికలు కోసం ఆర్జేడీ, కాంగ్రెస్ ఇంకా సీట్లపై ఏకాభిప్రాయానికి రాలేదు. ఎస్ఐఆర్పై పోరాటం పేరుతో రెండు ప్రధాన పార్టీలు కలిసి బిహార్లోని ఓటర్ల వద్దకు వెళ్లి ఇండియా కూటమిలో అంతా బాగానే ఉందనే సందేశాన్ని ఇవ్వాలనుకుంటున్నాయి. రాహుల్ గాంధీ, తేజస్వీ 15 రోజుల పాటు బిహార్లోని వివిధ ప్రాంతాలలో పర్యటించడం ద్వారా ఓటర్లకు సందేశం పంపాలనుకుంటున్నారు. వారి ఉమ్మడి ప్రయాణంలో ఎంత భాగం ఓట్లుగా మారుతుందో అసెంబ్లీ ఎన్నికల తర్వాత మాత్రమే తెలుస్తుంది. కానీ ఇద్దరు నాయకులు కచ్చితంగా బీజేపీకి వ్యతిరేకంగా రాజకీయ పోరాటంలో ఉన్నామనే మెసేజ్ను ప్రజలకు ఇవ్వడంలో విజయం సాధిస్తారు" అని కౌశలేంద్ర ప్రియదర్శి పేర్కొన్నారు.

**ఈ ప్రయాణం ఎన్నికల సమీకరణాన్ని మారుస్తుందా?**

రాహుల్, తేజస్వీ యాత్ర ఇండియా కూటమి పెద్ద అవకాశంగా భావిస్తోందని సీనియర్ జర్నలిస్ట్ రవి ఉపాధ్యాయ్ అభిప్రాయపడ్డారు. "తేజస్వీ నితీశ్ కుమార్ను అలసిపోయిన ముఖ్యమంత్రిగా ప్రజల ముందు ప్రదర్శిస్తున్నారు. ఆయన బిహార్లోని ప్రతిచోటా వెళ్లి మార్పు గురించి మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ కూడా రాష్ట్రంలో తన స్థావరాన్ని బలోపేతం చేయడంలో నిమగ్నమై ఉంది. రాష్ట్ర అధ్యక్షుడి నుంచి రాష్ట్ర ఇన్చార్జ్ వరకు అందరినీ మార్చడానికి ఇదే కారణం. రాహుల్ గాంధీ నిరంతరం బిహార్లో పర్యటిస్తున్నారు. ఈ ఓటర్ల హక్కుల యాత్ర విజయవంతమైతే, 2025 అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి కొంత ప్రయోజనం పొందవచ్చు." అని రవి ఉపాధ్యాయ్ స్పష్టం చేశారు.

**బిహార్ వాసులకు రాహుల్ విజ్ఞప్తి :** ఓట్ అధికార్ యాత్రకు ముందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బిహార్ ప్రజలకు కీలక విజ్ఞప్తి చేశారు. "ఆగస్టు 17 నుంచి బిహార్ భూమి నుంచి ఓటు దొంగతనానికి వ్యతిరేకంగా మేము ప్రత్యక్ష పోరాటాన్ని ప్రారంభిస్తున్నాం. ఇది కేవలం ఎన్నికల సమస్య కాదు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, ఒక వ్యక్తి, ఒక ఓటు అనే సూత్రాన్ని రక్షించడానికి నిర్ణయాత్మక పోరాటం. దేశవ్యాప్తంగా స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను మేము కోరుతున్నాం. యువత, రైతులు, కార్మికులు, ప్రతి పౌరుడు ఈ ప్రజా ఉద్యమంలో చేరండి. బిహార్ యువత అందరూ వచ్చి ఈ యాత్రకు మద్దతు ఇవ్వాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను." అని రాహుల్ గాంధీ కోరారు.

## రాజ్యాంగాన్ని ధ్వంసం చేసేందుకు బిజేపి, ఆర్ఎస్ఎస్ యత్నం

**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ**





పట్నా : భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేసేందుకు ఆర్ఎస్ఎస్, బీజేపీ యత్నిస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్గాంధీ ఆరోపించారు. దేశ రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకే 'ఓటర్ అధికార్ యాత్ర'ను ప్రారంభించామని ఆయన వెల్లడించారు. యావత్ దేశంలో అసెంబ్లీ, లోక్సభ ఎన్నికల సందర్భంగా ఓట్ల చోరీ జరిగిందన్నారు. ఆదివారం రోజు బిహార్లోని ససారంలో 'ఓటర్ అధికార్ యాత్ర'ను ప్రారంభించే ముందు లోక్సభ విపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్గాంధీ మాట్లాడారు. 'ఓటరు జాబితా సమగ్ర సవరణ' పేరుతో బిహార్లో ఓట్లను తొలగించేందుకు కేంద్రంలోని మోదీ సర్కారు, ఎన్నికల సంఘం (ఈసీ) కొత్త కుట్రకు తెరతీశాయని ఆయన వ్యాఖ్యానించారు. బిహార్లో ఓట్ల చోరీకి పాల్పడేందుకు వాళ్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశాన్ని ఇవ్వబోమన్నారు. పేదల చేతిలో ఉన్న ఏకైక శక్తి ఓటుహక్కు మాత్రమేనని, దాన్ని వారికి దూరంగా కాకుండా చూస్తామని ఆయన పేర్కొన్నారు.

# రాహుల్‌జీ! ఆధారాలు చూపండి

● నిరాధార ఆరోపణలకు ఎలక్షన్ కమిషన్ భయపడదు ● కొన్ని పార్టీలు సర్‌పై తప్పుడు ప్రచారాలు
● రాజకీయ పార్టీల మధ్య ఈసీ ఎన్నడూ వివక్ష చూపదు ● సీఈసీ జ్ఞానేశ్ కుమార్

న్యూఢిల్లీ : బిహార్ ఓటర్ల జాబితాలోని లోపాలను తొలగించడమే లక్ష్యంగా 'ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ' (ఎస్ఐఆర్) చేపట్టామని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ అన్నారు. అయితే కొన్ని పార్టీలు దాని గురించి తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నాయని, ఇది తీవ్ర ఆందోళనకరమైన విషయమని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి బిహార్లో ఓటు చోరీకి వ్యతిరేకంగా 'ఓటర్ అధికార్ యాత్ర' చేపట్టిన నేపథ్యంలో సీఈసీ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

**ఆరోపణలు నిరాధారం**

విలేకరుల సమావేశంలో మాట్లాడిన సీఈసీ జ్ఞానేశ్ కుమార్, డబుల్ ఓటింగ్, ఓటు చోరీ ఆరోపణలు నిరాధారమైనవి అన్నారు. ఎస్ఐఆర్ను అత్యంత పారదర్శకంగా చేయడానికి తమ అధికారులు చాలా కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సహా ఇండియా కూటమిలోని పార్టీలపై ఆయన పరోక్షంగా విమర్శలు సంధించారు."కొన్ని పార్టీలు, వాటి నాయకుడులు బిహార్ ఎస్ఐఆర్ గురించి తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారు. ఇది తీవ్ర ఆందోళన కలిగించే అంశం. బిహార్ ముసాయిదా ఓటరు జాబితాపై అన్ని రాజకీయ పార్టీలు తమ వాదనలు, అభ్యంతరాలను వ్యక్తం చేయాలని ఈసీ కోరుతోంది. దీనికి ఇంకా 15 రోజుల సమయం ఉంది. ఎన్నికల కమిషన్ తలుపులు అందరికీ తెరిచే ఉన్నాయి. బూత్ స్థాయి అధికారులు, ఏజెంట్లు అందరూ అత్యంత పారదర్శకంగా కలిసి పనిచేస్తున్నారు. వాస్తవానికి రాజకీయ పార్టీల మధ్య ఈసీ ఎలాంటి వివక్ష చూపదు. పాలక, ప్రతిపక్ష పార్టీలు రెండింటినీ ఎన్నికల కమిషన్ సమానంగా చూస్తుంది. 45 రోజుల్లో ఎలాంటి ఎన్నికల పిటిషన్లు వేయకుండా, కేవలం ఓటు చోరీ జరిగిందంటూ ఆరోపణలు చేస్తుండడం రాజ్యాంగాన్ని అవమానించడమే." సీఈసీ చెప్పారు.

**ఈసీ భయపడదు!**

డబుల్ ఓటింగ్, ఓటు చోరీ అనే నిరాధార ఆరోపణలకు ఈసీ కానీ, ఓటర్లు కానీ భయపడరు అని సీఈసీ అన్నారు. కొందరు ఆడుతున్న రాజకీయాల గురించి ఈసీ పట్టించుకోదని స్పష్టం చేశారు. బిహార్లో చేపట్టిన ఎస్ఐఆర్కు వ్యతిరేకంగా, ఓటు చోరీ జరిగిందంటూ కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు 'ఓటర్ అధికార్ యాత్ర' చేపట్టిన నేపథ్యంలో సీఈసీ ఈ వ్యాఖ్యలు చేశారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదివారం మాట్లాడుతూ ఈసీపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్నికల కమిషన్ అధికార బీజేపీతో కుమ్మక్కై ఓట్లను, ఎన్నికలను చోరీ చేస్తోందని అన్నారు.ఎన్నికల కమిషన్ తలుపులు అందరికీ తెరిచే ఉన్నాయి. బూత్ స్థాయి అధికారులు, ఏజెంట్లు అందరూ అత్యంత పారదర్శకంగా కలిసి పనిచేస్తున్నారు. బిహార్లో ఎస్ఐఆర్ చేపట్టి ఓటర్ల చేర్పులు, తొలగింపులు చేసి అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించడానికి బీజేపీ, ఈసీ కుట్ర పన్నాయని అన్నారు. అయితే ఆ కుట్రను ఇండియా కూటమి కచ్చితంగా అడ్డుకుంటుందని చెప్పారు.



## న్యూయార్క్ సిటీలో కాల్పుల కలకలం

**ముగ్గురు మృతి, 11 మందికి గాయాలు!**



న్యూయార్క్ : అమెరికాలో మరోసారి కాల్పులు కలకలం సృష్టించాయి. ఆదివారం తెల్లవారుజామున న్యూయార్క్ నగరంలో రద్దీగా ఉండే ఓ క్లబ్లో జరిగిన కాల్పుల్లో ముగ్గురు వ్యక్తులు మరణించగా, మరికొందరు గాయపడ్డారు. చిన్నగా మొదలైన వివాదం తర్వాత.. ఈ ఘటన జరిగినట్టుగా తెలుస్తోంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. న్యూయార్క్లోని బ్రూక్లిన్లో నైట్క్లబ్లో రాత్రిపూట జరిగిన కాల్పుల్లో ముగ్గురు మరణించగా, ఎనిమిది మంది గాయపడ్డారని న్యూయార్క్ పోలీసులు తెలిపారు. ఈ సంఘటనలో కొందరు దుండగులు ఉన్నారని తెలుస్తోంది. బ్రూక్లిన్లోని క్రౌన్ హైట్స్ పరిసరాల్లోని టేస్ట్ ఆఫ్ ది సిటీ లాంజ్ నైట్ క్లబ్ వద్ద తెల్లవారుజామున 3:30 గంటలకు ముందు వివాదం జరిగింది. ఆ తర్వాత కొందరు దుండగులు తమ దగ్గర ఉన్న గన్తో కాల్పులు జరిపి ముగ్గురు వ్యక్తులను చంపారు.న్యూయార్క్ నగరంలో జరిగిన భయంకరమైన కాల్పుల ఘటన ఇది అని అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఘటన జరిగిన ప్రాంతం పోలీసుల అదుపులో ఉంది.ముగ్గురు పురుషులు కాల్పుల్లో అక్కడికక్కడే మరణించారు. బాధితుల్లో 27, 35 సంవత్సరాల వయస్సు గల ఇద్దరు పురుషులు ఉన్నారు. మరో వ్యక్తి గురించి వివరాలు తెలియాల్సి ఉంది. అధికారులు నిందితుల కోసం సీసీటీవీలను పరిశీలిస్తున్నారు.'న్యూయార్క్ నగరంలో ఏడు నెలల్లో కాల్పుల సంఘటనలు, కాల్పుల బాధితుల సంఖ్య అత్యల్పంగా ఉంది. ఇది ఈ ఉదయం జరిగిన ఒక భయంకరమైన విషయం. మేం దర్యాప్తు చేసి ఏం జరిగిందో చెప్తాం. నిందితులను గుర్తిస్తాం.' అని పోలీస్ అధికారి జెస్సికా టిష్ చెప్పారు.

## గవర్నర్‌పై స్టాలిన్ విమర్శలు..

**మరోసారి బయటపడ్డ విభేదాలు**



చెన్నై : తమిళనాడు ప్రభుత్వానికి, ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి కి మధ్య కొంతకాలంగా అభిప్రాయ భేదాలు కొనసాగుతున్నాయి. తాజాగా అవి మరోసారి బహిర్గతం అయ్యాయి. ప్రతిపక్షాల కంటే గవర్నర్ చౌకబారు రాజకీయాలు చేస్తున్నారని ఎంకే స్టాలిన్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆదివారం సాంఘిక సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.'ప్రతిపక్షాలు చేసే విమర్శలపై నాకు ఆందోళన లేదు. ఎందుకంటే రాజకీయాల్లో అవన్నీ సహజం. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం నియమించిన గవర్నర్ రవి.. వారి కంటే చౌకబారు రాజకీయాలు చేస్తున్నారు. రాజ్భవన్లో ఉండి అధికార డీఎంకేకు వ్యతిరేకంగా అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రం ప్రతిపాదించిన బిల్లులను ఆయన ఆమోదించరు. తమిళ గీతాన్ని అగౌరవపరుస్తారు. కానీ, రాష్ట్రంలో విద్య, శాంతి భద్రతలు, మహిళ భద్రతపై నిరాధారమైన ఆరోపణలు చేసి భయాందోళనలు సృష్టిస్తారు' అని ఆరోపించారు.



ప్రపంచాన్ని మార్చాలంటే శక్తిమంతమైన ఆయుధం చదువొక్కటే!
ఆళ్ళ దాక్షాయణి



వేలాది వ్యర్థమైన మాటలు వినటం కన్నా, శాంతిని, కాంతిని ప్రసాదించే మంచిమాట ఒక్కటి చాలు! ఉన్నవ లక్ష్మీనారాయణ



ఎంత సేపు చదివామన్నది ముఖ్యం కాదు, ఎంత శ్రద్ధగా చదివామన్నదే ముఖ్యం.
ఉలిమిరి రామలింగస్వామి



# కృష్ణానది జలాలు సముద్రం పాలు

● నీటి నిల్వ సామర్థ్యం సన్నగిల్లుతున్న జలాశయాలు ● నిల్వ తక్కువ, సముద్రం పాలయ్యేది ఎక్కువ ● శ్రీశైలం, నాగార్జునసాగర్ డ్యాంలలో పెరుగుతున్న పూడిక ● నదీ జలాలను నిల్వ చేద్దామనే ఆలోచన లేని ప్రభుత్వాలు ● ఏటా వేసవి వస్తే నీటి కోసం కటకట ● కృష్ణ వరద నీరంతా బంగాళాఖాతంలోకి దారి ● నీళ్లు వృథా అవుతున్న పట్టించుకోని పాలకులు



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : కృష్ణానది ఎగువ. పరివాహక ప్రాంతాల నుంచి వచ్చే వరద నీరు బంగాళాఖాతంలో కలుస్తోంది. వందలాది టిఎంసిల నీరు సముద్ర గర్భంలో కలిసిపోవడమే తప్ప ఆ నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం మన రాష్ట్రంలో ఉన్న జలాశయాలకు లేదు. కృష్ణానది పరివాహక ప్రాంతంలో కర్ణాటకలో ఆల్మట్టి, ఆంధ్రాలో తుంగభద్ర, శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజీ జలాశయాలు ఉన్నాయి. ఈ జలాశయాల్లో నిర్ణీత సమర్ధంలోని నీటిని నిర్వచేసుకుని అవకాశం ఉంది. కృష్ణా నదికి ఎగువన కర్ణాటక, మహారాష్ట్ర, ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిస్తే ఆ ఆ నీరు కృష్ణా నది గుండా ప్రవహించి చివరకు కృష్ణాజిల్లా హంసలదీవి వద్ద బంగాళాఖాతంలో కలుస్తోంది. వర్షాకాలంలో వచ్చే వరదల ఉధృతి వల్ల ఆల్మట్టి నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు కృష్ణా నదిపై ఎన్ని ప్రాజెక్టులు ఉన్నాయో అన్ని ప్రాజెక్టులు పూర్తిగా జడ కళతో సుందరించుకుని నిండుకుండలా తొణి కిసలాడుతుంటాయి. అయితే కృష్ణా నదికి వరద వస్తే వేలాది టీఎంసీల నీరు వృధాగా సముద్రం పాలవుతోంది. ఈ నీటిని నిర్వచేసుకునే సామర్థ్యం మనకు లేదు. అందువల్ల ప్రతి ఏటా వేసవి వస్తే ఆంధ్ర, అటు తెలంగాణ రాష్ట్రాల్లో నీటి సమస్య ఏర్పడుతోంది. ఇక తుంగభద్ర, శ్రీశైలం, నాగార్జునసాగర్ అన్ని జలాశయాల్లో కలిపి సుమారు 600 టిఎంసిల నీటిని మాత్రమే నీవు చేసుకునే సామర్థ్యం ఉంది. ఈ నీటిని ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలు బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం నీటిని వినియోగించుకుంటాయి. ఈ రెండు రాష్ట్రాల మధ్య తరచూ జలవివాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయి. వృధాగా పోతున్న కృష్ణానది జలాలను నిల్వ చేసుకునే సామర్థ్యం లేదు. అంతేకాదు గత కొన్ని సంవత్సరాల నుండి తుంగభద్ర, శ్రీశైలం, నాగార్జునసాగర్, డ్యాం లలో పూడిక పేరుకుపోయి నానాటికి నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం తగ్గిపోతుంది నిపుణులు హెచ్చరిస్తున్నారు. నీటి కోసం రెండు తెలుగు రాష్ట్రాలు తన్నుకుంటున్నాయే తప్ప జలాశయాల్లో పూడిక తీసి పూర్తి నిల్వ సామర్థ్యంలో నీటిని నిల్వ చేద్దామని ఆలోచన లేకపోవడం విడ్డూరమే. ప్రతి ఏటా వర్షాకాలంలో దాదాపు 2500 నుంచి వేల టీఎంసీల నీరు సముద్రం పాలవుతోంది. ఈ లెక్కలు ప్రభుత్వానికి కూడా తెలుసు. పులిచింతల ప్రాజెక్టు సామర్థ్యాన్ని మొదట్లోనే పెంచుకుంటే మరో 30 నుండి 40 టీఎంసీల నీటిని నిలువ చేసుకునే అవకాశం ఉండేది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు లో కేవలం 49 టీఎంసీల నీటిని మాత్రమే నిలువ చేసుకుని అవకాశం ఉంది. అంతకన్నా ఒక్క టీఎంసీ నీరు ఎక్కువ డ్యామ్ లోకి చేరిన కృష్ణా బ్యారేజీలకు వదిలి సముద్రంలోకి పంపడం తప్ప రెండో మార్గం లేదు. ఇక శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాలకు అనుబంధంగా ఉన్న కాల్వలోకి కొంత నీటిని మాత్రమే వదిలే అవకాశం ఉంది. దీంతో రెండు రాష్ట్రాలు నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుకొని అవకాశం లేకుండా పోయింది.

**60 రోజుల్లో 975 టీఎంసీలు సముద్రం పాలు**

రాష్ట్రంలో ఈ నీటి సంవత్సరంలో కేవలం 69 రోజుల్లో 954 టీఎంసీల నీరు సముద్రంలో పోతుంది. గత ఐదు సంవత్సరాల నుండి సగటున లెక్కలు వేసి సముద్రం పాలవుతున్న నీటి లెక్కలు తేల్చారు. ఇదే సమయంలో గోదావరి, కృష్ణా, వంశధార నదుల కింద ఉన్న ఆయకట్టుకు మనం వినియోగించుకున్న నీళ్లు 102 టీఎంసీలే. ఇది కాక శ్రీశైలం నుంచి హంద్రీనీవా, ఎస్ఆర్బీసీ ద్వారా రాయలసీమ జలాశయాలకు మరికొన్ని నీళ్లు మళ్లించారు. ఈ స్థాయిలో నీళ్లు సముద్రం పాలవుతుండటంతో పోలవరం-బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టు, దాని ప్రయోజనాలపై పెద్దఎత్తున చర్చ జరుగుతోంది.. గోదావరిలో సగటున 3,000 టీఎంసీలు ప్రతి ఏటా సముద్రంలోకి వృథాగా పోతుంటే, కృష్ణాలో అది ప్రస్తుత 60 ఏళ్ల లెక్కలను పరిగణనలోకి తీసుకుని సగటున 712 టీఎంసీలుగా లెక్కించారు. గడిచిన 15 ఏళ్లలో కృష్ణాలో సగం సంవత్సరాల పాటు నీటి కొరత ఏర్పడింది. ఎప్పుడో సీజన్ చివర్లో కొద్ది మొత్తం నీళ్లు వచ్చిన సందర్భాలు అనేకం.

కృష్ణాలో ఎగువ ప్రాజెక్టుల నిర్మాణం, ఎగువ రాష్ట్రాల నీటి వినియోగం పెరిగిపోవడంతో 75% విశ్వసనీయత వద్ద జలాల లభ్యతే కష్టమైపోతోంది. ఎగువన



నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల్లో పూర్తి స్థాయి వినియోగం ఉంటే ఈ నీళ్లూ కరవే. ఈ పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్కు గోదావరి వరద జలాల సద్వినియోగం ఒక్కటే సరైన మార్గమని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంటోంది. ప్రస్తుత నీటి సంవత్సరాన్ని పరిగణనలోకి తీసుకున్నా గోదావరి జలాలు ఇప్పటికే 865 టీఎంసీలు సముద్రంలో కలిసిపోయాయి. పోలవరం బనకచర్ల అనుసంధానానికి మళ్లించేందుకు ప్రతిపాదిస్తున్నది కేవలం 200 టీఎంసీలే కావడం గమనార్హం.

**గోదావరి ఎందుకు ప్రత్యామ్నాయం?**

కృష్ణాలోనూ వరద జలాలు మిగిలిపోతున్నా గోదావరి ఎందుకు ప్రత్యామ్నాయంగా ఎంచుకుంటున్నారన్నది కీలకమైన అంశం. కృష్ణాలో వరుస కరవులు సంభవిస్తున్నాయి. 60 సంవత్సరాల పాటు కృష్ణానదిపై ఆంధ్రప్రదేశ్ ఆధారపడదగ్గ పరిస్థితులు కనిపించడం లేదు. మరో వైపు గోదావరిలో 15 నుంచి 25 రోజుల వ్యవధిలోనే 2,500 టీఎంసీలు సముద్రంలో కలిసిపోతున్నాయి. దిగువ గోదావరిలోని మూడు ఉప బేసిన్ల నుంచి అధిక వరద జలాలు లభ్యమవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో గోదావరిలో అత్యంత దిగువ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్కు వరద జలాలను వినియోగించుకునే హక్కు ఉందనేది రాష్ట్ర వాదన. గోదావరి వరద జలాలను ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టుకు వినియోగించుకోవాలనేది ఎప్పటిదో ఆలోచన. విభజన చట్టం రూపకల్పన సమయంలోనూ గోదావరిలో ఏపీ ప్రతిపాదిత ప్రాజెక్టుల వివరాలు సమర్పించారు. మరో వైపు వంశధారలో సైతం నీళ్లు వృథాగా పోతున్నా నేరడి బ్యారేజ్ నిర్మాణానికి సమస్యలు ఎదురవుతున్నాయి. వంశధార ట్రైబ్యునల్ తుది తీర్పు ఖరారైనా నోటిఫికేషన్ ఇవ్వడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గుండ్రేవుల వంటి ప్రాజెక్టులకు అంతర్రాష్ట్ర సమస్యలు పరిష్కరించుకుని ముందుకు తీసుకువెళ్లేందుకు చూడాలి. వైకుంఠపురం, ప్రకాశం బ్యారేజ్ల దిగువన మరో రెండు బ్యారేజ్ల నిర్మాణానికి గతంలో ఉన్న ప్రతిపాదనలకు కార్యరూపం ఇస్తే భవిష్యత్తులో కృష్ణా నది నీరు సముద్రం పాలు కాకుండా ఆపవచ్చు.

## విలీన మండలాల మహిళలకు ఉచిత ప్రయాణం దూరం




ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : కూటమి ప్రభుత్వం మహిళల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'స్త్రీ శక్తి' పథకం అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోని విలీన మండలాల్లో అమలు కావడం లేదు. కూనవరం, వీఆర్పురం, ఎటపాక, చింతూరు మండలాలు అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో ఉండటంతో ఆయా మండలాల్లోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి రాలేదు. ఈ మండలాలకు వచ్చే ఆర్టీసీ బస్సులు తెలంగాణలోని భద్రాచలం వరకు రాకపోకలు సాగిస్తున్నాయి. వీటిని అంతర్రాష్ట్ర సర్వీసులుగా ఆర్టీసీ అధికారులు చూపుతున్నారు. ఈ బస్సుల్లో రెండు కిలోమీటర్లు ప్రయాణిస్తే భద్రాచలం పట్టణం వస్తుంది. మిగతా ప్రయాణమంతా ఏపీలో సాగుతుంది. అయినా అధికారులు వీటిని అంతర్రాష్ట్ర సర్వీసులుగా పరిగణించడంతో నాలుగు మండలాల మహిళలకు ఉచిత బస్సు అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. ఏపీలోని చివరి స్టాప్ వరకైనా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని మహిళలు కోరుతున్నారు.

## పొంగిపొర్లుతున్న పోచారం ప్రాజెక్టు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: కామారెడ్డి -మెదక్ జిల్లా సరిహద్దులో గల పోచారం ప్రాజెక్టు పొంగిపొర్లుతున్నది. నాగిరెడ్డిపేట మండలంలో గల పోచారం ప్రాజెక్టుకు ఎగువ నుంచి భారీగా వరద వస్తున్నది. వచ్చిన వరద వచ్చినట్లే దిగువకు ఉప్పొంగి ప్రవహిస్తోంది. పోచారం నుంచి దిగువకు వెళ్తున్న వరద నీరు నేరుగా నిజాంసాగర్ ప్రాజెక్టుకు చేరుకోనుంది. కాగా, తెలంగాణలో గతవారం రోజుల నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వర్షాలకు వరదలు పోటెత్తాయి. ఇప్పటికే వర్షాలకు పలు జిల్లాలు అతలాకుతలమయ్యాయి. ఈ క్రమంలో వాతావరణశాఖ కీలక హెచ్చరికలు చేసింది. రాగల మూడురోజులు భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. కొన్ని జిల్లాలకు రెడ్ అలెర్ట్, మరికొన్ని జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదివారం కొత్తగూడెం, హన్మకొండ, మహబూబాబాద్, ములుగు, వరంగల్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది

# రాష్ట్రంలో వ్యవసాయ కూలీలకు ఫుల్ డిమాండ్.!

● రేట్లు పెరిగినా దొరకని కూలీలు ● భారీ వర్షాల వల్ల పొలాల్లో పెరిగిన పనులు ● భారంగా మారిన వ్యవసాయం



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : ఈ ఏడాది వ్యవసాయ పనులు చేయడానికి కూలీల కొరత తీవ్రంగా ఉంది. దీంతో పది జిల్లాల్లో కూలీలు అందుబాటులో లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా కోస్తా జిల్లాల్లో ఈ పరిస్థితి ఉంది. గత వారం నుండి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో రైతులకు కూలీల అవసరం వచ్చింది. ఒక్కొక్క కూలికి రోజుకు రూ.700 ఇస్తామని చెబుతున్న వారు దొరకడం కష్టంగా మారింది. ఈ ఏడాది పలు జిల్లాల్లో. వేద పద్ధతిలో వరి పంట సాగు చేశారు. అయితే ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల చాలా జిల్లాల్లో. వేద పద్ధతిలో నాటిన వరి పొలాలు దెబ్బతిన్నాయి. పూర్తిగా వరి పంట పనులు దెబ్బతిన్నచోట ఇప్పుడు నార్లు పోసి మళ్లీ నాట్లు వేసేందుకు రైతులు సమాయత్తమవుతున్నారు. గత పది రోజుల క్రితం వర్షాలు లేక ఇబ్బంది పడ్డ రైతులు ఇప్పుడు భారీ వర్షాలతో అల్లాడిపోతున్నారు.కొన్ని జిల్లాల్లో రైతులు వరి నార్లు పోసుకునే పనిలో ఉన్నారు. దీనివల్ల. ఎకరానికి రూ. 8 నుంచి రూ.10 వేల వరకు అందంగా ఖర్చులు అవుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. పత్తి, మిర్చి పంటల సాగులో కూడా ఈ ఏడాది వ్యవసాయ ఖర్చులు పెరిగే అవకాశం ఉందని అన్నదాతలు చేస్తున్నారు. కొన్నిచోట్ల ఎద పద్ధతిలో వరి విత్తనాలు నాటినా, చాలాచోట్ల వర్షాల మూలంగా విత్తనాలు నాటలేక పోయారు.గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఉమ్మడి కృష్ణా జిల్లాలో వ్యవసాయ కూలీలకు తీవ్ర కొరత ఏర్పడింది, సాగు విస్తీర్ణం ప్రతి ఏటా పెరుగుతుండటంతో కూలీలు దొరకడం కష్టతరంగా మారింది, దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.విత్తనాలు నాటే సమయంలో కూలీలకు డిమాండ్ ఏర్పడటంతో రోజుకు రూ.700 వరకు కూలీ చెల్లించే పరిస్థితులు ఏర్పడ్డాయి, దీనివల్ల వ్యవసాయంలో ఖర్చులు పెరిగి గిట్టుబాటు కాక రైతులు ఆర్థికంగా ఈ ఏడాది వరి విత్తనాలు ఎదబెట్టే సమయంలో వర్షాలు ఎక్కువగా ఉండటంతో రైతులు మళ్లీ నారులు పోయడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. . ఈ జిల్లాల్లో.అత్యధికంగా సుమారు లక్షల ఎకరాల్లో సాగువుతున్న పత్తి పంటకు, 3 లక్షల ఎకరాల్లో సాగవుతున్న వరి పంటలకు విత్తనాలు నాటేందుకు, నాట్లు వేసేందుకు కూలీలు దొరకడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయంలో అదునూతన యంత్రాలు అందుబాటులో ఉన్నా వాతావరణ పరిస్థితులు సహకరించక పోవటంతో ఈ ఏడాది కూలీలతోనే వ్యవసాయ పనులు చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు చెబుతున్నారు.

గత ఐదేళ్ల క్రితం వచ్చిన కరోనా ప్రభావంతో పట్టణాలు విడిచి గ్రామాలకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వలస కూలీలు ఇప్పటివరకు అదే గ్రామాల్లో ఉండి వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇప్పుడు వలస కూలీలు కూడా తమ స్వగ్రామాలకు వెళ్లిపోయినట్టు తెలుస్తోంది.తమకున్న ఎకరం, రెండెకరాల భూమిని సాగుచేసుకొని పల్లెలోనే బతుకుదామనే నిర్ణయానికి వచ్చారు, వాతవారణం సహకరించడం, సకాలంలో వర్షాలు కురియడంతో నేల తల్లిని నమ్ముకుని పొలం పనులు మొదలు పెట్టారు, ఈ మార్పులతో రాష్ట్ర వ్యవసాయంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి, సాగు విస్తీర్ణం పెరుగుతుండటంతో ఒక్క సారిగా కూలీల కొరత ఏర్పడింది, గతంలో కూలీలుగా ఉన్న వారు ప్రస్తుతం స్వయంగా భూములు సాగు చేస్తుండటంతో కూలీలు దొరకని పరస్థితి ఏర్పడింది, దీంతో విత్తనాలు నాటే సమయం దాటి పోతుందని రైతులు

**ఆందోళనచెందుతున్నారు.పత్తి , వరి పంటలకు కూలీల కష్టాలు**

అత్యధికంగా ఉన్నాయి సాగవుతున్న లక్షల ఎకరాల పత్తి, నాలుగు లక్షల ఎకరాల్లో వరి పంటలకు కూలీ కష్టాలు ఏర్పడ్డాయి భారీ వర్షాలు కురవడంతో పలుచోట్ల పొలాల్లో నీరు నిలిచిపోయింది. అందుకుని బయటకు పంపడానికి కూలీలు అవసరమయ్యారు. కానీ కూలీల కొరత ఏర్పడడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఈ సమయంలో పత్తి పంట పెరుగుతున్న దశలో వర్షాలు రావటం కొంత ఇబ్బందిగా మారింది.పత్తి పొలాలు కొన్నిచోట్ల ఉరికేత్తే ప్రమాదం ఏర్పడింది. వరి సాగులో డ్రం సీడ్ పద్దతి చేపట్టేందుకు సరిపడా యంత్రాలు రైతుల చెంత లేకపోవడంతో కూలీలను ఆశ్రయించాల్సి వస్తుంది. సరిపడా కూలీలు లేకపోవడంతో పంటలను సరైన సమయాల్లో సాగుచేయలేని పరిస్థితులు ఏర్పడ్డాయి.

**రూ.750 వరకు డిమాండ్‌చేస్తున్న కూలీలు**

గతంలో కూలీలుగా ఉన్న చాలా మంది ప్రస్తుతం తమకున్న ఎకరం, రెండెకరాలను సాగు చేయడం, లేదా కౌలుకు భూమి తీసుకొని సాగు చేయడం వంటి చర్యలు చేపడుతున్నారు. పట్టణాల్లో ఉపాధి కోల్పోయిన యువత పొలంబాట పట్టడంతో సాగు విస్తీర్ణం పెరిగింది. స్వయంగా సాగు పనులు చేపట్టడంతో ముందుగా సొంత పొలంలో పనులు పూర్తయ్యాకే ఇతరుల పొలంలో కూలీలు వెళుతున్నారు, దీంతో ఒక్క సారిగా కూలీల డిమాండ్ పెరిగింది. రోజుకు రూ.700 చెల్లిస్తే కూలీలు పనుల్లోకి వస్తున్నారు, కూలీ కొరత తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో ముందస్తుగా అడ్వాన్స్ ఇచ్చి మరీ వ్యవసాయ పనులకు తీసుకువెళ్తున్నారు. దీంతో వ్యవసాయ పనుల్లో ఈ ఏడాది కూలీల డిమాండ్ బాగా పెరిగింది.మన జిల్లాలో గ్రామాల్లో బి కూలీలు ఈ ఏడాది కొత్తగా సాగు పనులు చేపట్టారు, వాళ్ల పొలంలో పనులు పూర్తయ్యాకే ఇతరుల పొలంలో కూలీకి వస్తున్నారు. దీంతో కూలీకి డిమాండ్ బాగా పెరిగింది. సరైన సమయంలో విత్తనాలు నాటుతామో లేదో అనే ఆందోళన ఏర్పడుతోందని కొంతమంది రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..రోజుకు రూ.700ల వరకు కూలీలు డిమాండ్ చేస్తున్నారు.

ఇంత మొత్తంలో కూలి చెల్లించిన కూలీల కొరత మాత్రం తీరటం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంతో పోల్చుకుంటే అది కూలీ ధలు కూడా భారీగా పెరిగాయి, రోజుకు రూ.700 చెల్లిస్తే కాని కూలీలు రావడం లేదు, దీంతో పెట్టుబడి ఖర్చులు గతేడాదికంటే ఈ సారి బాగా పెరిగాయి, ఈ ఏడాది ఎరువులు, పురుగు మందుల రేట్లు పెరగడం ఎరువులు బ్లాక్ మార్కెట్లో అమ్మకాలు చేయటం వంటి పరిస్థితి వల్ల వ్యవసాయ ఖర్చులు కూడా భారీగా పెరిగినట్లు రైతులు చెబుతున్నారు. కాని మద్దుతు ధర మాత్రం తగ్గటం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేక పంట చేతికి వచ్చే టైం లో ఇదే పరిస్థితి వస్తోందని రైతులు చెబుతున్నారు.

## దేశ న్యాయవ్యవస్థ వీరాభిమన్యుడిలా పోరాడుతోంది

● ఈ జ్యుడీషియరీ ప్రజాస్వామ్యాన్ని కాపాడుతుందనే విశ్వాసం ఉంది ● సీపీఐ జాతీయ నాయకులు నారాయణ



తెలంగాణ బ్యూరోప్రతినిధి : ప్రస్తుతం భారతదేశ న్యాయవ్యవస్థ వీరాభిమన్యుడిలా పోరాడుతోందని సీపీఐ నారాయణ అన్నారు. అంతిమంగా ఈ జ్యుడీషియరీ భారతదేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడుతుందనే విశ్వాసం ఉందని చెప్పారు. ఒకవైపు రాష్ట్రపతిని, మరోవైపు ఎన్నికల కమిషన్ను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తన చేతుల్లో పెట్టుకుందని ఆయన ఆరోపించారు. ఈసీని, ఈడీని, సీబీఐని గ్రిప్లో పెట్టుకొన్నారని విమర్శించారు. జ్యుడీషియరీ ఒకటే న్యాయాన్ని నిలబెట్టేందుకు కృషి చేస్తున్నదని నారాయణ చెప్పారు. నామినేటెడ్ గవర్నర్లుగా నియమించబడిన వారు ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను శాసిస్తున్నారని ఆరోపించారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ఉన్న రాష్ట్రాలలో తప్ప మిగిలిన అన్ని చోట్ల పాలక ప్రభుత్వాలపై గవర్నర్లు దాడి చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికైన ప్రభుత్వాలని గౌరవించాలని జుడీషియరీ కూడా చెబుతున్నప్పటికీ, అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రపతి అనటం విచారకరమని అన్నారు.దేశంలోని ప్రధాన బాడీలలో రాష్ట్రపతి, ఎన్నికల సంఘం, జ్యుడీషియరీ, నీతి అయోగ్, సీబీఐ ప్రధానమైనవని చెప్పారు. అందులో నాలుగింటిని మోడీ సర్కార్ మింగేసిందని అన్నారు. ఇందులో జ్యుడీషియరీ మాత్రమే మిగిలిందని చెప్పారు. 'దేశంలో ప్రజాస్వామ్యం కిందిస్థాయిలో చాలా బలంగా మిగిలి ఉంది. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన చారిత్రక నేపథ్యం ఉంది. ప్రజాస్వామ్యాన్ని, జ్యుడీషియరిని కాపాడుకునేందుకు తప్పనిసరిగా పోరాడుతాం' అని నారాయణ అన్నారు. సెంట్రల్లో కూడా క్రైసిస్ వచ్చే ప్రమాదం ఉందని, దాన్ని అధిగమించాలంటే దేశంలో ఉన్న బీజేపీ వ్యతిరేక శక్తులన్నీ ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. దీనిపై సీపీఐ చర్చిస్తున్నదని తెలిపారు. సెప్టెంబర్ 22 నుంచి చండీగఢ్లో జరిగే జాతీయ మహాసభల్లో విశాల ప్రాతిపదికన 'యాంటీ బీజేపీ ఫ్రంట్' ఏర్పడే దిశగా కృషి చేస్తామని అన్నారు

## ఐదు జిల్లాలో భారీ వర్షం కురిసే అవకాశం



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : ఒకటి గుర్తుపెట్టుకో చేపించుకోవడం చేతకాలి దేనికైనా సరే డబ్బు తమ్ముడు దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీర ప్రాంతంలో అల్పపీడనం కొనసాగుతోందని విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడించింది. మరో 24 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశముందని, ఈ నెల 19న దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీర ప్రాంతం మధ్య తీరం దాటవచ్చని వాతావరణ కేంద్రం డైరెక్టర్ భారతి సవ్వడి తెలిపారు. దీని ప్రభావంతో ఏపీలో భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. విశాఖ, అనకాపల్లి, బీఆర్ అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, పశ్చిమ గోదావరి జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, తూర్పు గోదావరి, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, కృష్ణ, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. కర్నూలు, అనంతపురం, వైఎస్సార్ కడప, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించారు.

25న ఆర్. కృష్ణయ్య సత్యాగ్రహ దీక్ష

# స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు చట్టబద్ధంగా పెట్టాలని డిమాండ్

## దీక్షకు 15 బీసీ సంఘాల మద్దతు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా పెట్టాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య చేపట్టిన సత్యాగ్రహ దీక్షకు 15 బీసీ సంఘాలు పూర్తి మద్దతు ప్రకటించాయి.కృష్ణన్న 50 సంవత్సరాలుగా పోరాడి వేలాది హాస్టళ్ళు, వందలాది గురుకుల పాఠశాలలు మంజూరు చేయించారు. అలాగే లక్షలాదిమందికి స్కాలర్ షిప్పు, ఫీజు రియంబర్స్ మెంట్ స్కీములు పెట్టించారు. బీసీలు చదువుకుంటున్నారంటే అది ఆర్ కృష్ణన్న పోరాట ఫలితమన్నారు. 1986లోనే పోరాడి బీసీలకు స్థానిక సంస్థలలో 34 శాతం రిజర్వేషన్లు పెట్టించిన ఘనత ఆర్ కృష్ణన్నదే. ఇప్పుడు 42 శాతం పెట్టిందాలని పోరాడుతున్నారు. బీసీలందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. కాగా.. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు ఎట్టి పరిస్థితులలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తూ ఎన్నికలకు వెళ్లాలని ముఖ్యమంత్రికి రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంతో ఘర్షణ వైఖరితో కాకుండా సామరస్య పూర్వకంగా చర్చలు జరపాలి.

అసలు దీనికి పద్ధతి ఏమిటి రాష్ట్రప్రభుత్వం మొదట తనకున్న పూర్తి అధికారం వినియోగించి చివరగా కేంద్ర ప్రభుత్వం సహకారం తీసుకోవాలి. 42 శాతం రిజర్వేషన్లు సాదించడానికి ప్రభుత్వం పై వత్తిడి పెంచడానికి ఈ నెల 25న కృష్ణయ్య హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద సత్యాగ్రహ దీక్ష జరపాలని నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి అధికారాలు వినియోగించుకోవడం లేదు. కేంద్రంపై నెట్టి తప్పించుకునే మార్గాలు చూస్తుంది. కొందరు మేధావులు, రాజకీయ పార్టీలు కేంద్రంతో పార్టీ సిద్ధాంతపరమైన విభేదాలతో వాస్తవాలు మాట్లాడకుండా రాజకీయ ఘర్షణ వైఖరితో కేంద్రాన్ని విమర్శిస్తు ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. అసలు రాష్ట్ర ప్రభుత్వం తనకున్న పూర్తి అధికారాలు అస్త్రాలు ఉపయోగించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి ఇష్టం లేక సమస్య పక్కదారి పట్టించడానికి ప్రయత్నం చేస్తుంది. కేంద్రంపై వ్యతిరేక ప్రచారం చేస్తుందని ప్రజలు భావిస్తున్నారు. కేంద్రంపై నెట్టి తప్పించుకొని ప్రయత్నం చేస్తుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 246డి6, టి6 ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది కావున అసెంబ్లీ చట్టం చేశారు జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు ఏమైనా న్యాయమైన సమస్యలు భావిస్తే సుప్రీంకోర్టుకు ఎవరైనా వెళ్లిన బీసీలు, కేసులు గెలిచే అవకాశం ఉంది ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి అసెంబ్లీ చట్టం చేశారు అలాగే సుప్రీంకోర్టు అగ్ర కులకు 10శాత్తం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది.

పైగా ఇందిరా సహానీ కేసులో ఎంపరికల్ డాటా ఉంటే 50% సీలింగ్ ను అధిగమించవచ్చునని సుప్రీం కోర్టు అభిప్రాయం కూడా ఉన్నది. ఎంపరికల్ డాటా కూడా ప్రభుత్వం వద్ద వుంది ఈడబ్లూఎస్ కేసు సందర్భంగా 50 శాతం సీలింగ్ ఎత్తి వేసారు. కనుక మనం సుప్రీం కోర్టును ఆశ్రయించడం లో ఎంత మాత్రం తప్పులేదు. ఒకవేళ మాండమస్ పిటిషన్ గెలిస్తే అది మరో చరిత్ర అవుతుంది. ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిచే అవకాశం ఉంది. చట్ట ప్రకారమైన న్యాయప్రకారము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుంది.ఎందుకంటే రిజర్వేషన్లు పెంచడానికి న్యాయపరమైన - చట్టపరమైన రాజ్యాంగపరమైన అవరోధాలు ఏమీ లేవు కేసు బలంగాయుంది.

రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు అసెంబ్లీలో చట్టం చేశారు జీవో తీయకుండా కోర్టు కొట్టి వేస్తుందని ఊహాగానాలతో పెండింగ్లో పెట్టారు. జీవో తీసి ముందుకు వెళ్ళాలి.స్థానిక సంస్థల ఎన్నికలు జరిపే అధికారం ఎవరికి యుందనే తెలుస్తుంది. రాజ్యాంగం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి యుంది. బీసీ రిజర్వేషన్లు కూడా నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి యుంది.42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కామారెడ్డి డిక్లరేషన్ ఎవరు చేసారు. కాంగ్రెస్ చేసింది. అమలు చేసే భాద్యత కాంగ్రెసుది. బీజేపీ పై నెట్టి తప్పించుకొనే ఆలోచన మానుకోవాలి. అన్ని పార్టీల మద్దతు కూడా తీసుకొని 42 శాతం రిజర్వేషన్ సాదించాలి. బీసీ బిల్లుల అమలు విషయమై ప్రజా పోరాటంతో పాటు న్యాయపోరాటం కూడా చేయాల్సి ఉంది. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన రెండు బీసీ బిల్లులు గవర్నర్ వద్ద పెండింగులో వున్నాయి. మూడు నెలలు గడిచిపోయింది. ఆ బిల్లులను వారు తిరస్కరించడం గాని ఆమోదించడం గాని చేయలేదు. గతంలో ఇదే మాదిరి తమిళనాడు ప్రభుత్వం బిల్లులను గవర్నర్ కు



పంపినప్పుడు గవర్నర్ సుదీర్ఘకాలం పాటు పెండింగ్ లో పెట్టడం జరిగింది. ఈ విషయంలో తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టుకు పోవడం జరిగింది. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం బిల్లు అంగీకరించారు. మరొక విషయం ఒకవేళ గవర్నర్ ఆ బిల్లులను తిరస్కరించి ఉంటే అసెంబ్లీ రెండోసారి గవర్నర్ రెండోసారి పంపి వుండేది.

రెండో సారి ఆ బిల్లుల్ని గవర్నర్ కు పంపితే ఆమోదించాల్సిందేనని రాజ్యాంగం చెబుతుంది. కాబట్టి వాళ్లు ఆమోదించడం కానీ తిరస్కరించడం గాని ఇప్పటివరకు చేయడం లేదు. అయితే కోర్టులు బీసీ రిజర్వేషన్ కు వ్యతిరేకంగా ఉందనే వాదన కూడా వస్తుంది. మరి బిల్లుల విషయంలో కోర్టులు కూడా వ్యతిరేకంగా ఉన్నాయనుకుంటే కోర్టులో కూడా న్యాయ పోరాటం జరుగాల్సిందే అని కృష్ణయ్య పేర్కొన్నారు.15 బి.సి సంఘా నాయకులు నీల వెంకటేష్ వర్కింగ్ ప్రెసిడెంట్- తెలంగాణా రాష్ట్ర బి.సి సంక్షేమ సంఘం, జిల్లపల్లి అంటి-ప్రెసిడెంట్- తెలంగాణా రాష్ట్ర బి.సి యువజన సంఘం, అనంతయ్య - ప్రెసిడెంట్- తెలంగాణా కులాల ఐక్య వేదిక, వేముల రామకృష్ణ అధ్యక్షులు- తెలంగాణా బి.సి విద్యార్థి సంఘం, సి. రాజేందర్ ప్రెసిడెంట్- తెలంగాణా బి.సి సంఘం, భుపేష్ సాగర్ ప్రెసిడెంట్ గ్రేటర్ హైదరబాద్, గోరిగె మల్లేష్ యాదవ్ చైర్మన్ రాష్ట్ర బి.సి ఫ్రంట్, నిమ్మల వీరన్న - చైర్మన్ ఎంబిసి సంఘం తదితర బీసీ నేతలు దీక్షకు మద్దతు ప్రకటించారు.





# గతాన్ని మధురంగా మార్చే ఛాయాచిత్రం

## నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

**కెమెరా అనేక జ్ఞాపకాలను బంధించి, అనేక అనుభూతులను పంచేదిగా నిలుస్తుంది. ఒక ప్రయాణంలో కెమెరా ఎప్పుడూ ఉత్సాహపరిచే సాధనంగానే ఉంటుంది తప్ప బరువుగా ఉండదు. కొంతకాలం తర్వాత గతాన్ని మధురంగాను మార్చేది ఫొటోగ్రఫీనే. కోల్పోయిన మనుషుల్ని, ఆనందాల్ని, ఇలా అనేకమైనవి జ్ఞాపికగా మనకు అందుబాటులో ఉంచే సాధనం ఫొటోగ్రఫీ. వేల పదాల్లో చెప్పలేని విషయాన్ని ఒక్క చిత్రంతో చెప్పొచ్చు. చిత్రానిది విశ్వభాష. ప్రతి దృశ్యాన్ని బంధించి, జ్ఞాపకాల గదిలో చూసినప్పడల్లా పాత గుర్తులను నెమరేసుకునే అవకాశం చిత్తరువుకే సొంతం. ప్రకృతి అందాలు, పక్షులు, శ్రామికులు, జంతువులు, కాలానికి అనుగుణంగా వచ్చే మార్పులు.. ఆస్వాదించే మనసుండాలే కానీ ఇవన్నీ సుందర దృశ్యాలే. లూయిస్ డగ్యూయర్ వెండి పూతతో తయారుచేసిన పలకపై ఫొటోలను నిల్వ చేసే పద్ధతిని ఆవిష్కరించారు. ఆగస్టు19 ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా సంబరాలు జరుపుకుంటారు. ఆ సందర్భంగా ప్రత్యేక కథనం.**

### సమాజ అవగాహనకు..

సమాజ అవగాహనలో ఫొటోగ్రఫీ అత్యంత ప్రభావంతంగా పనిచేస్తుంది. దినపత్రికల్లో ఫొటో జర్నలిస్టులు ప్రత్యేకంగా నియమించబడి ఉంటారు. వెయ్యి పదాల్లో చెప్పలేని వార్తను చాలా బలంగా ఒక ఫొటోతో చెప్పడానికి ప్రయత్నిస్తూ ఉంటారు. అలాంటి తరుణంలో అనేక అంశాలు రోజూ దినపత్రికల్లో, డిజిటల్ మీడియా వేదికగానూ సమాజ అవగాహన చైతన్యాన్ని పెంపొందించే కర్తవ్యాన్ని ఫొటోగ్రఫీ నిర్వహిస్తూనే ఉంటుంది.



విలువైన క్షణాలను సంగ్రహించడంలో, క్షణాలను ఆదరించడంలో మరియు సందేశాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న అద్భుతమైన కళ ఫొటోగ్రఫీ. ఫొటోగ్రఫీ కళ సాంప్రదాయ డాగ్యురోటైప్‌ల నుండి ఆధునిక డిజిటల్ ఫొటోగ్రఫీ వరకు గణనీయంగా అభివృద్ధి చెందింది. మనిషి జీవిన శైలిలో ప్రతీరోజు ఓ మధుర జ్ఞాపకం. 24గంటల్లో మన జీవితంలో సరదాలు, సంతోషాలు, వీటిలో కొన్ని అప్పటికప్పుడు మరచిపోయేవి, మరికొన్ని జీవితాంతం భద్రంగా దాచుకోవాల్సినవి. ఈకరిగేకాలంలో చెదిరిపోని స్మృతులకు ప్రతిబింబాలు ఫొటోలు. శక్తివంతమైన కథనాలను తెలియజేయడానికి ప్రజలు తమ పరిసరాలను డాక్యుమెంట్ చేయడానికి అనుమతించడం నుండి, మన జీవితాల్లో ఫొటోగ్రఫీ పాత్ర భర్తీ చేయలేనిది. అనాటి మధుర జ్ఞాపకాలను మళ్లీ మళ్లీ తనివితీరా వీక్షించేందుకు అవకాశాలన్ని ఇచ్చే తీపిగుర్తులు ఫొటోలు. మనం మాట్లాడే మాటలు, పదాలు కొన్నాళ్లకు మరచిపోతాం. కానీ.. ఓఫొటోను చూస్తే ఎంతోకాలం మదిలో ముద్రవేసుకుపోతుంటాయి. ఆఫొటో చూస్తూ ఒక్క క్షణం పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటాం.

అటువంటి ప్రాముఖ్యత కలిగిన ఫొటోగ్రఫీకి కూడా ఓరోజు వుందన్న సంగతి మనలో కొద్ది మందికే తెలుసుకు అది ఆగస్టు 19. ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ జే.ఎం డాగ్యూరే 1837లో ఫొటోగ్రఫీ పద్ధతిని కొనుగొన్నారు. అంతకు ముందు 1826లోనే ఫ్రాన్స్‌కే చెందిన జోసెఫ్ నైసిఫోరా నీప్సి ఫొటోగ్రఫీ చరిత్రలో తొలిసారిగా ఛాయాచిత్రాన్ని తయారు చేశారట. తన ఇంటి వెనుక పెరట్లో 8 గంటలపాటు ఛాయాచిత్రాన్ని సిల్వర్ అణువులు వున్న ప్లేట్ పై ఆయన ఈచాయాచిత్రాన్ని బంధించారట. కానీ, దానిని ఎక్కువ రోజులు కాపాడలేకపోవడంతో, డాగ్యూరే రూపొందించిన విధానానికి ఫ్రెంచ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఆమోదముద్ర వేసింది. అయితే.. రసాయనాలతో రూపొందించిన ప్లేటుపై కాంతిచర్యతో ఓ రూపాన్ని బంధించడమే ఫొటోగ్రఫీ అని, ఈ పదం గ్రీకు భాష నుంచి వచ్చింది.

### ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం ప్రాముఖ్యత

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం యొక్క ప్రాముఖ్యత ఏమిటంటే, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఫొటోగ్రాఫర్‌లు కనెక్ట్ అవ్వడానికి, వారి పనిని పంచుకోవడానికి మరియు ఈ అద్భుతమైన కళ గురించి మరింత జ్ఞానాన్ని పొందడానికి వీలు కల్పించడం. ఈ దినోత్సవం మన దైనందిన జీవితంలో ఫొటోగ్రఫీ యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేస్తుంది, అంతేకాకుండా ఫొటోగ్రఫీ అందించే కళాత్మకత మరియు కథను కూడా హైలైట్ చేస్తుంది. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం నాడు, ఫొటోగ్రాఫర్లు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా తమ పనిని ప్రపంచంతో పంచుకుంటారు మరియు వారి కళను మెరుగుపరచుకోవడానికి ఆరోగ్యకరమైన చర్చలలో పాల్గొంటారు. కొంతమంది ఫొటోగ్రాఫర్లు తమ ప్రత్యేక ప్రతిభను ప్రదర్శించడానికి ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ ఫొటోగ్రఫీ ఈవెంట్‌లు మరియు పోటీలలో పాల్గొంటారు.

### సంఘటనలను చూపెడుతూ..

భారతదేశ విభజన కాలంలో చోటు చేసుకున్న మతకల్లోలానికి గుర్తుగా వేలాది శవాలతో.. అటు ఇటుగా పరుగులు తీసిన రైళ్ల ఫొటోలు ఇవాల్టికీ ఒక చారిత్రక సాక్ష్యంగా నిలబడ్డాయి. మరో ఉదాహరణగా భోపాల్ గ్యాస్ దుర్ఘటన చూడవచ్చు. వందలాది ఎముకలు భూమిక మధ్యలో ఒక పసి బాలుడి నిర్జీవ ముఖాన్ని డాక్యుమెంట్ చేసిన గొప్ప రూపకం ఫొటోగ్రఫీ. అలాగే రాజీవ్‌గాంధీ హత్య ఘటన తీవ్రతను చూయించడానికి ఫొటోగ్రఫీ ఒక సాక్ష్యంగా నిలబడింది.



### స్టన్నింగ్.. స్ట్రీట్ ఫొటోగ్రఫీ..

ఉరుకులు పరుగుల నగర జీవితాన్ని ఒక సెకన్ కాలం పాటు నిలిపివేసేది స్ట్రీట్ ఫొటోగ్రఫీ. నగరంలోని ప్రధాన కూడలులు మొదలు మనుషులు నడవలేని జనావాసాల వరకు.. ఆకలి తీర్చుకునేందుకు పేదపిల్లలు వేటాడే ఎలుకలు మొదలు, పెట్టుబడిదారులు వేటాడుతున్న శ్రామికుల వరకు అనేకం%ా% వస్తువులుగా తీసుకుని, ఫ్రేమ్‌లో బంధించడం స్ట్రీట్ ఫొటోగ్రఫీ.

### సోషల్ మీడియాలో ఒక విప్లవం..

ఈ రోజు సోషల్ మీడియా ఒక విప్లవంగా పరిణమించింది. ఈ తరుణంలో ట్రావెల్ ఒక ప్రధాన భాగంగా మనిషి జీవితంలో అల్లుకుపోయి ఉన్నది. ఒక మనిషి తనకు తెలియని ప్రాంతానికి వెళ్లడం. తనకు తెలియని సమాజంలోకి అడుగుపెట్టడం. తను ఎరగని ఆచార వ్యవహారాల్లో భాగం కావడం. ఇది ట్రావెలింగ్. ఇక్కడ టూరిజం, ట్రావెల్ రెండు భిన్నమైన పనులు. ట్రావెలింగ్ ఒక ప్యాషన్‌తో, ఒక అవగాహనతో చేసే పని.. నడక.. ఒక ప్రాంతాన్ని సంపూర్ణంగా అవగాహనకు తెచ్చుకోవడానికి వేసే ప్రతి అడుగులో కనిపించే దృశ్యం ఫొటోగ్రఫీకి భూమిక అవుతుంది. ట్రావెల్ ఫొటోగ్రఫీలో ప్రతి మనిషి, ప్రతి దృశ్యం ఒక కథ అవుతుంది.

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుక అనేది ఫొటోగ్రఫర్‌లకు వారి అద్భుతమైన దృశ్య సృజనాత్మకతకు గుర్తింపు పొందడానికి మరియు ప్రశంసలను పొందడానికి ఒక అవకాశం. "ఈ సంవత్సరం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం నాడు, మీరు తీసిన ప్రకృతి దృశ్యాల యొక్క ఉత్తమ ఫొటోలను పంచుకోవడానికి సంకోచించకండి మరియు మీకు నచ్చిన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో వ్యాప్తి చేయండి."

**బి.వి.రమణ**
**94407 40015**

## ప్రకృతి ఫ్రేమ్.. నేచర్ థెరపీ..



ప్రస్తుతం ఫొటోగ్రఫీలో నేచర్ ఫొటోగ్రఫీ అత్యంత ఆదరణతో ఉంది. మన చుట్టూ ఉన్నా, లేదా దూరంగా ఉన్నా పర్వతాలు, నదులు, సరస్సులు, పువ్వుల, వర్షపు చినుకులు, మేఘాలు, ఉరుములు మెరుపులు, సూర్యోదయాలు సూర్యస్తమయాలు, నెలవంక, నిండు చంద్రుడు.. ఇలా ప్రతి అందాన్నీ అందమైన ఫ్రేమ్ చేసుకుని, ఫొటోగ్రఫీ చేయడం ఒక కళగా ఉండిపోయింది. నగర జీవితం నుంచి మానసిక ఒత్తిడి పెంచే కార్పొరేట్ ప్రైవేటు ఉద్యోగాల పీడ నుంచి కొన్ని గంటలపాటైన నేచర్ ఫొటోగ్రఫీ మనుషులకు ఒక థెరపీగా పనిచేస్తుంది. ఈ రోజు వైల్డ్ ఫొటోగ్రఫీ మరింత ఆకర్షణీయంగా వెలుగుతోంది. కాంక్రీట్ అరణ్యాల నుండి దండకారణ్యాల వరకు వైల్డ్ ఫొటోగ్రఫీకి నెలవులుగా ఉండిపోయాయి. జీవవైవిధ్యాన్ని రికార్డు చేయడం ప్రధాన లక్ష్యం. అడవి జంతువులు, పక్షులు, వన్యప్రాణులు ఇలా వాటిని, వాటి జీవన విధానాన్ని చాలా సాహసోపేతంగా ఎంతో శ్రమించి ఒక అందమైన ఫ్రేమ్‌లో బంధించడం అసాధ్యమైన పనిగానే చెప్పుకోవచ్చు. కొన్నిసార్లు ఒక్క ఫొటో కోసం కొన్నిరోజులపాటు వేచి చూడాల్సిన పరిస్థితి ఉంటుంది.

## ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ చరిత్ర



**ఫొటోగ్రఫీ అంటే.. ఫొటో అంటే చిత్రం.. గ్రఫీ అంటే గీయడమని అర్థం అన్నమాట.**

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ చరిత్ర 1837 నాటిది, ఫ్రెంచ్ వారు లూయిస్ డాగ్యురే మరియు జోసెఫ్ నీస్ఫోర్ నీప్సే మొట్టమొదటి ఫొటోగ్రాఫిక్ ప్రక్రియ అయిన డాగ్యురోటైప్‌ను అభివృద్ధి చేసినప్పుడు. ఈ ఆవిష్కరణకు పేటెంట్‌ను ఫ్రెంచ్ ప్రభుత్వం "ప్రపంచానికి ఉచితంగా" బహుమతిగా అందించే ఉద్దేశ్యంతో పొందింది. దీనికి సంబంధించిన బహిరంగ ప్రకటన ఆగస్టు 19న జరిగింది, అందుకే ప్రతి సంవత్సరం ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీని జరుపుకుంటారు. అయితే.. మనదేశంలో కేవలం బ్రిటీష్ ఉన్నతాధికారులు, జమీందార్లు, సైనికులు మాత్రమే ఫొటోగ్రఫీని ఉపయోగించేవారు. దీనిని 1877 నుంచి సామాన్యులకు అందుబాటులోకి తెచ్చారట. మొదట ఫొటోగ్రఫీ కెమెరాలు చాలా పెద్దగా ఉండేవి. కాలక్రమంలో ఎయిమ్ అండ్ షూట్ కెమెరాలు, ఫీల్డ్ కెమెరాలు, డోనల్ కెమెరాలు, డిజిటల్ సింగిల్ లేన్స్ రిఫ్లెక్ట్, ఫ్లై కెమెరాలు అందుబాటులోకి వచ్చాయి. కాగా.. ఒకప్పుడు రీల్స్‌తో ఫొటోలు తీసే స్థాయి నుంచి ఇప్పుడు చిన్న మెమోరీ కార్డుతో వందలాది ఫొటోలు తీసే స్థాయికి ఫొటోగ్రఫీ చేరుకుంది. అయితే ఇంతటి పరిజానం వెనుక ఎందరో శాస్త్రవేత్తల అధ్యయనాలు, పరిశోధనాలు నిరంతర కృషి దాగివుంది. అంతటి మహనీయులను ఒక్కసారి గుర్తు చేసుకో వడయే ఈఅంతర్జాతీయ ఫొటోగ్రఫీదినోత్సవం ముఖ్య ఉద్దేశం.ప్రపంచవ్యాప్తంగా ఫొటోగ్రఫీ యొక్క కళ, విజ్ఞానం మరియు చేతిపనుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ దినోత్సవాన్ని గుర్తించారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని జరుపుకోవడం అనేది ఫొటోగ్రాఫర్లందరికీ వారి నైపుణ్యాలను ప్రదర్శించడానికి మరియు వారి పనికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందడానికి ఒక అవకాశం.

## చరిత్రకు సాక్ష్యంగా..



ఒక పరిధి మేరకు చెప్పుకుంటే సాంస్కృతిక పరిరక్షణకు ఎంతగానో దోహదం చేస్తుంది. ఎందుకంటే సమాజంలో పాటించబడుతున్న ఆచార వ్యవహారాలు వంటి వాటినీ దృశ్య రూపకంగా ఫొటోగ్రఫీ నిలిపి పెడుతుంది. భారతదేశం భిన్నమైన ఆచార వ్యవహారాలకు ప్రతిరూపం. కన్యాకుమారి నుండి కాశ్మీర్ దాల్ లేక్ వరకు ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క గ్రామంలో తమదైన పండగలు నిర్వహిస్తూ ఉంటారు. వీటన్నింటినీ రంగుల్లోను, నలుపు, తెలుపుగాను బంధించేది ఫొటోగ్రఫీ. ఇవి చరిత్రకు ఒక సాక్ష్యంగా నిలుస్తాయి.
మరోవైపు మనదేశంలో సాంస్కృతిక పరిరక్షణలను ఫొటోగ్రఫీ అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తుంది. ఎందుకంటే మనదేశం అనేక జానపద కళారూపాలకు పుట్టినిల్లు. అలాంటి తరుణంలో అనేకానేక కళారూపాలను ఒక్కొక్కటిగా డాక్యుమెంట్ చేసుకుంటూ పోతుంది. అంతరించిపోయిన కళారూపాలు తాలూకు చిరునామాగా పరికరాలను ఒక చిహ్నంగా చూపడానికి ప్రయత్నిస్తూ ఉంది. మరోవైపు అంతరించబోతున్న కళా ప్రదర్శనలను డాక్యుమెంట్ చేస్తూ ఉంది. ఆయా కళాకారుల జీవనస్థితి గతులను తెలియజేసే మరో పనిని కూడా అదనంగా ఫొటోగ్రఫీ నిర్వహిస్తూ వస్తుంది.



# డ్యూరాండ్ కప్ క్వార్టర్స్‌లో కోల్కతా డెర్బీ సంచలనం



134వ డ్యూరాండ్ కప్ నాకౌట్ దశకు చేరుకుంది, ఫుట్బాల్ రాజధాని తన అతిపెద్ద ప్రదర్శన కోసం సిద్ధమవుతోంది. ఐకానిక్ వివేకానంద యుబా భారతి క్రీరంగన్ (సాల్ట్ లేక్ స్టేడియం)లో, ఎమామి ఈస్ట్ బెంగాల్ చిరకాల ప్రత్యర్థి మోహన్ బగాన్ సూపర్ జెయింట్స్తో లెజెండరీ కోల్కతా డెర్బీలో తలపడుతుంది, ఈ మ్యాచ్ క్రీడలకు అతీతంగా మరియు నగరం యొక్క హృదయ స్పందనతో ప్రతిధ్వనిస్తుందని డ్యూరాండ్ కప్ విడుదల చేసింది. రెండు జట్లు గ్రూప్ దశలో అజేయంగా దూసుకెళ్లాయి, ఫుట్బాల్ డ్రామా యొక్క మరపురాని సాయంత్రం హామీ ఇచ్చాయి. గ్రూప్ రౌండ్లలో షిల్లాంగ్ మరియు కోక్రాఝర్ కార్నివాల్లుగా మారినట్లే, కోల్కతా దాని విద్యుదీకరణ డెర్బీ వాతావరణంతో వాటన్నింటినీ అధిగమించనుంది. గ్రూప్ %ూ%లో ఇమామి ఈస్ట్ బెంగాల్ తొమ్మిది పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది, గ్రూప్ లో మోహన్ బగాన్ ఈ ఘనతను ప్రతిబింబించింది, ఇది ఒక ఇతిహాస ఘర్షణకు వేదికను ఏర్పాటు చేసింది, ఇక్కడ ఒకరు మాత్రమే సెమీఫైనల్కు చేరుకుంటారు. ఆదివారం రాత్రి సాల్ట్ లేక్ ఫ్లడ్లైట్లు వెలిగినప్పుడు, భారత ఫుట్బాల్లోని రెండు దిగ్గజాలు యుగాల కోసం జరిగే యుద్ధంలో ఢీకొంటాయి. స్పానిష్ వ్యూహకర్త ఆస్కార్ బ్రూజోన్ నేతృత్వంలో పునరుజ్జీవింపబడిన తూర్పు బెంగాల్, 100 రికార్డుతో తమ గ్రూప్ను అగ్రస్థానంలో నిలిపిన తర్వాత రెడ్-హాట్ ఫామ్లోకి వస్తుంది. వారి ప్రచారంలో సౌత్ యునైటెడ్ ఖీజపై 5-0 తేడాతో అద్భుతమైన విజయం, నామ్ధారి %ఖీజ%పై ఇరుకైన కానీ 1-0 తేడాతో విజయం, మరియు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఖీపై సంచలనాత్మక 6-1 తేడాతో విధ్వంసం ఉన్నాయి.కొత్త సంతకాలు రెడ్ అండ్ గోల్డ్ బ్రిగేడ్ను మార్చాయి. మొరాకో స్ట్రైకర్ హమీద్ అహదద్, బ్రెజిలియన్ మిడ్ఫీల్డర్ మిగ్యుల్ ఫిగ్యురా మరియు పాలస్తీనియన్ అంతర్జాతీయ మహమ్మద్ రషీద్ అనుభవజ్ఞులైన ప్రచారకులు సాల్ క్రెస్పో మరియు బిపిన్ సింగ్లతో సజావుగా కలిసిపోయారు. గ్రీకు ఫార్వర్డ్ డిమిట్రియోస్ దయామంటకోస్ అధికారంతో లైన్ను నడిపించాడు, తూర్పు బెంగాల్ వేచి ఉన్న ఛాంపియన్లుగా కనిపించేలా చేశాడు. డెర్బీకి ముందు కోచ్ బ్రూజోన్ ఆత్మవిశ్వాసంతో ఇలా అన్నాడు: “మనం భావోద్వేగాలను నియంత్రించుకోవాలి మరియు మైదానంపై దృష్టి పెట్టాలి. ఫలితాన్ని బట్టి డెర్బీ మిమ్మల్ని హీరోగా లేదా విలన్గా చేయగలదు. మేము చల్లగా ఉండాలనుకుంటున్నాము. ఈ డెర్బీ బరువు మాకు తెలుసు - ఇది మా అభిమానులకు ప్రతిదీ. మేము తీవ్రంగా సిద్ధమయ్యాము మరియు ఈ భారీ వేదికపై రాణించడానికి అబ్బాయిలు సందడి చేస్తున్నారు. స్పానిష్ కోచ్ జోస్ ఫ్రాన్సిస్కో మోలినా జిమెనెజ్ నేతృత్వంలోని మోహన్ బగన్ సూపర్ జెయింట్స్ కూడా అంతే ఆధిపత్యం చెలాయించింది. మెరైనర్స్ మొహమ్మదన్ 3-1 విజయంతో తమ ప్రచారాన్ని ప్రారంభించింది, ఆ తర్వాత దీూఖీ ఖీని 4-0 తేడాతో చిత్తు చేసింది మరియు డైమండ్ హార్బర్ ఖీజని 5-1 తేడాతో దారుణంగా ఓడించి తమ గ్రూప్ను ముగించింది.లిస్టన్ కొలాకో టోర్నమెంట్లో అత్యుత్తమ స్టార్గా నిలిచాడు, మూడు మ్యాచ్లలో ఐదు గోల్స్ సాధించి ఉమ్మడి-టాప్ స్కోరర్గా నిలిచాడు. సృజనాత్మక స్పార్క్ సహల్ అబ్దుల్ సమద్ మరియు పదునైన ఫినిషర్లు జామీ మాక్లారెన్ మరియు జాసన్ కమ్మింగ్స్ మద్దతుతో, మెరైనర్స్ దాడి ప్రాణాంతకంగా కనిపిస్తోంది. అయితే, మన్వీర్ సింగ్ మరియు కియాన్ నస్సిరి గాయాలు వ్యూహాత్మక మార్పులకు దారితీయవచ్చు.

**నిర్భయ తూర్పు బెంగాల్ లేదా ఆత్మవిశ్వాసం కలిగిన మోహన్ఆ బగాన్ఆ**

అహదద్, దయామంటకోస్, బిపిన్ సింగ్ మరియు డేవిడ్ లాల్లాన్సంగా నాయకత్వం వహించిన తూర్పు బెంగాల్ యొక్క అధిక-ఒత్తిడి దాడి, అప్పుడప్పుడు పెళుసుగా కనిపించే బగాన్ రక్షణను పరీక్షిస్తుంది. అదే సమయంలో, మోహన్ బగాన్ వారి క్లినికల్ ఫినిషింగ్ మరియు పెద్ద-ఆట స్వభావాన్ని బట్టి ఉంటుంది, కొలాకో మరియు సహల్ వారి సృజనాత్మకతకు గుండెకాయ.పందెం చాలా గొప్పవి: సెమీఫైనల్కు పురోగతి, శతాబ్దాల నాటి పోటీలో గొప్పగా చెప్పుకునే హక్కులు మరియు వారి డ్యూరాండ్ కప్ వారసత్వానికి జోడించే అవకాశం. మోహన్ బగాన్ 17 టైటిళ్లతో చారిత్రక సంఖ్యను అధిష్టించగా, తూర్పు బెంగాల్ 16 టైటిళ్లను కలిగి ఉంది, ఈ పురాతన యుద్ధంలో మరో అధ్యాయాన్ని ఏర్పాటు చేసింది.నగరంలోని కాఫీ హౌస్లు, ట్రామ్ రైడ్లు మరియు మార్కెట్లు ఇప్పటికే డెర్బీ చర్చతో సందడి చేస్తున్నందున, సాల్ట్ లేక్ స్టేడియం ఆదివారం రాత్రి భావోద్వేగాల జ్యోతిగా మారుతుంది. విడుదలైన కొన్ని గంటల్లోనే అభిమానులు టిక్కెట్లు కొన్నారు, కొందరు రాత్రంతా క్యాంపింగ్ చేసి ఈ ఘర్షణ తీవ్రతను నొక్కి చెప్పారు.అన్ని రోడ్లు ఒకే గమ్యస్థానానికి దారి తీస్తాయి, అక్కడ సంప్రదాయం, పోటీ మరియు అభిరుచి ఢీకొంటాయి.

**కోల్కతాఆ డెర్బీ: అన్ని పోరాఆటాల తలి :** మొదటిసారి 1925లో ఆడిన కోల్కతా డెర్బీ, ఒక శతాబ్దపు తీవ్రమైన పోటీని సూచిస్తుంది. ఒక ఆట కంటే, ఇది తూర్పు బెంగాల్ యొక్క రెడ్-అండ్-గోల్డ్ విశ్వాసపాత్రులు మరియు మోహన్ బగాన్ యొక్క గ్రీన్-అండ్-మెరూన్ సైన్యం మధ్య విశ్వాసాలను విభజించే సాంస్కృతిక దృగ్విషయం.ఈ రెండు దిగ్గజాల మధ్య జరిగిన 1997 ఫెడరేషన్ కప్ సెమీ-ఫైనల్కు 131,781 మంది అభిమానుల రికార్డుతో సాల్ట్ లేక్ స్టేడియం, డెర్బీ పిచ్చికి కొత్తేమీ కాదు. ఈ క్వార్టర్ ఫైనల్ ఇలాంటి దృశ్యాన్ని హామీ ఇస్తుంది, జెండాలు, జపాలు మరియు రంగుల సముద్రం కోల్కతాను కిక్-ఆఫ్కు చాలా కాలం ముందు పండుగగా మారుస్తుంది.తూర్పు బెంగాల్కు, వారి పునరుజ్జీవనం నిజమైనదని నిరూపించుకోవడానికి ఇది ఒక అవకాశం. మోహన్ బగన్ కి, ఇది వారి ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడం మరియు మరొక వెండి సామాగ్రిని వెంబడించడం గురించి. ఏది ఏమైనా, 134వ డ్యూరాండ్ కప్ ఫుట్బాల్ జానపద కథలలోకి ప్రవేశించడానికి ఉద్దేశించిన డెర్బీకి సాక్ష్యమివ్వబోతోంది.

# ఆసియా కప్ కోసం పాక్ జట్టు ప్రకటన



ఆసియాకప్-2025 కోసం పాకిస్తాన్ క్రికెట్ బోర్డు తొలి అడుగు వేసింది. ఈ మెగా టోర్నీకి 17 మంది సభ్యులతో కూడిన జట్టును పీసీబీ ప్రకటించింది. ఈ జట్టు కెప్టెన్గా సల్మాన్ అలీ అఘా ఎంపికయ్యాడు. అదేవిధంగా స్టార్ ప్లేయర్లు బాబర్ ఆజం, మహ్మద్ రిజ్వాన్లపై సెలక్టర్లు వేటు వేశారు. అయితే జట్టు ప్రకటన అనంతరం విలేకరుల సమావేశంలో పాల్గొన్న పాకిస్తాన్ క్రికెట్ జట్టు హై-పెర్ఫార్మెన్స్ డైరెక్టర్ ఆకిబ్ జావేద్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ఆసియాకప్లో భారత జట్టును ఓడించే సత్తా పాక్కు ఉందని జావేద్ అభిప్రాయపడ్డాడు. జట్టులోని ప్రతీ ఆటగాడు టీమిండియా విసిరే సవాల్కు సిద్ధంగా ఉన్నారని ఈ పాక్ మాజీ పేసర్ తెలిపాడు. కాగా పాకిస్తాన్పై టీ20ల్లో భారత్కు అద్భుతమైన రికార్డు ఉంది. కానీ పాక్ జట్టు మాత్రం ఆసియా కప్-2022లో విజయాన్ని పునరావృతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటివరకు ఇరు జట్లు 13 మ్యాచ్లలో ముఖాముఖి తలపడగా.. భారత్ తొమ్మిది మ్యాచ్లో విజయం సాధించగా, పాకిస్తాన్ మూడు మ్యాచ్లో గెలుపొందింది. పాక్ చివరగా దుబాయ్లో జరిగిన 2022 ఆసియా కప్ సూపర్ ఫోర్లో భారత్పై టీ20 విజయం సాధించింది.”పాకిస్తాన్ టీ20 జట్టు టీమిండియాను ఓడించగలదు. భారత్-పాకిస్తాన్ మ్యాచ్ అంటే భారీ అంచనాలు ఉంటాయి. కానీ మేము ఎంపిక చేసిన ఈ 17 మంది సభ్యుల జట్టు ఏ టీమ్నైనా ఓడించగలదు. అయితే వారిపై మేము ఎటువంటి ఒత్తిడి తీసుకురావడం లేదు.ఈ జట్టుపై నాకు చాలా నమ్మకం ఉంది. బాబర్ ఆజం, మహ్మద్ రిజ్వాన్లను మేము పూర్తిగా పక్కన పెట్టలేదు. ప్రస్తుత ప్రదర్శనల ఆధారంగా ఆటగాళ్లను ఎంపిక చేశాము. సాహిబ్జాదా ఫర్హాన్, సైమ్ అయూబ్, ఫఖార్ జమాన్ వంటి ఆటగాళ్లు అద్భుతంగా రాణిస్తున్నారు. అందుకే వారిని జట్టులో కొనసాగించాము. సైమ్ తన రీ ఎంట్రీలో కాస్త ఇబ్బంది పడ్డాడు. కానీ ఆ తర్వాత తన రిథమ్ను అందుకున్నాడు. ప్రతీ ప్లేయర్కు జట్టులోకి తిరిగొచ్చేందు ఎల్లప్పుడూ తలుపులు తెరిచే ఉంటాయి. ఎవరు మెరుగైన ప్రదర్శన చేస్తే వారు ఖచ్చితంగా జట్టులో ఉంటారు. వారే పాక్ తరపున ఆడటానికి అర్హులు” జావేద్ పేర్కొన్నాడు.

# ఐపీఎల్ ట్రేడింగ్ హీట్: సంజూ శాంసన్ భవిష్యత్తుపై సస్పెన్స్

రాజస్థాన్ రాయల్స్ సారథి సంజూ శాంసన్ ఫ్రాంచైజీ మారే అంశం ప్రస్తుతం ఐపీఎల్ వర్గాల్లో హాట్ టాపిక్గా నడుస్తుంది. సంజూకు రాయల్స్లో కొనసాగే ఉద్దేశం లేదని ప్రచారం జరుగుతున్న వేల.. ఐపీఎల్ ట్రేడింగ్ విండో తెరుచుకుంది. ట్రేడింగ్ ద్వారా సంజూను దక్కించుకునేందుకు సీఎస్కే, కేకేఆర్ పోటీపడుతున్నట్లు సమాచారం. అయితే సంజూ విషయంలో రాయల్స్ డిమాండ్లకు ఆ ఫ్రాంచైజీలు ససేమిరా అంటున్నట్లు తెలుస్తుంది. క్యాష్ డీల్ వరకు ఓకే కానీ, తమ ఆటగాళ్లను వదులుకునే ప్రసక్తే లేదని సదరు ఫ్రాంచైజీలు చెప్పినట్లు సమాచారం.

సంజూను సీఎస్కే కోరుకున్నట్లైతే ప్రతిగా నగదుతో పాటు ఇద్దరు ఆటగాళ్లను రాయల్స్ డిమాండ్ చేసిందట. రవీంద్ర జడేజా, శివమ్ దూబేలను తమకు ఇవ్వాలని రాయల్స్ కోరినట్లు సమాచారం. కేకేఆర్ విషయానికొస్తే.. ఈ ఫ్రాంచైజీ సంజూను ట్రేడింగ్ చేసుకోవాలనుకుంటే బదులుగా అంగ్క్రిష్ రఘువంశీ, రమన్దీప్ సింగ్లను ఇవ్వాలని రాయల్స్ డిమాండ్ చేసిందట. సంజూ ట్రేడింగ్ విషయంలో రాయల్స్ డిమాండ్లను ఇరు ఫ్రాంచైజీలు తిరస్కరించినట్లు తెలుస్తుంది. ఈ పరిస్థితుల్లో రాయల్స్ సంజూను వేలానికి వదిలేస్తుందని మరో ప్రచారం మొదలైంది. ఇదే జరిగితే సంజూ కోసం సీఎస్కే, కేకేఆర్తో పాటు మరిన్ని ఫ్రాంచైజీలు పోటీపడవచ్చు. ఇది ఓ రకంగా సంజూకు లాభదాయకమే అని చెప్పాలి. ప్రస్తుతమున్న ధరతో (రూ. 18 కోట్లు) పోలిస్తే అతనికి మరింత ధర లభించే అవకాశముంటుంది. అయితే సంజూ లాంటి ఆటగాడిని వేలం వరకు పోనివ్వకపోవచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సీఎస్కే, కేకేఆర్ లాంటి ఫ్రాంచైజీలకు సంజూ లాంటి ఆటగాడి అవసరం చాలా ఉందని, ఈ ఫ్రాంచైజీలు రాయల్స్తో సయోధ్యకు రావచ్చని అంచనా వేస్తున్నారు. ట్రేడింగ్ ద్వారా సంజూ ఎపిసోడ్కు ఫుల్స్టాప్ పడితే ఓకే కానీ, వేలం వరకు వెళ్లాల్సి వస్తే మాత్రం ఏమైనా జరగవచ్చు. సంజూకు పంత్కు మించిన ధర కంటే ఎక్కువ లభించినా ఆశ్చర్యపోనక్కర్లేదు. అలాగని అంత మొత్తం లభిస్తుందని కూడా చెప్పలేని పరిస్థితి. పర్సుల విషయంలో ఫ్రాంచైజీలకు పరిమితులు ఉన్నాయి.కాగా, జోస్ బట్లర్ విషయంలో సంజూ శాంసన్కు, రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యానికి గ్యాప్ ఏర్పడినట్లు తెలుస్తుంది. తాను వద్దని చెప్పినా రాయల్స్ బట్లర్ను వేలానికి వదిలేసిందని సంజూ అలకపూనాడని ప్రచారం జరుగుతుంది. అంతే కాక జట్టులో తన ప్రాధాన్యత కూడా తగ్గిందని సంజూ భావిస్తున్నట్లు సమాచారం. ధృవ్ జురెల్ (వికెట్కీపింగ్), వైభవ్ సూర్యవంశీ (ఓపెనర్) రూపంలో తన స్థానానికి ప్రమాదం పొంచి ఉందని సంజూ భావిస్తుండవచ్చు.



# ఆసియా షూటింగ్ చాంపియన్‌షి ప్ కోసం భారత భారీ బృందం సిద్ధం




న్యూఢిల్లీ: కజకిస్తాన్లో జరిగే ఆసియా చాంపియన్షిప్లో భారత టాప్ షూటర్లంతా పతకాలపై గురిపెట్టేందుకు సిద్ధమయ్యారు. డబుల్ ఒలింపిక్ పతకాల విజేత మను భాకర్, సిఫ్ట్ కౌర్, అర్జున్ బబుతా, సౌరభ్ చౌదరి తదితర మేటి షూటర్లు సహా 182 మందితో కూడిన భారత బృందం ఆసియా చాంపియన్షిప్లో పాల్గొంటోంది. ఈ టోర్నీ బరిలోకి దిగుతున్న భారీ సేన మన జట్టే కావడం విశేషం.

సోమవారం నుంచి కజకిస్తాన్లోని షింకెంట్ నగరంలో ఈ పోటీలు జరుగనున్నాయి. రైఫిల్, పిస్టల్, షాట్గన్ విభాగాల్లో 58 ఈవెంట్లలో పోటీలుంటాయి. ఇందులో 46 వ్యక్తిగత ఈవెంట్లు కాగా, 12 మిక్స్ టీమ్ ఈవెంట్ పోటీలు నిర్వహిస్తారు. భారత్ సీనియర్ విభాగంలోనే ఒక్కో ఈవెంట్లో ఐదుగురు చొప్పున షూటర్లను బరిలోకి దింపుతోంది. వీటిలో మూడు పతకాలకు ఆస్కారం ఉండగా, మరో ఇద్దరు ర్యాంకింగ్ పాయింట్స్ కోసం ఆడతారు.

ఇప్పటివరకు జరిగిన ఆసియా షూటింగ్ చాంపియన్షిప్లో భారత్ 59 పతకాలు గెలుపొందింది. ఇందులో 21 స్వర్ణాలు, 22 రజతాలు, 16 కాంస్యాలున్నాయి. చివరిసారిగా చాంగ్వాన్ (దక్షిణ కొరియా)లో జరిగిన ఈవెంట్లో భారత జట్టు ఆరు బంగారు పతకాలు, 8 రజతాలు, ఐదు కాంస్యాలతో మొత్తం 19 పతకాలతో టాప్%-%3లో నిలిచింది. గత టోర్నీలో సత్తా చాటిన మను భాకర్ ఇప్పుడు పారిస్ ఒలింపిక్స్ విజయోత్సాహంతో ఉంది.

ఆమె 10 మీ., 25 మీ పిస్టల్ ఈవెంట్లతో పాటు మిక్స్ టీమ్ ఈవెంట్లోనూ పోటీపడనుంది. ఆమెతో పాటు ఐశ్వరి ప్రతాప్ సింగ్ తోమర్, రుద్రాంక్ష్ పాటిల్, అర్జున్ బబుతా, సౌరభ్, అనిశ్ భన్వాలాలపై భారత్ పతకాల ఆశలు పెట్టుకుంది. సీనియర్, జూనియర్ విభాగాల్లో ఒలింపిక్ ఈవెంట్స్తో పాటు ఒలింపిక్స్లో లేని సెంటర్ ఫైర్, స్టాండర్డ్, ఫ్రీ పిస్టల్, రైఫిల్ ప్రోన్, డబుల్ ట్రాప్ ఈవెంట్లలో కూడా పోటీలు నిర్వహిస్తారు.

# సిన్సినాటి ఓపెన్ ఫైనల్: సిన్నర్-అల్కరాజ్ మరో పోరు



శనివారం జరిగిన సిన్సినాటి ఓపెన్లో టైటిల్ మ్యాచ్లో వరుస సెట్ల విజయాలు సాధించిన తర్వాత ప్రపంచ నంబర్ వన్ జానిక్ సిన్నర్ మరియు హాట్ ప్రత్యర్థి కార్లోస్ అల్కరాజ్ ఈ సీజన్లో నాల్గవసారి ఒక ప్రధాన ఫైనల్లో తలపడనున్నారు. డిఫెండింగ్ ఛాంపియన్ సిన్నర్ 7-6 (7/4), 6-2తో 136వ ర్యాంక్ క్వాలిఫైయర్ టెరెన్స్ అట్మానేను నిర్దాక్షిణ్యంగా ఓడించగా, స్పానిష్ రెండవ సీడ్ అల్కరాజ్ 32 సెల్సియస్ వేడి మరియు తేమతో తీవ్రంగా బాధపడుతున్న అనారోగ్యంతో ఉన్న అలెగ్జాండర్ జ్వెరెవ్ను 6-4, 6-3 తేడాతో ఓడించాడు. అల్కరాజ్ మరియు సిన్నర్ ఈ సీజన్లో రోమ్, రోలాండ్ గారోస్ మరియు వింబుల్డన్లలో ట్రోఫీల కోసం ఆడారు, ఇటాలియన్ గత నెలలో ఆల్ ఇంగ్లాండ్ క్లబ్లో తమ ఇటీవలి విజయాన్ని సాధించారు. సిన్నర్ తన 24వ పుట్టినరోజును జరుపుకుంటూ, ఫ్రెంచ్ ఆటగాడు అట్మానే కలల పరుగును ముగించాడు మరియు ఇప్పుడు 2014-15లో రోజర్ ఫెదరర్ తర్వాత సిన్సినాటిలో వరుసగా టైటిళ్లను గెలుచుకున్న మొదటి వ్యక్తిగా అవతరించడానికి ప్రయత్నిస్తాడు.వింబుల్డన్ గెలిచిన తర్వాత తన మొదటి టోర్నమెంట్లో యుఎస్ ఓపెన్ కోసం ట్యూన్ అవుతున్న సిన్నర్, ఫైనల్కు వెళ్లే మార్గంలో ఒక్క సెట్ కూడా కోల్పోలేదు.కొత్త ప్రత్యర్థితో తలపడే ప్రతిసారీ ఇది చాలా చాలా కఠినమైన సవాలు” అని సిన్నర్ అన్నారు. “టోర్నమెంట్ యొక్క తరువాతి దశలలో, ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది, వారు అక్కడ ఉండటానికి అర్హులు.2023లో నోవాక్ జొకోవిచ్ చేతిలో ఓడిపోయిన తర్వాత అల్కరాజ్ తన రెండవ సిన్సీ ఫైనల్లో కూడా ఆడనున్నాడు.స్పానియార్డ్ ఐదు టైటిళ్లలో తన %ూ% సీజన్ మ్యాచ్ విజయ ఆధిక్యాన్ని 53కి పెంచుకున్నాడు.జర్మన్ డయాబెటిక్, అనారోగ్యంతో బాధపడుతూ, రెండవ సెట్ యొక్క మూడవ గేమ్ తర్వాత కోర్టు నుండి మెడికల్ టైమ్ అవుట్ తీసుకునే ముందు అల్కరాజ్ ప్రారంభ సెట్లో ఒకసారి జ్వెరెవ్ను బ్రేక్ చేసి దానిని సాధించాడు.2014 నుండి కేవలం రెండు మ్యాచ్లలో మాత్రమే రిటైర్ అయిన జ్వెరెవ్, అల్కరాజ్ నుండి తిరిగి వచ్చి, ఒక చిన్న మ్యాచ్ను ముగించాడు, అతను రెండవ సెట్లోని రెండవ గేమ్లో రెండుసార్లు డబుల్-ఫాల్ట్ చేశాడు కానీ చివరి 12 పాయింట్లను గెలుచుకున్నాడు, జ్వెరెవ్ పొగతో ఆవేశంతో ఉన్నాడు.మేము మంచి ర్యాలీలతో బాగా ప్రారంభించాము, మంచి స్థాయిలో ఉన్నాము” అని అల్కరాజ్ అన్నాడు. “అకస్మాత్తుగా అతను చెడుగా భావించాడు మరియు నేను మంచి టెన్నిస్ ఆడటానికి బదులుగా అతను ఎలా భావిస్తున్నాడో దాని గురించి ఎక్కువగా ఆలోచిస్తున్నాను.ఇది కష్టంగా ఉంది మరియు నేను అతనికి శుభాకాంక్షలు తెలుపుతున్నాను.సోమవారం జరిగిన అసాధారణ ఫైనల్లో సిన్నర్పై వింబుల్డన్ ప్రతీకారం తీర్చుకోవడానికి తాను ఆసక్తిగా ఉన్నానని అల్కరాజ్ చెప్పాడు.మేము ఎల్లప్పుడూ మా ఉత్తమ టెన్నిస్ను తీసుకువస్తాము. మేము ఒకరి స్థాయిని మరొకరు పెంచుకుంటాము. నేను సవాలును స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాను” అని అల్కరాజ్ అన్నాడు. నేను నా ఆటను బాగా సర్దుబాటు చేసుకోవడానికి ప్రయత్నిస్తాను మరియు మా చివరి మ్యాచ్లో నేను చేసిన తప్పును సరిదిద్దుతాను. నా 100 తో సిద్ధంగా ఉండాలనుకుంటున్నాను. మానసికంగా నేను సిద్ధంగా ఉంటాను ు సోమవారం కోసం నేను ఉత్సాహంగా ఉన్నాను.’

**‘ఒత్తిడిఆనాపై ఉంది’**

కోర్టుకు వెళ్లే కొద్దిసేపటి ముందు ఆత్మనే పుట్టినరోజు బాలుడు సిన్నర్కు పోకీమాన్ కార్డు ఇచ్చాడు, కానీ వారు ఆడటం ప్రారంభించిన తర్వాత అతను తక్కువ వదులుకునే మూడ్లో ఉన్నాడు. కానీ సిన్నర్ తన మొదటి ఆరు సర్వీస్ గేమ్లలో కేవలం మూడు పాయింట్లు మాత్రమే ఇచ్చాడు, ఎందుకంటే వారు టైబ్రేకర్కు వెళ్లారు, ఎవరికీ బ్రేక్ పాయింట్ లేదు. డిసైడర్ యొక్క మొదటి పాయింట్లో ఆత్మనే డబుల్ ఫాల్ట్ చేశాడు మరియు సిన్నర్ దూరంగా ఉన్నాడు, 5-2 ఆధిక్యంలోకి వెళ్లి తన రెండవ అవకాశంలో సెట్ను జేబులో వేసుకున్నాడు. “నా అనుభవం మొదటి సెట్లో సహాయపడింది,” అని అతను చెప్పాడు. “మరో ఫైనల్కు వెళ్ళడం నాకు చాలా సంతోషంగా ఉంది. “నేను సాధారణంగా ఎలా ఆడతానో నాపై దృష్టి పెట్టడానికి ప్రయత్నించాను, ఆపై అతని ఆట శైలికి కొంచెం అలవాటు పడటానికి ప్రయత్నించాను” అని సిన్నర్ అన్నాడు. “మరియు నేను ఈ రోజు అదే చేసాను. ఒత్తిడి నాపై ఉంది. నేను ఉన్న స్థితిలో అది సాధారణం ు అతను పోరాడటానికి సిద్ధంగా ఉన్నాడు.నా లక్ష్యం ఎల్లప్పుడూ %ఖూ% ఓపెన్, కానీ మేము ఇక్కడ, జిమ్లో మరియు ప్రాక్టీస్లో పని చేసాము. న్యూయార్క్కు సిద్ధంగా ఉండాలని నేను ఆశిస్తున్నాను.”రెండవ సెట్ ప్రారంభ ఆటలో సర్వ్ను పట్టుకోవడానికి అతనికి ఐదు గేమ్ పాయింట్లు అవసరం కావడంతో సిన్నర్ దుర్బలత్వానికి మొదటి సంకేతాన్ని చూపించాడు.కానీ అట్మానే తన సర్వ్ను అందుకున్న దగ్గరి లుక్ అది, మరియు సిన్నర్ ఫ్రెంచ్ వ్యక్తిని 3-1 ఆధిక్యంలోకి నెట్టి మ్యాచ్ను ముగించాడు.ప్రపంచ ర్యాంకింగ్స్లో టాప్ 70లో చోటు దక్కించుకుంటాడని అంచనా వేయబడిన అట్మానే, మే 2021లో లియోన్లో ఆర్థర్ రిండర్క్నెచ్ చేతిలో ఓడిపోయినప్పటి నుండి సిన్నర్కు వరుసగా 22వ ఫ్రెంచ్ బాధితుడు అయ్యాడు.

# సిరీస్ భారత్‌కే.. మూడో వన్డేలో ఆసీస్ విజయం



ఆస్ట్రేలియా ఏ మహిళల జట్టుతో జరిగిన నామమాత్రపు మూడో వన్డేలో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. అయితే ఈ గెలుపు ఆసీస్కు కంటితుడుపుగా మాత్రమే పనికొస్తుంది. ఎందుకంటే మూడు మ్యాచ్ల ఈ సిరీస్ను భారత్ ఇదివరకే కైవసం చేసుకుంది (తొలి రెండు వన్డేలు గెలిచి).మూడో వన్డేలో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ తడబడింది. ఆసీస్ బౌలర్లు తహ్లియా మెక్గ్రాత్ (8-0-40-3), అనిక లియారాయ్డ్ (3-0-16-2), ఎల్లా హేవర్డ్ (10-0-40-2), సియన్నా జింజర్ (8.4-0-50-2), లూసీ హ్యామిల్టన్ (10-2-34-1) సత్తా చాటడంతో 47.4 ఓవర్లలో 216 పరుగులకు ఆలౌటైంది. షెఫాలీ వర్మ (52), యస్తికా భాటియా (42) పోరాటపటిమ కనబర్చి భారత్కు ఈ మాత్రం స్కోరైన అందించారు.వీరు మినహా టీమిండియాలో ఎవరూ రాణించలేదు. నందిని కశ్యప్ (28), రఘువి బిస్త్ (18), తనుశ్రీ సర్కార్ (17), కెప్టెన్ రాధా యాదవ్ (18), తనుజా కన్వర్ (15) రెండంకెల స్కోర్లు చేయగా.. తేజల్ హసబ్నిస్ (1), మిన్నూ మణి (5), సైమా ఠాకోర్ (0), షబ్నమ్ షకీల్ (7 నాటౌట్) సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితమయ్యారు.అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఆసీస్ సునాయాసంగా ఛేదించింది. ఓపెనర్ అలిస్సా హీలీ (మిచెల్ స్టార్క్ భార్య) (84 బంతుల్లో 137 నాటౌట్‌బీ 23 ఫోర్లు, 3 సిక్సర్లు) సుడిగాలి శతకంతో ఆసీస్ను విజయతీరాలకు చేర్చింది. ఆమెకు మరో ఓపెనర్ తహ్లియా విల్సన్ (59), రేచల్ ట్రెనామన్ (21 నాటౌట్) సహకరించారు.ఈ మ్యాచ్లో ఓడినా భారత్ 2-1 తేడాతో సిరీస్ను కైవసం చేసుకుంది. దీనికి ముందు ఇరు జట్ల మధ్య జరిగిన మూడు మ్యాచ్ల టీ20 సిరీస్ను ఆసీస్ 3-0 తేడాతో గెలుచుకుంది. టీ20ల్లో ఎదురైన పరాభవానికి భారత్ వన్డేల్లో ప్రతీకారం తీర్చుకుంది. ఇరు జట్ల మధ్య ఏకైక టెస్ట్ మ్యాచ్ ఆగస్ట్ 21 నుంచి ప్రారంభం కానుంది. ఈ మల్టీ ఫార్మాట్ సిరీస్ కోసం భారత జట్టు ఆస్ట్రేలియాలో పర్యటిస్తుంది.

# యుఎస్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్‌లో స్టార్ ప్లేయర్ల సందడి

ప్రతి గ్రాండ్స్లామ్ టోర్నీల్లో మిక్స్ డబుల్స్ పోటీలు జరుగుతాయి. దీని గురించి అభిమానులు పెద్దగా పట్టించుకోరు. సింగిల్స్లో ఎవరు ఆడుతున్నారనే విషయంపైనే దృష్టి పెడతారు. కానీ ఈసారి యుఎస్ ఓపెన్లో మిక్స్ డబుల్స్పై ఓ కన్ను వేయాల్సిందే. పోటీలు జరిగేది కేవలం రెండు రోజులే (ఆగస్టు 19, 20). అంటే మెరుపులా ముగిసిపోతాయి. అయినా అభిమానులకు వినోదం పక్కా. ఎప్పుడూ లేనట్లు యానిక్ సినర్, జకోవిచ్, అల్కరాస్, జ్వెరెవ్, స్వైటెక్ లాంటి స్టార్లు తమ జోడీలతో ఆడబోతుండడమే ఇందుకు కారణం.

మిక్స్ డబుల్స్ను ఆకర్షణీయంగా మార్చే క్రమంలో యుఎస్ ఓపెన్లో ఈసారి మిక్స్ పోటీలను వినూత్నంగా నిర్వహిస్తున్నారు. సింగిల్స్ పోటీలు ఆరంభానికి ముందే, కేవలం రెండు రోజుల్లో విజేతను తేల్చనుండటంతో పాటు.. ప్రైజ్మనీ భారీగా దక్కనుండటంతో అగ్రశ్రేణి క్రీడాకారులు బరిలో నిలిచారు. సెట్లో ఆరు గేమ్లకు బదులు నాలుగు గేమ్లను ఆడించడం లాంటి ప్రయోగాలను ఈసారి చేయనున్నారు.

16 జోడీలు ఇప్పటికే ఖరారు అయ్యాయి. కంబైన్డ్ సింగిల్స్ ర్యాంకు ఆధారంగా ఎనిమిది జంటలకు నేరుగా ఎంట్రీ దక్కింది. మరో ఎనిమిది జోడీలకు వైల్డ్కార్డ్ ఎంట్రీ లభించింది.

జకోవిచ్-డానిలోవిచ్, అల్కరాస్-రదుకాను, స్వైటెక్-రూడ్, మెద్వెదెవ్-ఆంద్రీవా లాంటి స్టార్ జోడీల ఆటను ఈ టోర్నీలో చూడొచ్చు.

45 ఏళ్ల వీనస్ విలియమ్స్ మిక్స్ బరిలో నిలవడం విశేషం. వీనస్-రిలీ ఒపెల్కా ద్వయానికి వైల్డ్కార్డ్ దక్కింది. వీనస్ సింగిల్స్లోనూ బరిలో ఉంది. తాజాగా ఎమా నవారో, బదోసా, టామీ పాల్ మిక్స్ డ్రా నుంచి



తప్పుకోవడంతో జెస్సికా పెగులాతో కలిసి జేక్ డ్రేపర్ పోటీ పడనున్నాడు. నవారో వైదొలగడంతో ప్రపంచ నంబర్వన్ యానిక్ సినర్ మరో భాగస్వామిని ఎంచుకోవాల్సి ఉంది. సింగిల్స్లో ఎవరు ఆడుతున్నారనే విషయంపైనే దృష్టి పెడతారు. కానీ ఈసారి యుఎస్ ఓపెన్లో మిక్స్ డబుల్స్పై ఓ కన్ను వేయాల్సిందే. పోటీలు జరిగేది కేవలం రెండు రోజులే (ఆగస్టు 19, 20). లక్రాస్-రదుకాను, స్వైటెక్-రూడ్, మెద్వెదెవ్-ఆంద్రీవా లాంటి స్టార్ జోడీల ఆటను ఈ టోర్నీలో చూడొచ్చు. మిక్స్ డబుల్స్ను ఆకర్షణీయంగా మార్చే క్రమంలో యుఎస్ ఓపెన్లో ఈసారి మిక్స్ పోటీలను వినూత్నంగా నిర్వహిస్తున్నారు. సింగిల్స్ పోటీలు ఆరంభానికి ముందే, కేవలం రెండు రోజుల్లో విజేతను తేల్చనుండటంతో పాటు.. ప్రైజ్మనీ భారీగా దక్కనుండటంతో అగ్రశ్రేణి క్రీడాకారులు బరిలో నిలిచారు. సెట్లో ఆరు గేమ్లకు బదులు నాలుగు గేమ్లను ఆడించడం లాంటి ప్రయోగాలను ఈసారి చేయనున్నారు.ఏళ్ల వీనస్ విలియమ్స్ మిక్స్ బరిలో నిలవడం విశేషం. వీనస్-రిలీ ఒపెల్కా ద్వయానికి వైల్డ్కార్డ్ దక్కింది. వీనస్ సింగిల్స్లోనూ బరిలో ఉందిఅంటే మెరుపులా ముగిసిపోతాయి. అయినా అభిమానులకు వినోదం పక్కా. ఎప్పుడూ లేనట్లు యానిక్ సినర్, జకోవిచ్, అల్కరాస్, జ్వెరెవ్,విజేతగా నిలిచిన జంటకు రికార్డు స్థాయిలో రూ.8 కోట్ల 76లక్షల నగదు బహుమతి దక్కనుంది. రన్నరప్ ద్వయానికి రూ.3 కోట్ల 50 లక్షలు దక్కుతాయి.

సూర్య
హైదరాబాద్
సోమవారం
18 ఆగస్ట్ 2025

suryachitramagazine@gmail.com
సూర్య సినిమా

# చిరు రావిపూడి కాంబో



టాలీవుడ్ సీనియర్ అండ్ స్టార్ హీరో చిరంజీవి లీడ్ రోల్ లో సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి ఓ సినిమా తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. కొన్నాళ్ల క్రితం షూటింగ్ స్టార్ట్ అవ్వగా.. ఎప్పటిలానే అనిల్ రావిపూడి షూటింగ్ జెట్ స్పీడ్ లో నిర్వహిస్తున్నారు. రీసెంట్ గా ముచ్చటగా మూడో షెడ్యూల్ ను పూర్తి చేయడం విశేషం. అయితే ఇది రావిపూడికి కామనే. ఎందుకంటే ఎప్పుడూ మెరుపు వేగంతో సినిమాలను కంప్లీట్ చేస్తుంటారు. సాధారణంగా ఆరు నుంచి ఏడు నెలల్లో గుమ్మడికాయ కొట్టేస్తారు. ఇప్పుడు చిరు మూవీ రెండు నెలల క్రితం స్టార్ట్ చేసినా.. అప్పుడే సగం షూటింగ్ ను పూర్తి చేశారు. వచ్చే సంక్రాంతికి రిలీజ్ చేస్తామని ఇప్పటికే ప్రకటించారు. ఆ విషయాన్ని పలుమార్లు ప్రస్తావించారు కూడా. కానీ ఇప్పుడు అనిల్ రావిపూడి అనుకున్నది చేస్తారా చేయరా అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. నిజానికి సినిమా రిలీజ్ కు ఇంకా టైం ఉంది. కాబట్టి షూటింగ్ ను అనిల్ ఈజీగా పూర్తి చేయగలరు. కానీ మధ్యలో ఇప్పుడు టాలీవుడ్ లో సినీ కార్మికుల సమ్మె అడ్డుపడింది. 30 శాతం వేతనాల పెంపు కోరుతూ కార్మికులు 14 రోజులుగా సమ్మె చేస్తున్నారు. అయితే సమ్మె మొదలయ్యాక కొందరు నిర్మాతలు.. కొన్ని సినిమాల షూటింగ్స్ కోసం వేరే నగరాల నుంచి కార్మికులు రప్పించి కొనసాగించారని టాక్ వినిపించింది. కానీ ఆ తర్వాత ఛాంబర్.. చిత్రీకరణలు నిలిపివేయాలని ఆదేశించడంతో అన్నీ ఆగిపోయాయి. చిరు- అనిల్ మూవీ షూటింగ్ కు కూడా తాత్కాలికంగా బ్రేక్ పడింది. దీంతో సినిమా వాయిదా పడే అవకాశం ఉందని ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. కానీ అనిల్ రావిపూడి.. మాత్రం తన టార్గెట్ ను అందుకునేలా ఇప్పటికే ప్లాన్ చేసుకుంటున్నారని తెలుస్తోంది. గ్యాప్ కవర్ అయ్యేలా చూసుకుంటారట. దానికి తోడు తాజాగా ఫిలిం ఛాంబర్ కూడా నాలుగు ప్రతిపాదనలను ఫిలిం ఫెడరేషన్ కు పంపింది. వాటికి ఓకే అయితే నిర్మాతలు వేతనాలు పెంచుతారని చెప్పింది.

# "రాజా సాబ్"
## నుంచి బ్యూటిఫుల్ నిధి అగర్వాల్



బ్యూటిఫుల్ టాలెంటెడ్ హీరోయిన్ నిధి అగర్వాల్ రెబల్ స్టార్ ప్రభాస్ "రాజా సాబ్" చిత్రంలో నటిస్తూ అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. ఈ రోజు ఆమె పుట్టినరోజు సందర్భంగా మూవీ టీమ్ బర్త్ డే విశెస్ తో స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేసింది. ఈ పోస్టర్ లో దేవుడిని ప్రార్థిస్తున్న నిధి అగర్వాల్ స్టిల్ ఆకట్టుకుంటోంది. కొద్ది రోజుల క్రితం రిలీజ్ చేసిన "రాజా సాబ్" టీజర్ లో నిధి అగర్వాల్ క్యారెక్టర్ ప్రేక్షకుల్ని ఇంప్రెస్ చేసింది. ఈ మూవీలో నిధి అగర్వాల్ అందంతో పాటు నటనకు అవకాశమున్న ఇంపార్టెంట్ క్యారెక్టర్ లో కనిపించనుంది. "రాజా సాబ్" మూవీ తన కెరీర్ కు ఎంతో ప్రత్యేకంగా భావిస్తోంది నిధి అగర్వాల్. ఈ సినిమాతో తాను మరింతగా ప్రేక్షకుల అభిమానం సంపాదించుకుంటానని ఆశిస్తోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న "రాజా సాబ్" సినిమాను టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి రూపొందిస్తున్నారు. ఈ సినిమా త్వరలో హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం.. ఐదు భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

# హలగలి లాంటి గ్రేట్ హిస్టారికల్ మూవీ చేయడం నా అదృష్టం- హీరో డాలీ ధనంజయ

టాలెంటెడ్ హీరో డాలీ ధనంజయ, సప్తమి గౌడ ప్రధాన పాత్రల్లో సుకేష్ నాయక్ దర్శకత్వంలో యార్లగడ్డ లక్ష్మీ శ్రీనివాస్ సమర్పణలో కళ్యాణ్ చక్రవర్తి ధూళిపాళ్ల నిర్మిస్తున్న హిస్టారికల్ ప్రాజెక్ట్ 'హలగలి'. ఈ చిత్రం రెండు భాగాలుగా తెరకెక్కుతోంది. కన్నడ, తెలుగు, తమిళం, మలయాళం, హిందీలో చిత్రీకరిస్తున్నారు. గ్రాండ్ గా జరిగిన ప్రెస్ మీట్ లో ఈ సినిమా గ్లింప్స్ ని లాంచ్ చేశారు మేకర్స్. ధనంజయ్‌ను కమాండింగ్ అవతార్ ప్రజెంట్ చేసిన గ్లింప్స్ గ్రేట్ ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. హీరో డాలీ ధనంజయ మాట్లాడుతూ.. తెలుగు ప్రేక్షకులు చూపిస్తున్న ప్రేమకి కృతజ్ఞతలు. హలగలి అన్ టోల్డ్ స్టోరీ. ఈ సినిమాలో పార్ట్ కావడం గర్వంగా భావిస్తున్నాను. హలగలి కర్ణాటకలో గ్రేట్ ఎమోషన్. నిర్మాతకళ్యాణ్, డైరెక్టర్ సుకేష్ చాలా ప్యాషన్‌తో ఈ ప్రాజెక్టుని రూపొందిస్తున్నారు. కథ వినగానే ఈ ప్రాజెక్టులో పార్ట్ అవ్వాలి అనిపించింది. ఈ గ్లింప్స్ మీ అందరికీ నచ్చడం ఆనందంగా వుంది. మరిన్ని క్రేజీ అప్డేట్స్ రాబోతున్నాయి. తప్పకుండా సినిమా ఒక మంచి ఎక్స్పీరియన్స్ ఇవ్వబోతుంది. అందరి అంచనాలను అందుకుంటుంది. మీ అందరి సపోర్ట్‌కి థాంక్యూ. తప్పకుండా ఈ సినిమా చాలా మంచి ప్రాజెక్ట్ అవుతుంది. హీరోయిన్ సప్తమిగౌడ మాట్లాడుతూ..ఈ సినిమా చేయడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నాను. ఇది చరిత్రలో చాలా ముఖ్యమైన చాప్టర్. త్వరలోనే నా క్యారెక్టర్‌కి సంబంధించిన గ్లింప్స్ కూడా రిలీజ్ కాబోతోంది. చాలా మాస్ క్యారెక్టర్ చేశాను. ఇది మన నేల కథ. డైరెక్టర్ చాలా అద్భుతంగా రాశారు. చాలా బిగ్ స్కేల్ లో ఈ సినిమా తీస్తున్నారు. ఈ సినిమాలో సెట్స్ చాలా అద్భుతంగా ఉంటాయి. ధనుంజయతో ఇది నా సెకండ్ ఫిల్మ్. ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా తప్పకుండా మీ అందరిని అలరిస్తుంది.



# 'అర్జున్ చక్రవర్తి' పవర్ ఫుల్ యాంథమ్ రిలీజ్



విజయ రామరాజు టైటిల్ రోల్ పోషించిన స్పోర్ట్స్ డ్రామా 'అర్జున్ చక్రవర్తి'. విక్రాంత్ రుద్ర దర్శకత్వం వహించిన ఈ సినిమాని నిర్మాత శ్రీని గుబ్బల నిర్మించారు. ఇప్పటికే ఈ సినిమాకు 46 ఇంటర్నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ వచ్చాయి. ఇటీవలే రిలీజైన టీజర్, సాంగ్ కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు మేకర్స్ అర్జున్ చక్రవర్తి యాంథమ్ రిలీజ్ చేశారు. విఘ్నేష్ బాస్కరన్ ఈ సాంగ్‌ని పవర్ ఫుల్ కంపోజ్ చేశారు. విక్రాంత్ రుద్ర రాసిన లిరిక్స్ స్ఫూర్తిదాయకంగా వున్నాయి. దీపక్ బ్లూ, బృథ్వీవ్ సత్యకుమార్ , విఘ్నేష్ పాయ్ తమ ఎనర్జిటిక్ వోకల్స్ కట్టిపడేశారు. ఈ సాంగ్‌లో విజయరామరాజు ఫిజికల్ ట్రాన్స్ ఫర్మేషన్ అవుతున్న విజువల్స్, వండర్ ఫుల్ లోకేషన్స్ అద్భుతంగా వున్నాయి. ఈ సాంగ్ విన్న వెంటనే అందరినీ కనెక్ట్ అవుతుంది. ఈ చిత్రంలో హర్ష్ రోషన్, అజయ్, అజయ్ ఘోష్, దయానంద్ రెడ్డి కీలక పాత్రలు పోషిస్తు న్నారు, ఈ చిత్రానికి జగదీష్ చీకాటి డీవోపీ, ప్రదీప్ నందన్ ఎడిటర్ , సుమిత్ పటేల్ ప్రొడక్షన్ డిజైనర్.

## అమెరికాలో 43వ
# 'ది వరల్డ్ లార్జెస్ట్ ఇండియా డే పెరేడ్'




ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో అమెరికాలోని న్యూయార్క్ లో జరిగిన ది వరల్డ్ లార్జెస్ట్ ఇండియా డే పెరేడ్ లో గ్రాండ్ మార్షల్ గా పాల్గొని సందడి చేశారు హీరో విజయ్ దేవరకొండ. మాడిసన్ అవెన్యూలో సర్వే భవంతు సుఖినః అనే థీమ్‌తో జరిగిన పరేడ్ వేడుకలకు గ్రాండ్ మార్షల్ గా విజయ్ దేవరకొండ వ్యవహరించారు. ఈ వేడుకల్లో స్థానిక అమెరికన్స్ తో పాటు భారీ సంఖ్యలో అమెరికాలోని ప్రవాస భారతీయులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ప్రఖ్యాత ఎంపైర్ బిల్డింగ్ మన జాతీయ జెండాలోని మూడు రంగుల విద్యుత్ కాంతులతో వెలిగిపోయింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ మువ్వన్నెల లైటింగ్ ను విజయ్ దేవరకొండ స్విచ్ఛాన్ చేశారు. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ మాట్లాడుతూ - అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. ప్రవాస భారతీయ సోదరులు మన దేశ గొప్పదనాన్ని ప్రపంచానికి చాటుతున్నారు. ఎంపైర్ స్టేట్ బిల్డింగ్ పై మన మూడు రంగులు చూడటం సంతోషాన్ని కలిగిస్తోంది. దేశం కోసం వీళ్లు చేస్తున్న కాంట్రిబ్యూషన్ చూస్తుంటే గర్వంగా ఉంది. మన పెద్దలు ఎంతోమంది చేసిన త్యాగాలు, వారి కృషి వల్లే మనం ఇంత ఆనందంగా స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకోగలుగుతున్నాం, జీవించగలుగుతున్నాం అన్నారు.

# త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్న '1990'S



ఎమ్.ఎమ్.సి బ్యానర్ పై అరుణ్, రాణి వరద్ హీరో హీరోయిన్లుగా తెరకెక్కుతున్న చిత్రం 1990'S. కర్ణాటకలో జరిగిన యదార్థ సంఘటన ఆధారంగా తెరకెక్కిన ప్రేమ కదా చిత్రం. అద్భుతమైన లొకేషన్స్ లో పాటలు చిత్రికరించిన ఈ చిత్రం. సినిమా షూటింగ్ పూర్తి చేసుకొని త్వరలో తెలుగు, కన్నడ, మలయాళం, తమిళ భాషల్లో విడుదల కాబోతోంది. నందకుమార్ సి.ఎమ్ దర్శకత్వంలో రాబోతున్న ఈ సినిమాకు నిర్మాత చంద్రశేఖర్ B S. ఇటీవల విడుదలైన ఈ చిత్ర టీజర్ కు మంచి రెస్పాన్స్ లభించింది. త్వరలో ఈ మూవీ సాంగ్స్ ట్రైలర్ విడుదల కానున్నాయి.

# శ్రీ కృష్ణ అవతార్ ఇన్ మహోబా

'అభయ్ చరణ్ ఫౌండేషన్' మరియు 'శ్రీజీ ఎంటర్‌టైన్‌మెంట్' సంయుక్తంగా ఒక చారిత్రక మహాకావ్యాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక టైటిల్‌ను తాజాగా అనౌన్స్ చేశారు. "శ్రీ కృష్ణ అవతార్ ఇన్ మహోబా" పేరుతో అనిల్ వ్యాస్ నిర్వహణ బాధ్యతలు చూసుకుంటుండగా, కథ, స్క్రీన్ ప్లే మరియు దర్శకత్వం ముకుంద్ పాండే వహిస్తున్నారు. ఢిల్లీకి చెందిన సీనియర్ ప్రీచర్ 'జితామిత్ర ప్రభు శ్రీ' ఆశీస్సులతో ఈ నవ్య కావ్యం రూపొందుతోంది. ఇది 11-12వ శతాబ్దాల నాటి 'మహోబా' సాంస్కృతిక వైభవాన్ని, అలాగే భగవాన్ శ్రీ కృష్ణుడి దివ్యత్వాన్ని, ధీరత్వాన్ని, ఆధ్యాత్మిక ప్రభావాన్ని చుపించాబోతుంది. చలన చిత్ర పరిశ్రమలో తొలిసారిగా శ్రీ కృష్ణుడిని ఒక యుద్ధవీరుడి పాత్రలో చూపించబోయే సినిమా ఇది. 'శ్రీ కృష్ణ అవతార్ ఇన్ మహోబా' ఒక పాన్-వరల్డ్ ప్రాజెక్ట్‌గా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్ష కులను ఆకట్టుకునేలా రూపొందుతోంది. ప్రపంచస్థాయి టెక్నీషియన్లతో తెరకెక్కుతున్న ఈ చిత్రం, చరిత్ర, సాంస్కృతిక వారసత్వం, ఆధ్యాత్మికతను కలగలుపుతుంది. ఈ ప్రకటనలో టైటిల్, నిర్మాణ సంస్థలు, మరియు క్రియేటివ్ టీమ్ వివరాలు వెల్లడించారు. నటీనటులు, సాంకేతిక బృందం మరియు ఇతర వివరాలు త్వరలో ప్రకటించబడతాయి.



# అందాల నికిషా



2010లో 'పులి' సినిమాతో తెరంగేట్రం చేసిన ముద్దుగుమ్మ నికీషా పటేల్. తక్కువ సమయంలోనే ఈ అమ్మడికి మంచి గుర్తింపు దక్కింది. పవన్ కళ్యాణ్‌తో నటించే అవకాశం దక్కడంతో నికీషా ఖచ్చితంగా టాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోయిన్‌గా మారే అవకాశం ఉందని అంతా భావించారు. కానీ పవన్ వంటి స్టార్ హీరోతో సినిమా చేసే అవకాశం దక్కినా నికీషా కు లక్ కలిసి రాలేదు. పులి సినిమాతో ఇండస్ట్రీలో మంచి గుర్తింపు అయితే దక్కింది. అందాల ఆరబోత చేయడంతో నికీషా పటేల్ ఎప్పటికప్పుడూ ఆకట్టుకుంటూ ఉంది. గుజరాతీ కుటుంబంలో జన్మించిన ఈ అమ్మడు చిన్న వయసులోనే ఇండస్ట్రీలో అడుగు పెట్టేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టింది. హీరోయిన్‌గా టాలీవుడ్‌లోనే కాకుండా ఇతర భాషల్లోనూ ఈ అమ్మడు సినిమాలు చేసింది. పవన్ కళ్యాణ్ మూవీతో ఎంట్రీ పులి సినిమా తర్వాత కన్నడంలో నరసింహ సినిమా తో ఆకట్టుకుంది. కన్నడంలో ఈ అమ్మడు బ్యాక్ టు బ్యాక్ డకోటా పిక్చర్ సినిమాలోనూ నటించింది. తెలుగులో ఓం 3డి, అరకు రోడ్‌లో ఇలా కొన్ని సినిమాల్లో నటించింది. తెలుగులో ఈమె చేసిన సినిమాలు ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేక పోయింది. అయినా కూడా ఈ అమ్మడికి లక్ కలిసి వచ్చింది. తెలుగు, తమిళ్, కన్నడ భాషల్లో సినిమాలు చేసిన ఈమెకు లక్ కలిసి రాలేదు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ అమ్మడు సినిమాలకు దూరంగా ఉంటుంది. కానీ సోషల్ మీడియాలో మాత్రం ఈమె రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా వైరల్ అవుతోంది. ఇండస్ట్రీలో సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న ఈ అమ్మడు సోషల్ మీడియా ద్వారా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తుంది. 30 సినిమాలు చేసిన నికీషా పటేల్ కెరీర్‌లో 30కి పైగా సినిమాలు చేయడం ద్వారా నటిగా గుర్తింపు దక్కించుకున్న నికీషా పటేల్ ఆకట్టుకునే అందంతో ఎన్నో ఫోటో షూట్స్ ను షేర్ చేసింది. నికీషా పటేల్ అందాల ఆరబోత ఫోటోలు ఎప్పుడూ వైరల్ అవుతూనే ఉంటాయి. తాజాగా మరోసారి క్లీ వేజ్ షో తో అందాల నికీషా పటేల్ ఫోటోలు షేర్ చేసింది. అందమైన నికీషా పటేల్ బంగారు వర్ణపు డ్రెస్‌లో మెరిసి పోతుంది. అంతే కాకుండా ఆమె స్కిన్ టోన్ సైతం కలర్ ఫుల్‌గా కన్నుల విందు చేసింది. క్లీవేజ్ షో చేస్తూ, నడుము నాభి అందాలను చూపడం ద్వారా ఆకట్టుకున్న నికీషా పటేల్ మరోసారి అందరి దృష్టిని ఆకర్షించింది. ఇంత అందంగా ఉన్న నికీషా పటేల్ కి లక్ కలిసి రాకపోవడం వల్లే ఆఫర్లు రావడం లేదు అనేది కొందరి మాట. బాలీవుడ్‌లో ఈ అమ్మడి ఎంట్రీకి ప్రయత్నం 2006 మిస్ వేల్స్ అందాల పోటీల్లో ఫైనలిస్ట్‌గా నిలిచిన నికీసా పటేల్ మిస్ ఇండియా యూకే కోసం 5 టైటిల్స్ ను గెలుచుకుంది. బాలీవుడ్‌లో వర్క్ చేయాలనే ఉద్దేశంతో యూకే నుంచి ఈ అమ్మడు ఇండియాకు వచ్చింది. కానీ అక్కడ ఆఫర్లు రాలేదు. మొదటి ఆఫర్ తెలుగులో వచ్చింది. ఇక్కడ చిత్రాలు చేసి అక్కడకు షిఫ్ట్ అవ్వాలని ఆశ పడింది. కానీ బాలీవుడ్‌లో ఈమెకు ఆఫర్లు దక్కలేదు. సోషల్ మీడియాలో ఈ అమ్మడు షేర్ చేసే ఫోటోలు, వీడియోల కారణంగా బాలీవుడ్‌కి చెందిన వారు కూడా చాలా మంది అయ్యో పాపం ఈమెకు తెలుగులో మంచి ఆఫర్లు రావాల్సి ఉంది, కానీ రాలేదు. ఈమె తెలుగులో ఈమె మరిన్ని సినిమాలు చేయాల్సి ఉందని కొందరు అంటూ ఉంటారు. బాలీవుడ్ స్క్రీన్స్‌కి, సినిమాలకు కూడా ఈమె బాగా సెట్ అవుతుందని కొందరి మాట.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044